WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
మంగళవారం, 22 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 113
పేజీలు: 08 | వెల: రూ.2:00



## చిన్న పిల్లల అక్రమ రవాణాపై సుప్రీం ఆగ్రహం

ఆచూకీ లేకుండా పోయిన పిల్లలను కనిపెట్టండి ఢిల్లీ పోలీసులకు సుప్రీం ఆదేశాలు

న్యూఢిల్లీ,ఏప్రిల్21(సాక్ష్యం): దేశ రాజధాని ఏరియాలో ఇటీవల అదృశ్యమైన ఆరుగురు పిల్లలను రక్షించాలని ఢిల్లీ పోలీసులను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా పిల్లల అక్రమ రవాణా పై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. చిన్నారుల అక్రమ రవాణాకు

మిగతా 2 లో..



## నేడు తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

12 గంటలకు విడుదల చేయనున్న భట్టి

హైదరాబాద్,ఏప్రిల్21(సాక్ష్యం): తెలంగాణలో ఇంటర్ ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు-చేశారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంటర్ ఫలితాలు విడుదల చేస్తారని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడించారు. మరో మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొననున్నారు. ఇంటర్ ఫస్ట్

మిగతా 2 లో..

# నవ ప్రపంచాన్ని నిర్మిద్దాం

- తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి
- రాష్ట్రంలో ఉత్తమ పారిశ్రామిక విధానం
- ప్రపంచస్థాయి మౌలిక సౌకర్యాలు

జపాన్ పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు





హైదరాబాద్,ఏప్రిల్21(సాక్ష్యం): తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని, కలిసి నవ ప్రపంచాన్ని నిర్మిద్దామని జపాన్ పారిశ్రామికవేత్తలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామని సీఎం ఆకాంక్షించారు. హైదరాబాద్‌లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని, ఎగుమతులకు వీలుగా సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్టును ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఒసాకో ఎక్స్‌పో తెలంగాణ పెవెలియన్‌ను ప్రారంభించిన సీఎం అనంతరం జపాన్ పారిశ్రామికవేత్తలతో విడివిడిగా చర్చించారు. జపాన్‌లోని ఒసాకాలో జరుగుతున్న ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. కిటాక్యూషు నగరం నుంచి ఒసాకా చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఇవాళ ఉదయం భారత పెవిలియన్‌లో ప్రత్యేక తెలంగాణ జోన్

మిగతా 2 లో..

## తెలంగాణలో పెట్టుబడులకు అవకాశాలు

- ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో సిఎం రేవంత్
- ఒసాకా ఎక్స్ పోలో తెలంగాణ పెవిలియన్
- పెవిలియన్‌లో భారత రైజింగ్ బృందం

హైదరాబాద్,ఏప్రిల్21(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పాలుపంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలతో విడివిడిగా సమావేశమైంది. వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారితో చర్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్‌పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ, జపాన్‌ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న స్థిరమైన విధానాలు, సులభతర పారిశ్రామిక విధానం, ప్రపంచ స్థాయి మౌలిక

మిగతా 3 లో..

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

ఇటీవలే ఆస్పత్రి నుంచి విడుదల సంతాపం తెలిపిన ప్రపంచనేతలు



న్యూఢిల్లీ,ఏప్రిల్21(సాక్ష్యం): వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం మృతి చెందారు.కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.35కు కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డారు. ఫిబ్రవరి 14 నుంచి ఆయన 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం గత నెల డిశ్చార్జి అయ్యారు. ఆయన మృతి విషయాన్ని

మిగతా 2 లో..

## తెలంగాణలో రోహిత్ వేముల చట్టం

రేవంత్‌కు రాహుల్ లేఖ

హైదరాబాద్,ఏప్రిల్21(సాక్ష్యం): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సోమవారం లేఖ రాశారు. తెలంగాణలో వేముల రోహిత్ చట్టాన్ని అమలు చేయాలని రాహుల్ గాంధీ లేఖలో కోరారు. ఇప్పటికే కర్నాటకసిఎం సిద్దరమాయ్యకు కూడా ఇదే తరహాలో రాహుల్ లేఖ రాశారు. అయితే రోహిత్ చట్టంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీ ఏం ఆలోచించినా ప్రజల కోసమే ఆలోచిస్తారని అన్నారు. రోహిత్ చట్టం తేవాలని రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి

మిగతా 3 లో..



# పసుపుబోర్డు ఘనత మాదే

## బోర్డు పనులు ఇంకా ప్రారంభించని కేంద్రం

- కాళేశ్వరంతో రాష్ట్రం దివాళా
- ప్రాణహిత చేవెళ్ల చేపట్టివుంటే నిజామాబాద్‌కు నీరందేది
- నిజామాబాద్ రైతు మహోత్సవ సభలో మంత్రి ఉత్తమ్
- పామాయిల్ సాగుతో మంచి లాభాలన్న మంత్రి తుమ్మల

నిజామాబాద్,ఏప్రిల్21(సాక్ష్యం): పసుపు బోర్డు తెచ్చిన ఘనత తమదేనని, దానికోసం తాను పోరాటం చేశానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బోర్డు ఏర్పాటు చేశారు కానీ ఇంకా పనులు ఎందుకు ప్రారంభించలేదని కేందరాన్ని ఆయన ప్రశ్నించారు. గత పదేళ్లలో ప్రాణహిత చేవెళ్లను పట్టించుకోలేదని విమర్శించారు. 22వ ప్యాకేజికి వెంటనే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్‌లో రైతు సభలో మాట్లాడుతూ ..నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని సూచించారు. కాళేశ్వరంతో కొత్తగా ఆయకట్టు పెరగలేదని అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టును ద

మిగతా 2 లో..

# అక్షరాల లక్ష

- చైనా,అమెరికాల మధ్య సుంకాల వార్
- భారీగా పెరిగిన బంగారం ధరలు
- లక్ష మార్క్‌ను దాటిన తులం ధర



న్యూఢిల్లీ,ఏప్రిల్21(సాక్ష్యం): బంగారం కొనుగోలు సామాన్యులకు మరింత కష్టతరంగా మారనుంది. మార్కెట్ వర్గాల అంచనాల మేరకు రోజురోజుకి బంగారం ధరలు అకాశాన్ని తాకుతున్నాయి. తాజాగా బంగారం ధరకి మరోసారి రెక్కలు వచ్చాయి. 10 గ్రాముల బంగారం ధర పన్నులతో కలిసి అక్షరాల లక్ష రూపాయిలను తాకింది. సోమవారం ఒక్కరోజే బంగారం రూ.2,350 పెరిగింది. దేశంలో పసిడి ధర ఈ స్థాయిని తాకడం ఇదే తొలిసారి. అమెరికా-చైనా సుంకాల యుద్ధం వల్ల బంగారం ధరలు పెరిగిపోయాయి. దీంతో డాలర్ బలహీనపడి.. మదుపర్లు బంగారంపై ఆసక్తి చూపిస్తున్నారు. ఈ కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం సోమవారం 3,405 డాలర్లకు చేరింది. దీన్ని అనుసరించి సోమవారం సాయంత్రం 5.30 గంటలకు 24 క్యారెట్ల బంగారం రూ.1,00,016కు చేరింది. ఈ ఏడాదిలో బంగారం దాదాపు

మిగతా 3 లో..



## భారత్ చేరుకున్న జెడి వాన్స్

ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం

న్యూఢిల్లీ,ఏప్రిల్21(సాక్ష్యం): భారత పర్యటనకు వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఢిల్లీ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ- అయ్యారు. ఇరునేతల మధ్య వాణిజ్యం, సుంకాలు, ప్రాంతీయ భద్రతతోపాటు పలు ద్వైపాక్షిక అంశాలు చర్చకు రానున్నట్లు- సమాచారం. అమెరికా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జేడీ వాన్స్ భారత్ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. ఆయన వెంట భార్య ఉషా వాన్స్, ముగ్గురు పిల్లలతో పాటు- ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధులు ఉన్నారు. సోమవారం ఉదయం ఢిల్లీలో దిగిన జేడీ వాన్స్ దంపతులకు


మిగతా 2 లో..

## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

8మంది మావోయిస్టుల మృతి

రాంచీ,ఏప్రిల్21(సాక్ష్యం): జార్ఖండ్‌లోని బొకారో జిల్లాలో మావోయిస్టులు, భద్రతాబలగాలకు మధ్య ఎదురుకాల్పుల్లో 8మంది మృతిచెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతిచెందారు. సోమవారం తెల్లవారుజామున బొకారో జిల్లాలోని లాల్‌పానియా ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నరన్న సమాచారంతో సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 209

మిగతా 2 లో..



# సంపాదకీయం

## మద్దతు ధరలు..ధాన్యం సేకరణ..ఓ మిథ్య !

ఏటా ధాన్యం సేకరన ఓ ప్రహసనంగా మారింది. ధాన్యం పండిస్తున్న అన్నదాతలను అభినందించి, ధాన్యం సేకరించాల్సన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిసతున్నాయి. ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేశామని ప్రభుత్వాలు చెప్పడం. క్షేత్రస్థాయిలో అలాంటి ఏర్పాట్లు పెద్దగా లేకపోవడం గమనించవచ్చు.
నేటికీ సమగ్ర వ్యవసాయ విధానంపై కేం÷–దరం కూడా ఆలోచన చేయడం లేదు. దీనిపై సమగ్రంగా చర్చించాలన్న ధోరణి కానరావడం లేదు. దేశంలోని అన్నదాతలను ఆదుకోవడంతో పాటు.. దేశానికి అన్నం పెట్టాలన్న దూరదృష్టి నేతల్లో కొరవడింది. ఏం చేస్తే దేశంలో ప్రజలందరికి ఆహార ధాన్యాలు దక్కగలవో చర్చించడం లేదు. పంటలు పండుతున్నా అందరికీ ఆహారాధాన్యాలు నేటికీ అందుబాటులోకి రావడం లేదు. సాగుచట్టాలను రద్దు చేసిన తరవాత కూడా ప్రధాని మోడీ ఈ సమస్యల పై చర్చించడం లేదు. అన్నదాతల ఆదాయం రెట్టింపు చేస్తానన్న హామీలు మాటలకే పరిమితం అయ్యాయి. సన్నకారు రైతులకు అండగా ఉన్నానని,ఏటా 6వేల కోట్లు వారి ఖాతాల్లో వేస్తున్నానని ప్రధాని మోడీ గొప్పగా ప్రకటించు కోవడం తప్ప సమగ్ర వ్యవసాయ విధానానికి శ్రీకారం చుట్టడం లేదు. నిజానికి ఖాతాల్లో డబ్బులు వేయడం కాకుండా వ్యవసాయాన్ని ఎలా ముందుకు తీసుకుని వెళ్లాలో ఆలోచించడం లేదు. గ్రామాలను ఆధారం చేసుకుని వ్యవసాయాన్ని పాడి పరిశ్రమను, కోళ్ల పరిశ్రమను ఉమ్మడిగా అభివృద్ధి చేయాలి. దీంతో గ్రామీణ వృత్తులకు కూడా ఆసరా దక్కుతుంది. కానీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచన చేయడం లేదు. అకాల వర్షాల కారణంగా భారీగా పంటలు దెబ్బతింటున్న సందర్భంలో వారికి సకాలంలో పరిహారం అందడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 33 శాతానికంటే ఎక్కువ మొత్తంలో పంటలు దెబ్బతింటేనే నష్టపరిహారానికి సిఫార్సు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతున్న నష్టం లెక్కల్లోకి రావడం లేదు. పంటనష్టం అంతకు మించి ఉంటేనే వ్యవసాయాధి కారులు వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తున్నారు. గత కొన్నేళ్లుగా బీమా చేస్తున్న రైతులకు పరిహారం అందేది నామమాత్రంగానే ఉంటుంది. వేల సంఖ్యలో రైతుల పంట నష్టం జరిగినా, రైతులకు అందుతు న్నది మాత్రం తక్కువగానే ఉంటుంది. వర్షాలు కురియడం,పంటను నష్ట పోవడం కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నా అందడం లేదు. బీమా నిబంధనల ప్రకారం నష్టం 33 శాతం దాటితేనే పరిహారం వచ్చే అవకాశం ఉంది. ఈ నిబంధనలను మార్చాల్సి ఉంది. ఇన్సూరెన్స్ ఉన్న రైతులందరికి పరిహారం దక్కడం లేదు. భారీ వర్షాలతో నష్టపోతే రుణాలు తీసుకున్నవారికి ఈ బీమాను అమలు చేయక పోవడంతో రైతులపై అదను భారం పడుతోంది. నిబంధనల ప్రకారం ఐదేళ్ల ఉత్పత్తి ఆధారంగా ఎంత పంటనష్టం జరిగితే అంతే మొత్తాన్ని అందించనున్నారు. అకాల వర్షాలు భారీగా పంట నష్టాన్ని కలిగించి, రైతుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చేతికి వచ్చిన పంటను కాపాడు కునేందుకు రైతులు ఎంత ప్రయత్నించినా సాధ్యం కావడం లేదు. అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతింటున్నాయి. ఈ సమస్యలను అన్నీ చర్చించాలి. తెలుగు రాష్ట్రాల్లో పంట ఏదైనా అమ్ముకోవడం ఓ పెద్ద ప్రహసనంగా మారింది. ధాన్యం మార్కెట్లోకి తెచ్చిన తరవాత సవాలక్ష కొర్రీలు పెట్టి రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు. చట్టసభల్లోనూ, బయటా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలనుకనీసంగా చర్చించడం లేదు. ప్రపంచానికి అన్నం పెట్టే స్థితిలో భారతదేశం ఉన్నా..వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు మాత్రం పాలకులు ముందుకు రావడం లేదు. పక్కా మార్కెటింగ్ వ్యవస్థ లేకపోవడం, భారీగా పండుతున్న పంటలను కొనుగోలు చేసే వ్యూహం ప్రదర్శించడం లేదు. పంటల కొనుగోలు సమయంలో సరైన వ్యూహంతో ప్రభుత్వాలు చర్య తీసుకుంటే ఇబ్బందులు రావు. కలెక్టర్లతో ఇటీవల తెలంగాన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించి పంటల కొనుగోళ్లకు పక్కాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎపిలో మంత్రి అచ్చన్నాయుడు కూడా పంటల కొనుగోళ్లకు ఏర్పాట్లు చేశామన్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరోలా ఉన్నాయి. తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్...నీటి సరఫరా, రైతుబందు కింద పెట్టుబడి సాయం...రైతు చనిపోతే కుటుంబాన్ని ఆదుకునేందుకు రైతుబీమా పథకం అమలవుతున్నాయి. ఇన్ని పథకాలు ప్రవేశ పెట్టి పంటలు కొనుగోలు చేయకపోతే ఎలా? పంటలు అమ్ముకోవడానికి రైతులు రోడ్డెక్కితే రాజకీయం ఎలా అవుతుంది.? గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, పంటలు కొనుగోలు చేయాలని కోరుకోవడం ఏటా ఓ ప్రహసనంగా మారింది. ఇది ఒక్క తెలంగాణ సమస్య కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. సీజన్ లో సకాలంలో పంటలు కొనుగోలు చేసి డబ్బులు ముట్టచెప్పితే చాలు.. రైతు సమస్యలు సగం తీరినట్లే. కానీ మార్కెట్ యార్డుల్లో పడిగాపులే రైతులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. దానికితోడు గిట్టుబాటు ధరలు రావు. అన్నీవున్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా కొనుగోళ్ల విషయంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్రం పెద్దగా కార్యాచరణ చేపట్టడంలేదు. పంట ఏదైనా డిమాండ్ ఉండదు. అమ్ముకోవడానికి అష్టకష్టాలు పడాల్సిందే. ఇకపోతే దేశంలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా ప్రచారం కానరావడం లేదు. కొంతమంది రైతులు ఎరువులు ఎక్కువ వేస్తే దిగుబడి పెరుగుతుందని అనుకోవడం వల్ల మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడుతున్నారు. దీంతో భూసారం దెబ్బతింటోంది. అలాగే ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటోంది. ఏటా దేశంలో రైతులు పంటలు పండించి గిట్టుబాటు ధరల కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి నెలకొంది. గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా ఇతరత్రా తాయిలాలు ప్రకటిస్తూ ప్రభుత్వాలు రైతన్నలను మోసం చేస్తున్నాయి. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని..మార్కెట్‌కు తీసుకుని వచ్చిన పంటలను సకాలంలో కొనుగోలు చేయాలన్న రైతులకు నిరాశే ఎదురవుతోంది. ప్రధానంగా వరి,కంది, మిర్చి, పత్తి, ఎర్రజొన్న, పసుపు రైతులు బాధలు వర్ణనాతీతం. ఆర్థికంగా తాయిలాలు ఇవ్వడం కాకుండా సమస్యలను చర్చించి విధానాలు రూపొందించాలి. కెసిఆర్ ప్రవేశ పెట్టిన రైతుబంధును ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం..పంటల కొనుగోళ్లకు సంబంధించి నిర్దిష్ట విధానాలు అమలు చేయడం లేదు. మార్క్‌ఫెడ్, సిసిఐలు రంగంలోకి దిగినా ఫలితం దక్కడంలేదు. కేంద్ర ప్రభుత్వం ఈ–నామ్ అంటూ అట్టహాసంగా ప్రకటనలు చేసినా రైతులకు మేలు చేకూర్చలేదు. పంటలను గిట్టుబాటుధరకు రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏటా రైతులు రోడ్డెక్కడం.. దాన్ని ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం మామూలు విషయంగా మారింది.గిట్టుబాటు ధరలతో పాటు కొనుగోళ్ల కోసం పలుమార్లు ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం నుంచి స్పందన కరువవడంతో రైతులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పంటలు మార్కెట్‌కు వచ్చే సమయంలో పక్కాగా కొనుగోళ్లు సాగాలి. గిట్టుబాటు ధరలు దక్కాలి. దళారుల మోసాలు అరికట్టాలి. అప్పుడే కొంతయినా ఊరట దక్కగలదు.

# భారత్ చేరుకున్న జెడి వాన్స్

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాన్స్ పిల్లలు మీడియా దృష్టిని ఆకర్షించారు. కుమారులు ఇవాన్, వివేక్, కుమార్తె మిరాబెల్ భారతీయ సంప్రదాయ దుస్తుల్లో కన్పించారు. అనంతరం వారు దిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించారు. భేటీ అనంతరం వాన్స్ దంపతులు, అమెరికా అధికారులకు ప్రధాని మోదీ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ట్రంప్ టారిఫ్ దూకుడు వేళ.. ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.



# నవ ప్రపంచాన్ని నిర్మిద్దాం

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభించారు. ఐదేళ్లకు ఒకసారి జరిగే ఒసాకో ఎక్స్‌పోలో భారతదేశం నుంచి పాల్గొంటున్న తొలి రాష్ట్రం



తెలంగాణేనని ప్రభుత్వం తెలిపింది. ఒసాకా ఎక్స్‌పో వేదికపై తెలంగాణ సంస్కృతి, పారిశ్రామిక అనుకూల వాతావరణం, సంప్రదాయ కళలు, పర్యాటక ఆకర్షణలను ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే సందర్శకులకు చాటి చెప్పేలా పెవెలియన్‌లో ఏర్పాట్లు చేశారు. ఈ వేదిక ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించే దిశగా అడుగులు వేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. పెవిలియన్ ప్రారంభించిన తర్వాత పలువురు జపాన్ పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలతో సీఎం రేవంత్‌రెడ్డి బృందం వేర్వేరుగా సమావేశమైంది. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పారిశ్రామికవేత్తలకు వివరించారు. ఒసాకా వరల్డ్ ఎక్స్‌పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందన్నారు. తెలంగాణ, జపాన్‌ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందామని సీఎం పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామనే ఆకాంక్షను ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు. ఐటీ, బయో టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వీటితో పాటు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాల పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు. హైదరాబాద్‌లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుందన్నారు. జపాన్‌కు చెందిన మారుబెని కార్పొరేషన్‌తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధి చేయనున్నామని, ఈ విషయంలో టోక్యో, ఒసాకా నగరాలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు.

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత



మొదటిపేజీ తరువాయి..

వాటికన్ వర్గాలు ధ్రువీకరించాయి. 2013లో పోప్ బెనిడెక్ట్ తర్వాత ఫ్రాన్సిస్ ఈ బాధ్యతలు చేపట్టారు. ఫ్రాన్సిస్ 1938లో అర్జెంటీనాలో జన్మించారు. దక్షిణ అమెరికా నుంచి ఈ పదవిని అందుకొన్న తొలి వ్యక్తి ఆయనే. తరచూ సామాజిక అంశాలపై కూడా పోపం వ్యాఖ్యలు చేస్తుంటారు. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థుల పాదాలు కడిగారు. దీనిని ఆయన వినయం, సేవాతత్పరతకు చిహ్నంగా భావిస్తారు. పోప్ ఫ్రాన్సిస్ తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన భక్తులకు సందేశం ఇచ్చారు. వాటికన్ నగరంలోని పీటర్స్ స్క్వేర్‌లో దాదాపు 35,000 మందిని ఉద్దేశించి ఆయన ప్రపంచం కోసం సందేశం ఇచ్చారు. 'బ్రదర్స్ అండ్ సిస్టర్స్, హ్యాపీ ఈస్టర్..!' అని పోప్ స్వయంగా చెప్పారు. అనంతరం ఆయన సందేశాన్ని ఆర్చి బిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. సంక్షోభాలతో రగులుతున్న గాజా, ఉక్రెయిన్, కాంగో, మయన్మార్‌లలో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భార్య ఉషతో కలిసి ఈస్టర్ సందర్భంగా పోప్‌ను కలిశారు. ఈ సందర్భంగా పోప్ మూడు పెద్ద చాకొలెట్ ఈస్టర్ ఎగ్స్‌ను వాన్స్ దంపతులకు బహూకరించారు. ఆయన అనారోగ్యం పాలైన తర్వాత అంతమంది జనాల్లోకి రావడం ఇదే తొలిసారి. ప్రత్యేక వాహనంలో ప్రజల మధ్య నుంచి ఆయన ప్రయాణించడం విశేషం. మధ్యలో ఆగి పసికందులను, చిన్నారులను ఆశీర్వదించారు. ఆదివారం జరిగిన ఈస్టర్ వేడుకల్లో సైతం ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు వాటికన్ సిటీ– వర్గాలు వెల్లడించాయి. పోప్ ఫ్రాన్సిస్ తన 12 ఏళ్ల వయస్సు నుంచే చర్చి, సమాజం, అట్టడుగు వర్గాల కోసం అంకితభావంతో పని చేశారు. 1936,డిసెంబర్ 17వ తేదీన అర్జెంటీనాలో పోప్ ఫ్రాన్సిస్ జన్మించారు. 2013 మార్చి 13న 266వ పోప్‌గా ఫ్రాన్సిస్ ఎంపికయ్యారు. ఆయన మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోప్ ఫ్రాన్సిస్ మృతికి ఆయన సంతాపాన్ని తెలిపారు. ఆయన మరణం తనను తీవ్రంగా కలత పెట్టిందన్నారు. భారత ప్రజలపై పోప్ ఫ్రాన్సిస్ ప్రేమాభిమానాలు నిత్యం నిలిచి ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. కాథలిక్ సమాజానికి ఈ సందర్భంగా ఆయన తన సంతాపాన్ని తెలిపారు. అలాగే చిన్ననాటి నుంచి క్రీస్తు ఆదర్శాలను పోప్ ఫ్రాన్సిస్.. తనను తాను అంకితం చేసుకున్నారని వివరించారు. పేదలు, అణగారిన ప్రజలకు ఆయన సేవలందించారని గుర్తు చేశారు.
దేవుని ఆలింగనంలో ఆయన ఆత్మకు శాశ్వత శాంతి లభిస్తుందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.
ప్రపంచవ్యాప్తంగా 1.4 బిలియన్ల మంది కాథలిక్కులు.. పోప్ ఫ్రాన్సిస్‌ను ఆరాధిస్తున్న సంగతి తెలిసిందే.
గతేడాది ఇటలీలో జీ7 శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశం వేదికగా పోప్‌ను ప్రధాని మోదీ కలిసి సంగతి తెలిసిందే. అలాగే పోప్ ఫ్రాన్సిస్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు.పోప్ మరణ వార్త ఇప్పుడే తెలిసింది. నేను ఆయన్ను నిన్నే కలిశాను. కొవిడ్ తొలినాళ్లలో ఆయన ప్రసంగాలను నేను మర్చిపోలేను. అవి చాలా అద్భుతమైనవని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణానికి ప్రపంచం సంతాపం తెలియజేస్తోంది. విధివంచితుల విషయంలో ఆయన ప్రేమ, మానవత్వం కేథలిక్ ప్రపంచానికి వెలుపల కూడా కొన్ని లక్షల మందిని ప్రభావితం చేసిందని ఐరోపా సమాఖ్య అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం ప్రపంచానికి తీరని లోటు–. ఆయన కరుణ, ప్రేమకు ప్రతిరూపం. సత్యం కోసం ఎప్పుడూ నిలబడ్డారు. అన్యాయాలపై నిర్భయంగా మాట్లాడారు. పేదలు, అణగారిన వర్గాలపై చాలా శ్రద్ధ చూపించారు. మరింత శాంతియుత, దయామయ ప్రపంచాన్ని కోరుకొనే లక్షల మందికి ఆయనో స్ఫూర్తిదాత అని ప్రియాంకా గాంధీ వాద్రా అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి మానవాళికి తీరని లోటు–. ఆయన మహోన్నత ఆధ్యాత్మిక వ్యక్తి. తన జీవితాన్ని చర్చి, మానవాళి సేవకు అంకితం చేశారు. సామాజిక న్యాయం కోసం అవిశ్రాంత కృషి చేశారు. ప్రపంచ శాంతి స్థాపకుడిగా పోప్ ఫ్రాన్సిస్ పాత్ర అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి నన్ను ఎంతో బాధించింది. ఆధ్యాత్మిక నాయకుడిగా కోట్ల మందిలో స్ఫూర్తి నింపారు. శాంతి సందేశంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ప్రపంచ క్యాథలిక్ కమ్యూనిటీకి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# పసుపుబోర్డు ఘనత మాదే



మొదటిపేజీ తరువాయి..

ఆధునీకరిస్తామని స్పష్టం చేశారు. పూడికతీత పనులకు వచ్చే నెలలో టెండర్లు పిలుస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. పెండింగ్‌లో ఉన్న ధాన్యం బోనస్ డబ్బులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించి ఉంటే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ఎంతో ఉపయోగం ఉండేదన్నారు. గత ప్రభుత్వం సాగునీటిపై రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసినా.. అదనంగా ఒక్క ఎకరానికీ నీరు ఇవ్వలేదని విమర్శించారు. నిజాంసాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టులను నిర్మించింది కాంగ్రెస్ హయాంలోనేనని చెప్పారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు మరిన్ని చెక్ డ్యామ్‌లు మంజూరు చేస్తాం. రైతు పక్షపాతిగా ఈ ప్రభుత్వం సాగుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి రూ.లక్ష కోట్లు అప్పు తెచ్చి కాళేశ్వరం నిర్మించారు. భారాస నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయిందని ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. పసుపు పంటకు మద్దతు ధర వస్తేనే.. పసుపు రైతు తలెత్తుకుని ఉండగలడని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటి వచ్చే రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రానికి పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని పేర్కొన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చి మిగతా అన్ని పథకాలను నిలిపివేసింది. అకాల వర్షాలకు పంట నష్టపోయిన వారికి త్వరలోనే పరిహారం అందజేస్తాం. భారాస హయాంలో పదేళ్ల పాటు– వ్యవసాయ యంత్ర పరికరాలను ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ వాటి పంపిణీని పునరుద్ధరించింది. ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఈ సాగు పెరగాల్సి ఉంది. 4 ఎకరాల వరిసాగుతో వచ్చే లాభం ఎకరం ఆయిల్‌పామ్ తోటతో వస్తుందని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అయితే జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. పసుపు బోర్డు రైతులకు ఉపయుక్తంగా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.
తెలంగాణకు పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నిజామాబాద్‌లో రైతు మహోత్సవాన్ని ఆయన మరో మంత్రి జూపల్లితో కలిసి ప్రారంభించారు. పసుపు పంటకు మద్ధతు వస్తేనే.. పసుపురైతు తలెత్తుకుని ఉండగలడు అని పేర్కొన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటివచ్చే రాష్ట్రం మరొకటి లేదని.. రైతులకు రూ.2 లక్షలు వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. కొన్ని కారణాల వల్ల రైతు భరోసా అర్థంతరంగా నిలిచిపోయిందని అన్నారు. మిగిలిన రైతులకు కూడా త్వరలో రైతుభరోసా నిధులు ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిన మిగతా అన్ని పథకాలను నిలిపివేసిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు– వ్యవసాయ మంత్ర పరికరాలను ఇవ్వలేదని.. ఈ ప్రభుత్వం ఇస్తోందని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని.. నష్టాలు వస్తున్నప్పటికీ.. అన్ని పంటలను మద్దతు ధరకు రాష్ట్ర ప్రభుత్వం కొనగోలు చేస్తోందని తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగు చాలా పెరగాల్సి ఉంది... ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు– చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నది పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగు చేయకపోతే రైతులే నష్టపోయే పరిస్థితి వస్తుంది తెలిపారు. 4 ఎకరాల వరి సాగుతో వచ్చే లాభం ఎకరం అయిల్‌పామ్ తోటలో వస్తుందని.. దేవరకొండలో ఒక రైతు కుంకుడుకాయల సాగుతో రూ.6 లక్షలు సంపాదిస్తున్నారని వివరించారు. ఆర్థికపరంగా ప్రభుత్వానికి కష్టాలు ఉన్నా రూ. 33 వేల కోట్లు– రైతుల ఖాతాల్లో వేశామని చెప్పారు. త్వరలోనే రైతు భరోసా ఇస్తామని అన్నారు. వడగండ్ల వానల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం త్వరలోనే అందజేస్తామని మంత్రి తుమ్మల మాటిచ్చారు. రైతు మహోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. శాస్త్రవేత్తల సూచనలకు అనుగుణంగా సాగు చేయాలని అన్నారు. ఆయిల్ ఫాం పంట వేయండి.. ప్రభుత్వ సహకారం ఉంటుందని తెలిపారు. 24 గంటల్లో పంట కొని.. వెంటనే డబ్బులు రైతుల ఖాతాల్లో వేయిస్తామని చెప్పారు. అన్నదాతలు ఆదాయం ఉన్న పంటలను పండించాలని సూచించారు. ప్రకృతి, క్రిమికీటకాలు, వ్యాపార వర్గాలు రైతుల మీద దాడి చేస్తున్నా వారిని ఆదుకునేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి జిల్లాలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు– కోసం కృషి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఓటేసినందునే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని...ఇది రైతు ప్రభుత్వమని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. రైతులను విదేశాలకు తీసుకెళ్లాలని మంత్రులు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ లక్షల కోట్ల అప్పులు నెత్తిన పెట్టి పోయినా రేవంత్ సర్కార్ ఆరు గ్యారంటీ–లతో పాటు– సన్నబియ్యం పథకం అమలు చేస్తుందని ఉద్ఘాటించారు.

## చిన్న పిల్లల అక్రమ రవాణాపై సుప్రీం ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి..

పాల్పడేవారిని చట్టం ముందు నిలబెట్టాలని, అలాంటి ముఠాలు ఈ సమాజానికి ఎంతో ప్రమాదకరమని హెచ్చరించింది.నవజాత శిశువులను లక్షల రూపాయలకు అమ్ముతున్నట్లు- వచ్చిన వార్తలపై జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మాధవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం సుమోటోగా విచారణ చేపట్టింది. 'ఆ ఆరుగురు చిన్నారుల ఆచూకీని గుర్తించండి. పిల్లలను అమ్ముతున్న, కొంటున్న వారిని చట్టం ముందు నిలబెట్టండి. వారందరూ నిందితులే. వారంతా సమాజానికి పెద్ద ముప్పుగా పరిణమించారు' అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిల్లల అక్రమంగా రవాణా చేసేవాళ్లు హంతకులకంటే ప్రమాదకరమని జస్టిస్ పార్దీవాలా అన్నారు. 'ఎవరైనా ఒక వ్యక్తిని హత్య చేస్తే దాని వెనుక పలు కారణాలు, ఉద్దేశాలు ఉంటాయి. ఆ తర్వాత అతడు మరో హత్య చేయకపోవచ్చు. కానీ పిల్లలను కిడ్నాప్ చేసి అమ్మేవారు ఆ నేరాలకు మళ్లీమళ్లీ పాల్పడుతున్నారు. వారు ఈ సమాజానికి హంతకుల కంటే ప్రమాదకరమైనవారు' అని సుప్రీంకోర్టు ఆందోళన వెలిబుచ్చింది. ఢిల్లీలో పిల్లల అక్రమ రవాణా రాకెట్ వెనుకున్న కీలక సూత్రధారిని వెంటనే పట్టు-కోవాలని పోలీసులను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో చిన్నారులను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు విక్రయిస్తున్నారని, దీని వెనుక ఒక పెద్ద ముఠా పనిచేస్తున్నట్లు- వార్తలు వస్తున్నాయని పేర్కొంది. ఈ సందర్భంగా పోలీసులు.. కొందరు పిల్లలను ఎవరూ కిడ్నాప్ చేయడం లేదని, తల్లిదండ్రులే విక్రయిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దాంతో పిల్లలు దొరికినా ఎవరైనా తల్లిదండ్రులు వారిని తిరిగి తీసుకోవడానికి తల్లిదండ్రులు సిద్ధంగా లేకపోతే.. ప్రభుత్వమే వారి బాధ్యత తీసుకోవాలని కోర్టు సూచించింది. ప్రతి ఏడాది దాదాపుగా రెండు వేల మంది పిల్లల అక్రమ రవాణా కేసులు వెలుగులోకి వస్తున్నాయని జాతీయ -క్రై-మ్ రికార్డ్స్ బ్యూరో నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

## నేడు తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేయబోతున్నారు. కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 10 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.. ఫలితాలను సీజీజీ ప్రాసెస్ చేసింది.. వాళ్ళకి వారం రోజుల టైమ్ కావాలని అడిగారు ఇచ్చాము.. 2 గంటల తర్వాత ఫలితాలు వెబ్ సైట్ లో అందుబాటు-లో ఉంటాయి.. సర్వర్ లో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నాం.. 60 లక్షల జవాబు పత్రాలను కరెక్షన్ చేయడం జరిగింది.. పేపర్ కరెక్షన్ పక్రియలో 18 వేల 500 మంది టీచర్లు పాల్గొన్నారు.. పారదర్శకత కోసం అన్ని సెంటర్ లలో సీసీ కెమెరాలు పెట్టాము.. ఆన్సర్ స్క్రిప్టులను రాండమ్ గా చెక్ చేసాము.. పరీక్ష ఫలితాల్లో ఎలాంటి పొరపాట్లు- రాకుండా లేకుండా అన్ని చర్యలు తీసుకున్నాం..విద్యార్థులకు అనుమానాలు ఉంటే రీ వెరిఫికేషన్ చేయించుకోవచ్చు అని తెలిపారు. ఇంటర్ ఫలితాలు నేరుగా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ షశి.-గగ.గు. లేదా స౹షషె.-గగ.గు. లో అందుబాటులో ఉండనున్నాయి. ఎన్టీవీ విద్యార్థుల కోసం ఇంటర్ ఫలితాలను అందిస్తోంది.. కింద చూయించిన లింక్‌ను క్లిక్ చేసి.. మీ హాల్‌టికెట్ నంబర్ -టైప్ చేస్తే చాలు.. ఇట్టే ఇంటర్ ఫస్టియర్‌తో పాటు-.. ఇంటర్ సెకండియర్ ఫలితాలను చూసుకోవచ్చని అన్నారు.

## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

కమాండో బెటాలియన్ ఫర్ రిసొల్యూట్ యాక్షన్ (కోబ్రా) దళాలు, స్థానిక పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో ఉదయం 5.30 గంటల సమయంలో లుగు కొండల ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో ఇరు పక్షాల మధ్య కాల్పులు జరిగాయి. పోలీసుల కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు చనిపోయారని సీఆర్‌పీఎఫ్ అధికారులు వెల్లడించారు. మృతులను గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఘటనా స్థలంలో ఎస్‌ఎల్‌ఆర్, ఇన్సాస్ రైఫిళ్లతోపాటు– భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఆ ప్రాంతంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని వెల్లడించారు. కాగా, ఈ నెల 14న జార్ఖండ్‌లోని పశ్చిమ సింఘ్‌భమ్ జిల్లాలో 11 మావోయిస్టు బంకర్లను భద్రతా బలగాలు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తుండగా బాక్రబేదా అటవీ ప్రాంతంలో రెండు ఐఈడీలను గుర్తించారు. వాటిని బాంబు స్క్వాడ్ సిబ్బంది నిర్వీర్యం చేసిన విషయం తెలిసిందే.



## సంక్షేమ ట్రస్ట్ కార్పస్ ఫండ్ ను రూ.వంద కోట్ల నుంచి 500 కోట్లకు పెంచాలి..

భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 21 ,(సాక్ష్యం న్యూస్), న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ కార్పస్ ఫండ్ ను రూ.100 కోట్ల నుంచి రూ.500





కోట్లకు పెంచాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఏ.ఐ.ఎల్.యు. బాధ్యులు కోరారు .సోమవారంతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి అందచేసే వినతి పత్రం పై న్యాయవాదుల సంతకాలను కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో సేకరించారు.

తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదులకు 2019 లో జాబితాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర అడ్వకేటస్ వెల్ఫేర్ ట్రస్ట్ వారు మెడికల్ ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు న్యాయవాదులకు జారీ చేస్తున్నారని, 2019 తరువాత చనిపోయిన న్యాయవాదుల పేరిట కూడా ప్రీమియం చెల్లిస్తూ కార్డులు జారీ చేస్తున్నారని, దీనివల్ల ఇన్సూరెన్స్ కంపెనీకి లాభం, న్యాయవాదులకు నష్టం కలుగుతున్నదని, కనుక ప్రస్తుతం న్యాయవాదులుగా కొనసాగుతున్న వారి జాబితాను, అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ వారు బార్ కౌన్సిల్ నుంచి తెప్పించుకొని, బార్ అసోసియేషన్ల నుండి ఖాయం చేసుకొని, చనిపోయిన వారి పేర్లను తొలగించాలని, 2019 తరువాత నమోదైన న్యాయవాదులందరికి మెడికల్ ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు జారీ చేయాలని ఏ.ఐ.ఎల్.యు. నాయకులు డిమాండ్ చేశారు.ప్రస్తుతమున్న రెండు లక్షల రూపాయల భీమా పరిమితిని పది లక్షల రూపాయలకు పెంచాలని, న్యాయవాదుల తల్లి తండ్రులకు కూడా హెల్త్ కార్డులు జారీ చేయాలని, ప్రసవం తో సహా అన్ని చికిత్సలకు హెల్త్ కార్డులు వర్తింప చేయాలని, చనిపోయిన న్యాయవాదులకు కూడా పది లక్షల రూపాయలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, వయోపరిమితితో నిమిత్తం లేకుండా న్యాయవాద కుటుంబ సభ్యులందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలని, తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్టు ఉన్న రూ.100 కోట్ల పై వచ్చే వడ్డీ హెల్త్ కార్డుల జారికి సరిపోనందున మరొక రూ.400 కోట్లు న్యాయవాదుల సంక్షెమ ట్రస్టు కు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎల్.యు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు జె.శివరాం ప్రసాద్, కోర్ట్ కమిటీ కార్యదర్శి కిలారు పురుషోత్తం రావు, రాష్ట్ర మహిళా కన్వినింగ్ కమిటీ సభ్యురాలు గాదె సునంద, జిల్లా కమిటీ సభ్యులు అరికాల రవి కుమార్, డి.రవి కుమార్, కోర్టు కమిటీ సభ్యులు డి. రాజేందర్, సీనియర్ న్యాయవాది వై.వి. రామారావు, న్యాయవాదులు ఏ.పద్మ కళ, పగిడిపల్లి రవి, బి.దేవదాసు, వి.రామకృష్ణ, కె.మహేష్ ఆనంద్, డి.సుబ్రమణ్యం, సి.హెచ్. విజయ్ కుమార్, వై. జగదీష్ ,తదితరులు , పాల్గొన్నారు.

## తెలంగాణను కాపాడుకోవడమే మన లక్ష్యం

### కెసిఆర్‌కు, కార్యాకర్తలకు మధ్య వారధిగా ఉంటా
### ఖమ్మం నుంచి ముగ్గురు మంత్రులున్నా సున్నా
### ఎమ్మెల్సీ కవిత వెల్లడి

ఖమ్మం,ఏప్రిల్21(సాక్ష్యం): తెలంగాణను కాపాడటమే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణను కాపాడే బాధ్యత బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, పార్టీ కార్యకర్తలకు వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. సోమవారం జరిగిన సన్నాహక సమావేశంలో కార్యకర్తల సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని, ఏ చిన్న అవసరమున్నా తనను కార్యకర్తలు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యకర్తలను కాపాడు కోవడాన్ని బాధ్యతగా భావిస్తానని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌ది అని ఎమ్మెల్సీ కవిత కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క సెకండ్ కూడా విశ్రాంతి తీసుకోకుండా కేసీఆర్ పని చేశారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టును నిర్మించి 3.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ నీళ్లు అందించారని పేర్కొన్నారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ ఉద్యమం పుట్టిందే ఖమ్మం జిల్లా నుంచి అని చెప్పారు. 1969లో ఖమ్మంలో మొదలైన తెలంగాణ ఉద్యమం



రాష్ట్రమంతా పాకిందని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ద్రోహి అని విమర్శించారు. భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తే గెలుపు బీఆర్ఎస్ పార్టీదే అని చెప్పారు. అలాంటి ద్రోహులను చాలామందిని చూశామని.. కుట్రలను చూశామన్నారు. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు తేలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆత్మీయ భరోసా కింద నిరుపేదలకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని విమర్శించారు. మన కళ్ల ముందే మన తెలంగాణ ఆగమవుతుంటే చూస్తూ ఊరుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అప్పులపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విపరీతమైన అబద్దాలు చెబుతున్నారని తెలిపారు. 2004లో చచ్చిన పీనుగులా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. 2004లోనే తెలంగాణ ఇచ్చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పదేళ్ల ప్రజలను ఏడిపించిందని అన్నారు. వందలాది మంది బిడ్డలను పొట్టనపెట్టు-కొని తెలంగాణ ఇచ్చారు తప్పా ఉట్టిగా ఇవ్వలేదని అన్నారు. లక్షా 60 వేల కోట్లకుపైగా అప్పు తెచ్చిన సర్కారును ప్రశ్నిస్తే బుకాయిస్తున్నారని తెలిపారు. తెచ్చిన రుణాన్ని ఏం చేశారని అడిగితే చెప్పబోమని అంటు-న్నారని పేర్కొన్నారు. తెచ్చిన అప్పులను ఎక్కడ ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. 40 వేల కోట్ల విలువైన భూములను 10 వేల కోట్లకు ప్రభుత్వం తాకట్టు- పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 10 వేల కోట్లతో రైతు భరోసా, రుణమాఫీ చేశామని మంత్రులు చెబుతున్నారు కానీ ఇప్పటికీ 60 శాతం మందికి రుణ మాఫీ కాలేదు, 50 శాతం మందికి రైతు భరోసా రాలేదని పేర్కొన్నారు. మరి ఈ 10 వేల కోట్లు- ఎక్కడ పోయినట్లు- అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలని సూచించారు. ప్రస్తుత పాలకులు చూడటానికి తెలంగాణ వ్యక్తుల్లా ఉంటారు... కానీ పనిచేసేది తెలంగాణకు వ్యతిరేకంగా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక కల్లిబొల్లి మాటలు చెప్పింది.. లేనిపోని హామీ ఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు.

## అమెరికా వేదికగా ఇసిపై రాహుల్ ఆరోపణలు

### మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై వ్యాఖ్య

న్యూఢిల్లీ,ఏప్రిల్21(సాక్ష్యం): భారత ఎన్నికల కమిషన్ పూర్తిగా రాజీ పడిందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అమెరికాలో ఓ కార్యక్రమంలో ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో హాజరైన వోటర్ల గణాంకాలను రాహుల్ ఉటంకిస్తూ ఎన్నికల కమిషన్‌పై విరుచుకుపడ్డారు.యుఎస్ చేరుకున్న రాహుల్ గాంధీ ఆదివారం బోస్టన్‌లో ఒక కార్యక్రమంలో ఆ వ్యాఖ్యలు చేశారు. మామూలుగా చెప్పాలంటే మహారాష్ట్రలో ఉన్న వయోజనుల సంఖ్య కన్నా అధికంగా అసెంబ్లీ ఎన్నికల్లో వోట్లు- పడ్డాయని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ ఆరోపించారు. 'ఎన్నికల కమిషన్ మాకు సాయంత్రం 5.30 గంటలకు వోటింగ్ గణాంకాలు ఇచ్చింది. సాయంత్రం 5.30 గంటలు, రాత్రి 7.30 గంటల మధ్య 65 లక్షల మంది వోటర్లు వోటు- వేశారు. అలా జరగడం భౌతికంగా అసాధ్యం. ఒక వోటర్ వోటు- వేయడానికి సుమారు మూడు నిమిషాలు పడుతుంది. మీరు లెక్క వేస్తే తెల్లవారు జామున 2 గంటల వరకు వోటర్ల లైన్లు ఉన్నాయని అర్థం. కానీ అది జరగలేదు' అని ఆయన చెప్పారు. 'మేము వీడియోగ్రఫీ కోసం అడిగినప్పుడు వారు నిరాకరించడమే కాకుండా మేము వీడియోగ్రఫీ కోసం అడిగే వీలు లేకుండా చట్టాన్ని కూడా మార్చారు' అని రాహుల్ ఆరోపించారు. 'ఇసి రాజీ పడిందనేది సుస్పష్టం. వ్యవస్థతోనే ఏదో లోపం ఉ ందనేది కూడా సుస్పష్టం. నేను ఇది ఎన్నో సార్లు చెప్పాను' అని రాహుల్ తెలిపారు. నిరుడు నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి శివసేన ఎన్‌సిపి కూటమి మహాయుతి కాంగ్రెస్, ఎన్‌సిపి(ఎస్‌పి), శివసేన (యుబిటి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) కూటమిని చిత్తు చేసింది. రాహుల్ ఆరోపణలకు బిజెపి తీవ్రంగా స్పందించింది. రాహుల్‌ను ఒక 'దేశద్రోహి'గా బిజెపి అభివర్ణించింది. తాను గతంలో కూడా ఈ అంశాన్ని లేవనెత్తానని చెప్పిన రాహుల్ 'అసలు వ్యవస్థలోనే ఏదో లోపం ఉ ంది' అని ఆరోపించారు. అయితే, నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి చర్యతో ఆయన విమర్శను బిజెపి ముడిపెట్టింది. రాహుల్ విదేశీ గడ్డపై దేశీయ వ్యవస్థలను 'అవమానించడమే' కాకుండా, అవినీతికి కూడా పాల్పడ్డారని పార్టీ ఆరోపించింది. రాహుల్, ఆయన తల్లి 'నిధుల స్వాహా'కు 'జైలుకు వెళతారు' అని బిజెపి సూచించింది. ఇసిపై రాహుల్ వ్యాఖ్యలను బిజెపి ఎంపి, జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా తీవ్రంగా ఆక్షేపిస్తూ, నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి చర్యపై ఆగ్రహాన్ని ఆయన ఇసిపై వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు. 'అలా చేయడం వల్ల ఏమీ జరగదు. ఇడి మిమ్మల్ని వదలిపెట్టదు. సంస్థలు వాస్తవాల ఆధారంగా పని చేస్తుంటాయి, నేషనల్ హెరాల్డ్ వ్యవహారం అందరికీ తెలిసినదే. నేరం దృష్ట్యా మీరు, మీ తల్లి అరెస్టయి జైలుకు వెళతారు' అని సంబిత్ పాత్రా ఢిల్లీలో బిజెపి ప్రధాన కార్యాలయంలో విలేకరుల గోష్ఠిలో చెప్పారు. రాహుల్ గాంధీ, ఆయన తల్లి సోనియా గాంధీ ఇద్దరూ ఈ కేసు సందర్భంగా జైలుకు వెళతారు' అని ఆయన స్పష్టం చేశారు. 'విదేశీ భూభాగంపై భారతీయ సంస్థలను, భారతీయ ప్రజాస్వామ్యాన్ని మీరు అవమానిస్తున్నందుకే కాకుండా నేషనల్ హెరాల్డ్ కేసులో కోట్లాది రూపాయల దేశం సొమ్మును మీరు, మీ తల్లి స్వాహా చేసినందుకు కూడా మీరు దేశద్రోహి. మీరు, మీ తల్లి దీనితో తప్పించుకుపోలేరు' అని పాత్రా అన్నారు. రూ. 988 కోట్ల మేరకు దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతరులపై ఇడి న్యూఢిల్లీలోని ఒక ప్రత్యేక కోర్టులో ఇటీ-వల ఒక చార్జిషీట్ దాఖలు చేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ)లోని వివిధ సెక్షన్ల కింద కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను నంబర్ 1, 2 నిందితులుగా పేర్కొంటూ ప్రాసిక్యూషన్ ఈ నెల 9న ఫిర్యాదు దాఖలు చేసింది. రాహుల్ గాంధీ శనివారం రాత్రి బోస్టన్ చేరుకుని వాణిజ్యవేత్తలు, భారతీయ సమాజం సభ్యులతో సమాలోచనలు ప్రారంభించారు. ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తారు. రాహుల్ అక్కడ ప్రసంగించి, ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులతో ముఖాముఖి సాగిస్తారు.

## తెలంగాణలో పెట్టుబడులకు అవకాశాలు

మొదటిపేజీ తరువాయి..

సదుపాయాలు తెలంగాణలో ఉ న్నాయన్నారు. 'హైదరాబాద్‌కు రండి.. మీ ఉత్పత్తులు తయారు చేయండి.. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేసేందుకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోండి..' అని జపాన్ కంపెనీలను సీఎం తెలంగాణకు ఆహ్వానించారు. తెలంగాణకు జపాన్ మధ్య చక్కటి సంబంధాలున్నాయని, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. తెలంగాణతో పాటు- ఒసాకా, ప్రపంచంతో కలిసికట్టుగా అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఐటీ-, బయో -టె-క్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వీటితో పాటు- ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాల పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు. హైదరాబాద్ లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ-'ని నిర్మిస్తున్నామని, ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుందన్నారు. జపాన్‌కు చెందిన మారుబెని కార్పొరేషన్‌తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు- చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్ (ఆర్‌ఆర్‌ఆర్), రేడియల్ రోడ్లతో పాటు- ఆర్‌ఆర్‌ఆర్ కు ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్‌ఆర్) మధ్య ఉన్న జోన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉందన్నారు. ఎగుమతులకు వీలుగా సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్ ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు- వివరించారు. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు. నైపుణ్యాల శిక్షణతో పాటు- నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ- ఏర్పాటు- చేశామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ఈ యూనివర్సిటీ- రాష్ట్రంలో ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు. జపాన్‌లోని ఒసాకాలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ఒసాకా ఎక్స్ పోలో తెలంగాణ రాష్ట్రం తన ప్రత్యేకమైన పెవిలియన్‌ను ఘనంగా ప్రారంభించింది. కిటాక్యూషు నుంచి ఒసాకా చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సోమవారం ఉ దయం భారత పెవిలియన్లో అడుగుపెట్టింది. భారత పెవిలియన్లో ప్రత్యేకంగా ఏర్పాటు- చేసిన తెలంగాణ జోన్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు, ఐటీ- పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ప్రారంభించారు. ??ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఒసాకో ఎక్స్ పో నిర్వహిస్తారు. ఒసాకో ఎక్స్ పోలో పాల్గొన్న మన దేశంలోని తొలి రాష్ట్రం తెలంగాణ కావటం విశేషం. ఒసాకా ఎక్స్ పో వేదికపై తెలంగాణ తన వైవిధ్యమైన సంస్కృతి, అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక అనుకూల వాతావరణం, సాంప్రదాయ కళలు మరియు పర్యాటక ఆకర్షణలను ప్రపంచం నలుమూలాల నుంచి వచ్చే సందర్శకులకు చాటిచెప్పనుంది. తెలంగాణ పెవిలియన్‌లో రాష్ట్ర సాంకేతిక పురోగతి, సాంస్కృతిక వారసత్వం, పర్యాటక సంపదను ప్రతిబింబించే ప్రదర్శనలు ఏర్పాటు- చేశారు.

## అక్షరాల లక్ష

మొదటిపేజీ తరువాయి..

రూ.20వేలకు పైగా పెరగడం గమనార్హం. ఈ క్రమంలో బంగారం సరికొత్త రికార్డును నమోదు



చేసింది. 10 గ్రాముల మేలిమి పసిడి ధర అక్షరాలా లక్ష రూపాయలకు చేరింది. దేశీయంగా లక్ష రూపాయల మార్కును అందుకుంది. సాయంత్రం 5.30 గంటల సమయానికి 24 క్యారెట్ల పసిడి రూ.1,00,016కు చేరింది. ఆపై కాస్త దిగి వచ్చి రూ.99,900 వద్ద ట్రేడవుతోంది. శుక్రవారం ముగింపుతో పోలిస్తే దాదాపు రూ.2 వేలు పెరిగింది. ఈ ఏడాది ఇప్పటి వరకు బంగారం ధర దాదాపు రూ.20 వేలకు పైనే పెరగడం గమనార్హం. డిసెంబర్ 31న సుమారు రూ.79 వేలు ఉన్న పసిడి ధర.. గడిచిన మూడున్నర నెలల్లో 26 శాతం మేర పెరిగింది. అటు వెండి ధర సైతం కిలో మళ్లీ రూ.లక్షకు చేరువవుతోంది. గతంలో ఓసారి లక్ష మార్కును దాటిన వెండి.. ప్రస్తుతం రూ.99,299 పలుకుతోంది. అటు- మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలోనూ 10 గ్రాముల పసిడి తొలిసారి రూ.96 వేల మార్కు దాటింది. జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్స్‌లో 10 గ్రాముల పసిడి ఒక్క రోజులోనే రూ.1621 మేర పెరిగి ఇంట్రాడేలో రూ.96,875 వద్ద గరిష్ఠాన్ని తాకింది. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన అమెరికా- చైనాల మధ్య వాణిజ్యం విషయంలో సయోధ్య కుదిరేంతవరకు ఇదే పరిస్థితి కొనసాగొచ్చని విశ్లేషకులు పేర్కొంటున్నారు.


MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179 యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్ అంథేరి-కుర్లా రోడ్, అంథేరి ఈస్ట్, ముంబాయి-400093

**డిమాండ్ నోటీసు**

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ-680567లో మా రిజిస్టర్డ్ కార్యాలయం మరియు భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో శాఖలు (ఇకపై "MAHOFIN" సూచించబడతాయి) కంపెనీల చట్టం, 1956 క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై చట్టంగా సూచిస్తారు) సెక్షన్ 2లోని సబ్-సెక్షన్ (1) యొక్క క్లాజ్ (m) యొక్క సబ్-క్లాజ్ (iv) ప్రకారం ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్. నోటిఫికేషన్ నంబర్ S.O 3466 (E) తేదీ 18 డిసెంబర్, 2015 భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ జారీ చేసిన ప్రకారం నిర్మాణం కోసం రుణాలను అడ్వాన్సింగ్ చేసే వ్యాపారాన్ని మరియు / లేదా నివాస గృహాల కొనుగోలు నిర్వహిస్తోంది మరియు దిగువ పేర్కొన్న చార్ట్‌లోని కాలమ్ నం. 2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత / సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణం పొందారు మరియు MAHOFN సెక్యూర్డ్ క్రెడిటార్ అయినందున SARFAESI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 2తో చదవబడిన ఈ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా ఈ క్రింద పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలను పిలుస్తూ, నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తదుపరి వడ్డీతో నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. కానీ వివిధ కారణాల వల్ల వారిలో కొందరికి నోటీసులు అందజేయబడలేదు. దానితో పాటు క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా చెప్పబడిన రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | NPA తేదీ | నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1. | మామిడి కనకాంబరం, మామిడి శాంతి ప్రియ, పప్పులు రాజేశ్వరరావు NHL00310011992/ విజయవాడ | పుండ్ల విలేజ్, పూండ్లమైనర్ పంచాయతీ, బాపట్ల మండలం, ఎస్‌బిఐ బ్యాంక్ రోడ్, జిల్లా-బాపట్ల, పి.ఓ. పూండ్ల, ఆంధ్రప్రదేశ్, పిన్: 522310 డోర్ నం.3/154, ASST నం. 554, డి.నం. 119/1బి, విస్తీర్ణం 81.56 చ.గజాల రెసిడెన్షియల్ సైట్‌లోని 560 చ.అడుగుల ఆర్‌సిసి దాబా. తూర్పు - మామిడి అంకయ్య స్థలం, పశ్చిమం - పంచాయతీ బజార్, దక్షిణం - మిక్కిల్ ఆనంద రావు స్థలం, ఉత్తరం - పంచాయతీ బజార్. | 25-03-2025 | 29-03-2025 & రూ.484909/- |

అందువల్ల, పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత / సహ-రుణగ్రహీతకు సంబంధించి, పైన చూపిన విధంగా బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా వారిని కోరడం జరుగుతుంది.సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చేయడం కోసం u/s 13(4)ని MAHOFIN పైన వివరించిన ఆస్తులపై చర్యలు తీసుకోవలసి ఉంటుంది. కింద సూచించిన విధంగా ఇతర పద్ధతులలో నోటీసు సేవ కోసం కూడా తదుపరి చర్యలు తీసుకోబడుతున్నాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)లో పబ్లిక్ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ చేయడానికి నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా MAHOFIN ద్వారా అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొన్న తనఖా రీడీమ్ చేయబడుతుందని మీరు గమనించాలి.

SARFAESI చట్టం యొక్క S- 13 (13)ప్రకారం, మీరు సెక్యూర్డ్ ప్రాపర్టీలను ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలో బదిలీ చేయకుండా మరియు/లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గుర్తుంచుకోండి.

తేది: 22.04.2025 ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్


## తెలంగాణలో రోహిత్ వేముల చట్టం

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ రెడ్డికి లేఖ రాశారని తెలిపారు. రోహిత్ చట్టంపై సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం నాడు ఎంపీ చామల కిరణ్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ చేసిన తప్పులకు రజతోత్సవ సభలో తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. భారీ డైలాగులు కొట్టి కేసీఆర్ అధికారంలోకి వచ్చారని అన్నారు. కళ్లముందు జరిగిన చరిత్రను కేటీ-ఆర్ వక్రీకరిస్తున్నారని ఆరోపించారు. గాంధీ, నెల్సన్ మండేలా లాగా కేసీఆర్ ఫీల్ అవుతున్నారని విమర్శించారు.

## భూభారతితో రైతుల సమస్యలకు పరిష్కారం

### దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి

మహబూబ్‌నగర్,ఏప్రిల్21(సాక్ష్యం): రైతుల సమస్యలు సులభంగా పరిష్కరించే విధంగా తీసుకు వచ్చిన గొప్ప చట్టం భూ భారతి ఆర్వోఆర్ చట్టమని దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం అడ్డాకుల మండలం సంత బజార్‌ల, మూసాపేట మండలం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో భూ భారతి కొత్త చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాత చట్టాల వల్ల రైతుల సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. నిపుణులు, మేధావులతో చర్చించి 12 రాష్ట్రాల్లో రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి ఆ చట్టాల్లో ఉన్న మంచిని తీసుకొని భూభారతి చట్టాన్ని రూపొందించిందని వెల్లడించారు. భూ భారతి చట్టంలో ఉన్న నిబంధనలను వివరించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు- చేస్తుందని తెలిపారు. రెవెన్యూ అధికారులు చిత్త శుద్ధితో భూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అకాల వర్షంతో తడిసిన ధాన్యం ను కూడా కొనుగోలు చేస్తామని వివరించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంపై ఈ నెల 17 నుండి 29 వరకు అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు- తెలిపారు , జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో వచ్చే దరఖాస్తుల్లో 100 లో 80 మంది భూ సమస్యలతో వస్తున్నారని వెల్లడించారు. సమావేశంలో రెవెన్యూ అధనపు కలెక్టర్ మోహన్ రావు, ఆర్డీవో నవీన్, నియోజకవర్గం ప్రత్యేక అధికారి, జిల్లా సహకార అధికారి శంకరాచారి ,తహశీల్దార్లు రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మజ్లిస్ కోసమే పోటీకి భారాస దూరం

### ఏ ప్రాతిపదికన పోటీకి దూరంగా ఉన్నారో చెప్పాలి
### మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి విమర్శలు

హైదరాబాద్,ఏప్రిల్21(సాక్ష్యం): నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో భారాస ఎందుకు పోటీ చేయడంలేదో ఆ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పాలని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ చేయడం లేదో చెప్పాలన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్‌కు తమ పార్టీ కార్పొరేటర్లపై నమ్మకం లేదని.. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌కు వెళ్లొద్దని వారికి చెబుతున్నార న్నారు. మజ్లిస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కైందని ఆరోపించారు. ఆ మూడు పార్టీల నిజస్వరూపం బయట పెట్టాలనే భాజపా పోటీ- చేస్తోందన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాస, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల కుమ్మక్కు రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకున్నారని చెప్పారు. హైదరాబాద్ నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ- చేయకుండా మజ్లిస్‌కు అండగా నిలబడుతున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికైన కార్పొరేటర్‌లను ఓటు- వేయకుండా బీఆర్ఎస్ బెదిరిస్తుందన్నారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ- చేయడం లేదో చెప్పాలన్నారు. పచ్చి మతోన్మాద, రజాకారు మజ్లిస్‌కు సపోర్ట్ చేస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయని ప్రశ్నించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పరిధిలోని కాకార్పొరేటర్‌లతో కిషన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ- చేయకుండా మజ్లిస్‌కు అండగా నిలబడుతున్నాయి. ఎన్ని-కై-న కార్పొరేటర్‌లను ఓటు- వేయకుండా బీఆర్ఎస్ పార్టీ బెదిరిస్తుంది. ఇది తమకు ఓటు- వేసి గెలిపించిన ప్రజలను అవమానించడమే. ఎంఐఎం కోసం ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓటు- వేయలేదు. బీజేపీని ఓడించేందుకు ఈ రెండు పార్టీలు పోటీ- చేస్తాయి. పచ్చి మతోన్మాద, రజాకారు మజ్లిస్‌కు సపోర్ట్ చేస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయి. సెక్యులర్ అని రాహుల్ గాంధీ ఏ ముఖం పెట్టు-కుని ప్రచారం చేస్తున్నారు. మజ్లిస్ పార్టీ రజాకర్ పార్టీ అవునా? కదా? రాహుల్ గాంధీ చెప్పాలి.మజ్లిస్ పార్టీ మోచేతి నీళ్లు ఎందుకు తాగుతున్నారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మజ్లిస్‌కు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. 15 నిమిషాల సమయం ఇస్తే వందకోట్ల హిందువుల సంగతి చూస్తామన్న మజ్లిస్ పార్టీకి ఎందుకు మద్దతు ఇస్తున్నారో చెప్పాలి. బయట ఈ రెండు పార్టీలు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతారు కానీ ఓవైసీ దగ్గర వంగి వంగి సలాంలు కొడతారు' అని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఏ ప్రాతిపదికన కేసీఆర్ పోటీ- చేయడం లేదో చెప్పాలి. ఎవరిని గెలిపించడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. కార్పొరేటర్‌లను పిలిచి ఓటు- వేయొద్దని ఎందుకు బెదిరిస్తున్నారు. మీకు చీము నెత్తురు ఉంటే ఎంఐఎంకు బహిరంగంగా ఎందుకు ఓటు- వేయరు. మీ బాస్ (ఒవైసీ)ను బుజగించేందుకు దూరంగా ఉండాలని నిర్ణయం. కాంగ్రెస్ పార్టీ పాత బస్తీలో డిపాజిట్ రాదని తెలిసినా పోటీ- చేసింది.. ఇప్పుడు ఎందుకు పోటీ- చేయడం లేదో చెప్పాలి. మజ్లిస్ పార్టీని తెలంగాణకు ముఖ్యమంత్రిని చేయడానికి ఈ రెండు పార్టీలు పోటీ- పడుతాయి. ఇప్పటికే హైదరాబాద్ నగరంను ఎంఐఎంకు అప్పగించాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.


Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality

**CAN FIN HOMES LTD**

బ్రాంచి కార్యాలయం: #5-122, అనుటెక్స్ ఎదురుగా, కెనరా నగర్, బోడుప్పల్ మెయిన్ రోడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా-500092
మొబైల్ :7625079230, E-Mail: ghatkesar@canfinhomes.com
CIN Number: L85110KA1987PLC008699

**స్వాధీనతా ప్రకటన**
**(రూల్ 8(1)) (స్థిరాస్తి కోసం)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు ఆ చట్టం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద అధికారాలను వినియోగించుకుంటూ, దిగువ సంతకందారు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా **రుణగ్రహీతలు శ్రీ గోరిగే అజిత్ కుమార్ S/o లేట్ గోరిగే బాల్ రాజ్, (గ్యారంటర్లు) శ్రీమతి గోరిగే నిషిత D/o. లేట్ గోరిగే బాల్ రాజ్, శ్రీ గోరిగే సజిత్ కుమార్ S/o. లేట్ గోరిగే బాల్ రాజ్** మరియు అన్ని ఇతర చట్టపరమైన వారసులు నోటీసులో పేర్కొన్న **రూ. 28,80,256/- (ఇరవై ఎనిమిది లక్షల ఎనభై వేల రెండు వందల యాభై ఆరు మాత్రమే)** మొత్తాన్ని ఒప్పంద రేట్ల ప్రకారం మరింత వడ్డీతో, ఆ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ 03.02.2025 తేదీన డిమాండ్ నోటీసును జారీ చేశారు.
రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, 2025 ఏప్రిల్ 21వ తేదీన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(4) కింద ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.
సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడం జరిగింది.
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు **రూ. 28,80,256/- (ఇరవై ఎనిమిది లక్షల ఎనభై వేల రెండు వందల యాభై ఆరు మాత్రమే)** మరియు దానిపై వడ్డీకి కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ ఛార్జీకి లోబడి ఉంటాయి.

**స్థిరాస్తి వివరణ**
రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి మండలం, అల్వాల్ మునిసిపాలిటీ పరిధిలోని సిటిజన్ కాలనీ, ఓల్డ్ అల్వాల్ వద్ద సర్వేనెం. 9 & 10లో ప్లాట్ నెం. 85పార్ట్‌లోని 104 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న నివాస గృహం నెం: 5-879/85 పార్ట్ మరియు సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: ప్లాట్ నెం. 85లో కొంత భాగం, తూర్పు: 20 అడుగుల వెడల్పు గల రోడ్డు, పడమర: పొరుగువారి భూమి.

తేది: 21/04/2025, ప్రదేశం: హైదరాబాద్-ఘట్‌కేసర్ సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality

**CAN FIN HOMES LTD**

బ్రాంచి కార్యాలయం: #5-122, అనుటెక్స్ ఎదురుగా, కెనరా నగర్, బోడుప్పల్ మెయిన్ రోడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా-500092
మొబైల్ :7625079230, E-Mail: ghatkesar@canfinhomes.com
CIN Number: L85110KA1987PLC008699

**స్వాధీనతా ప్రకటన**
**(రూల్ 8(1)) (స్థిరాస్తి కోసం)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు ఆ చట్టం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద అధికారాలను వినియోగించుకుంటూ, దిగువ సంతకందారు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా **రుణగ్రహీతలు శ్రీ బగ్గు నాగ ధరణి S/o శ్రీ బి. నర్సింగరావు మరియు (గ్యారంటర్) శ్రీ పిళ్ళాయ్ జితేందర్ S/o పి. దయాశంకర్** నోటీసులో పేర్కొన్న **రూ. 31,58,394/- (ముప్పై ఒక లక్షల యాభై ఎనిమిది వేల మూడు వందల తొంభై నాలుగు మాత్రమే)** మొత్తాన్ని ఒప్పంద రేట్ల ప్రకారం మరింత వడ్డీతో, ఆ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ **03.02.2025 తేదీన** డిమాండ్ నోటీసును జారీ చేశారు.
రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(4) కింద ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **2025 ఏప్రిల్ 16వ తేదీన** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.
సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడం జరిగింది.
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు **రూ. 31,58,394/- (ముప్పై ఒక లక్షల యాభై ఎనిమిది వేల మూడు వందల తొంభై నాలుగు మాత్రమే)** మరియు దానిపై వడ్డీకి కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ ఛార్జీకి లోబడి ఉంటాయి.

**స్థిరాస్తి వివరణ**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, నాగారం మునిసిపాలిటీ కింద, కీసర మండలం, రాంపల్లి గ్రామం, శ్రీనివాస నగర్ కాలనీ, వార్డు నెం. 1, సర్వే నెం. 404, 405 లోని ప్లాట్ నెం. 92 పార్ట్ (ఎ) లో ఉన్న సెమీ ఫినిష్డ్ రెసిడెన్షియల్ ఇండిపెండెంట్ హౌస్, 100 చదరపు గజాలు లేదా 83.6 చదరపు మీటర్లు, మొత్తం నిర్మాణ ప్రాంతం 1600 చదరపు అడుగులు (గ్రౌండ్ ఫ్లోర్ 800 చదరపు అడుగులు + మొదటి అంతస్తు 800 చదరపు అడుగులు) RCC, మరియు సరిహద్దులు: **ఉత్తరం:** ప్లాట్ నెం. 92 పార్ట్ (బి), **దక్షిణం:** 25 వైడ్ రోడ్, **తూర్పు:** 25 వైడ్ రోడ్, **పశ్చిమం:** ప్లాట్ నెం.93

తేది: 16/04/2025, ప్రదేశం: హైదరాబాద్-ఘట్‌కేసర్ సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.

# భక్తుల కోర్కెలు తీర్చే మహిమగల తల్లి గంగాభవాని

**డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్**

**తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్**

**మాజీ ఆర్.టి.ఐ కమిషనర్ గుగులోత్ శంకర్ నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 సాక్ష్యం న్యూస్

స్వయంభుగా పాలేరు నది ఒడ్డున వెలిసిన గంగా భవాని తల్లి చాలా మహిమగలదని ఆర్టీఐ కమిషనర్ గుగులోత్ శంకర్ నాయక్ అన్నారు... మహబూబాద్ మరిపెడ మండలం తానంచెర్ల పాలేరు నది ఒడ్డున వెలిసిన గంగాభవాని చుట్టుపక్కల ప్రాంత ప్రజలు తాండూప తండారుగా తరలివచ్చి గంగాభవానికి మొక్కులు తీర్చుకుంటారు భక్తులు కోరుకునే కోరికలు తీర్చే తల్లి గంగాభవాని అని గ్రామాలకు ఎంతో సిరి సంపదలను ఇస్తుందని, ఆ అమ్మవారి ఆశీస్సులతో తండాలు గ్రామాలు సుభిక్షంగా ఉంటున్నాయి అన్నారు... ఈరోజు ప్రతి ఏటా గంగాభవాని జాతర సందర్భంగా గంగాభవాని జాతర సాంస్కృతిక సంబరాలు కార్యక్రమాలు నిర్వహిస్తాము అదే తరాలో ఈ సంవత్సరం కూడా శివుడు ఇష్టపడే పేరుని నిత్యం శివ తాండూమ్ , ఒగ్గుదూరు కళాకారులు బంజారా కళాకారులు ఆధ్యాత్మిక గేయ కళాకారులు ఇలా అనేక కళారూపాలు ప్రదర్శన ద్వారా గంగాభవాని జాతరకు చేసిన భక్తులకు ఆనంద ఉత్సవాల హూదాల మధ్య అంగరంగ వైభవంగా సాంస్కృతిక సంబరాలు నిర్వహించి దుర్గాభవాని అమ్మవారి యొక్క మహత్యాన్ని వారి మహిమలు కొనియాడుతూ సాంస్కృతిక సంబరాలు ఘనంగా నిర్వహించామని శంకర్ నాయక్ పేర్కొన్నారు ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలను ససితామనంగా ఆయురారోగ్యాలతో



వర్ధిల్లాలని పంట పైరు పండి ప్రజాశక్తి ప్రజలు సస్య సమానంగా ఉండాలి అప్పుడు కార్యక్రమాలు పెడుతున్నారు ప్రతిబింబడిని 21వ తారీకు గంగాభవాని జాతర నడుస్తుందని, మూడు జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారన్నారు..ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి గంగాభవాని జాతర భక్తులతో కీటకిటలాడుతుందని, కోరిన భక్తులకు కోరికలు తీర్చే మహిమగల తల్లి గంగా భవాని అని అన్నారు... ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే జాతరకు గంగా భవాని భక్తుడిగా మొక్కులు చెల్లించుకుంటున్నానన్నారు... ఈ ఏడాది కూడా ఏప్రిల్ 21 వ తారీఖున జాతర మొదలై 25వ తారీఖున ముగుస్తుందని కావున అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని గంగమ్మ తల్లి ఆశీస్సులు తీసుకోవాలని కోరారు... ఆ తల్లి ఆశీస్సులతో ఉన్నంత విద్యలు చదువుకొని అతి చిన్న వయసులోనే ఆర్టిఐ కమిషనర్ గా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సేవలు అందించానన్నారు.. వారితో పాటుగా తండావాసులు పాల్గొన్నారు... గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ సురేష్ నాయక్ పేరుని ముఖ్య గళాకారులు వీరు బొగ్గ డోలు కళాకారులు కృష్ణ ప్రసాద్ శీను బంజారా కళాకారులు కోమా బాయ్ గేయ కళాకారులు శంకర్ టీం వెంకన్న టీం ఇలా మొదలైన కళాబృందాలు ప్రదర్శించడం జరిగింది..ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్రెడ్డి, పట్టణ అధ్యక్షులు షేక్. తాజుద్దీన్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవినాయక్, పురుషోత్తం రెడ్డి,పాశం నరేష్ రెడ్డి,మచ్చ వెంకట నరసయ్య, నల్లు శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంపిటీసీ గంధసిరి అంబరిష,అఫ్జల్,కాంగ్రెస్ నాయకులు వీసారపు శ్రీపాల్రెడ్డి, అజీజ్ పాషా,గండి వీరభద్రం, , గండి బుచ్చిబాబు,భరత్ కుమార్,కోట వెంకటరెడ్డి, కొండం దశరథం, కారంపుడి ఉపేందర్,దేవరశెట్టి లక్ష్మి నారాయణ,కుడితి నర్సింహారెడ్డి, బుర్ర నవీన్ యాదవ్,జరుపుల విజయ్,సర్వర్,ముదిరెడ్డి నరేష్ రెడ్డి, వాంకుడోత్ రవినాయక్,జాటోత్ సురేష్,బల్లెం రవి,పాపనా యక్, గంధసిరి భిక్షపతి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ధరణి కంటే అత్యంత ఉత్తమ మైన పోర్టల్ భూ భారతి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

సాక్ష్యం(పాపన్నపేట ఏప్రిల్ 21):

సోమ వారం పాపన్న పేట మండలం మల్లంపేట గ్రామంలో రైతు వేదికలో



భూభారతి చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్, సతీష్ సంబంధిత ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు ముందుగా భూభారతి చట్టం లోని ప్రభుత్వ మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళా ప్రదర్శనలు ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి.. చారిత్రాత్మక చట్టంలిఅని నూతన భూ భారతి చట్టంతో భూమికి భూధార్ కార్డు జారీచేయ నున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.భూ సమస్య లను పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందిస్తుందని తెలిపారు సాధాబైనామ దరఖాస్తు లను పరిష్కరించడానికి భూ భారతి ద్వారా మంచి అవకాశం వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో గ్రామ పరిపాలన అధికారి వస్తారని , భూ భారతి చట్టం ద్వారా అప్పీల్ వ్యవస్థ ఏర్పడిందని.. ఇలా రెవెన్యూ వ్యవస్థ ను ప్రభుత్వం మరింత పటిష్టం చేస్తోందన్నారు అవగాహన సదస్సు లో రైతులు తెలియజేసే సలహాలు, సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవలన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్, రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు

# భూ భారతి చట్టం శాశ్వత పరిష్కారం.. ఆధార్ లా భూధార్

**గ్రామస్థాయిలో గ్రామ రికార్డులు నిర్వహణ : జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**

కోదాడ ఏప్రిల్ 21 (సాక్ష్యం)

భూ భారతి చట్టం 2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం





లభిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఆర్.ఎస్.వి ఫంక్షన్ హాల్, అనంతగిరి మండలంలోని శాంతినగర్ ఎస్.డబ్ల్యూ.సి గోదాం నందు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు... తెలంగాణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజు జై భారతి చట్టం అమలులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. జిల్లాస్థాయిలో రెవెన్యూ సిబ్బందికి అవగాహన కల్పించడం, మండల స్థాయిలో ప్రజలకు చట్టంపై అవగాహన తెచ్చేందుకు 23 మండలాల్లో ప్రజలకు సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భూ భారతి చట్టం ద్వారా 13(బి) లకు పాస్ బుక్ నందు అలాగే 2020 అక్టోబర్ లో 2014 జూన్ 2 కి ముందు సాదా కాగితం, స్టాంప్ పేపర్ పై కొనుగోలు చేసి 12 సంవత్సరాలు సాగు చేస్తున్న వారు దరఖాస్తు చేసుకున్న సాదాబై నామ దరఖాస్తులు పరిశీలించి వాటిని పట్టాదారు పాసుబుక్ నందు అప్డేట్ చేస్తామని,ఈ అవకాశం ధరణిలో లేదు అని తెలిపారు. గతంలో కుటుంబంలో కొంతమంది మాత్రమే భూమిని పట్టా మార్పిడి చేసుకునేవారని భూభారతి చట్టం అమలులో భాగంగా వారసత్వం/పౌతి అమలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులందరికీ గ్రామ పంచాయతీలలో నోటీసులు ఇచ్చి వారం గడువు ఇస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చు అని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డులు నిర్వహణలో భాగంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న ప్రతి గ్రామంలో సదస్సులు నిర్వహించి ప్రతి రైతుకి 1(బి) అందజేస్తామని ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు విస్తీర్ణంలో మార్పులు మిస్సింగ్ సర్వే నెంబర్ సవరణలు లాంటి ప్రతి సమస్యకి మీసేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూభారతి పోర్టల్ రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, తహసీల్దారులు వాజిద్ అలీ, హిమబిందు, ఎంపీడీవో రామచంద్రరావు, అనంతగిరి స్పెషల్ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోదీ చేతిలో నేడు ముస్లింలు..? రేపు ఇంకెవరు..?

## " ఎర్రగొండపాలెం " లో బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల భారీ ర్యాలీ..? నిరసన నినాదాలతో దద్దరిల్లిన ఎర్రగొండపాలెం జాతీయ రహదారి..?

**బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలకు మద్దతు తెలిపిన ఏకైక పార్టీ సి.పి.ఐ. మాత్రమే..?**

**మద్దతు ర్యాలీలో కనిపించని సి.పి.ఎం.,వైసిపి,కాంగ్రెస్,టిడిపి,జనసేన,ప్రజా సంఘాలు..!**

**హక్కులను కాలరాస్తున్న మోదీ రాజీనామా చేయాలి : ముస్లింల డిమాండ్**

**మోదీ నీ కులమేంటీ..?ఎప్పుడు బీసీల్లో చేర్చారు..?**

**మోదీ 2000 వ సంవత్సరంలో ఏం జరిగిందో మరిచవా..?**

**మోదీ తెలి కులానికి చెందిన(ముస్లిం)వ్యక్తిన్ని కాదని చెప్పమనండి..?**

**ర్యాలీకి మద్దతు తెలిపిన " ఫోరం ఫర్ బెటర్ ఎర్రగొండపాలెం అసెంబ్లీ కన్వీనర్ "**

ప్రకాశంజిల్లా బ్యూరో ఇంచార్జీ, సాక్ష్యం:

సోమవారం నాడు ఎర్రగొండపాలెంలో ముస్లింలు శాంతియుత భారీ ర్యాలీ నిర్వహించారు.పట్టణంలోని అన్ని మసీదు నుంచి సుమారుగా 4 వేలమందితో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీతో ఎర్రగొండపాలెం పట్టణంలోని జాతీయ రహదారులు ముస్లింల నినాదాలతో హోరెత్తాయి. ఈ సందర్భంగా ర్యాలీలో కొందరు ముస్లిములు ఈ క్రింది విధంగా గుసగుసలాడుకోవడం గమనార్హం.నరేంద్ర మోదీ తెలి కులానికి చెందిన వ్యక్తి.ఆ కులంలో చాలా ఉపకులాలు ఉన్నాయి.అందులో ఒకటైన మోధ్-ఘాంచి కులానికి చెందినవారు.ఎడిబుల్ ఆయిల్ సహా ఇతర వాణిజ్య వ్యాపారాలు చేసే వాళ్లు.ఓబీసీ జాబితాలో 23వ ఎంట్రీలో "ఘాంచి (ముస్లిం),తెలి,మోధ్ ఘాంచి,తేలి-సాహు, తెలి-రాథోడ్,తెలి-రాథోర్ కులాలను చేరారు. ఇందులో ముస్లిం ఘాంచి కులాన్ని 1999లోనే %దీజ% జాబితాలో చేర్చారు.2000 ఏప్రిల్ 4న "తేలి", "మోధ్ ఘాంచి", "తేలి సాహు", "తెలి రాథోడ్" "తెలి రాథోర్" కులాలను %దీజ%ల జాబితాలో చేర్చారు.తెలి కులస్థులు గుజరాత్‌లోనే కాకుండా




దేశవ్యాప్తంగా ఉన్నారు.కొందరు పేరు వెనుకాల గుప్తా అని పేరు పెట్టుకుంటారు.మరికొందరు మోదీ అని తగిలించుకుంటారు. దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీల జాబితాలో ఎక్కడా మోదీ అనే పేరుతో కులం లేదు. ఇది నిర్దిష్ట సమాజాన్ని లేదా కులాన్ని మాత్రం సూచించదు.మోడీ ఇంటిపేరును హిందువులే కాకుండా ముస్లింలు,పార్సీలు కూడా యూజ్ చేస్తారు. ఇతర కులాల్లో ఉన్న వారు కూడా మోదీ పేరు పెట్టుకుంటారు.గతేడాది ఈ మోదీ పేరు పై రాహుల్ గాంధీ చేసిన కామెంట్స్ భారతదేశ వ్యాప్తంగా భారీ స్థాయిలో దుమారం లేచిన పరిస్థితి గమనించిన్న విషయాన్ని ముస్లింలు ఇంకా మర్చిపోలేదు అంటూ చేపట్టిన శాంతియుత ర్యాలీని విజయవంతంగా ముగించారు.ఈ కార్యక్రమానికి కేవలం సిపిఐ నేతలు టి సి హెచ్ చెన్నయ్య,కె.వి కృష్ణ గౌడ్ లు,మరియు ఫోరం ఫర్ బెటర్ ఎర్రగొండపాలెం అసెంబ్లీ కన్వీనర్ కంచర్ల నాగేశ్వరరావు గౌడ్ లు తప్ప మిగిలిన ప్రతిపక్ష పార్టీలైన సిపిఎం,వైసిపి,టిడిపి,కాంగ్రెస్, జనసేన,బి.ఎస్.పి,బీసీవై,వివిధ ప్రజా సంఘాల ఉద్యమ నేతలెవరు ముస్లింలు చేపట్టిన శాంతియుత ర్యాలీకి మద్దతు ప్రకటించకపోవడం గమనార్హం.ఏది ఏమైనప్పటికీ వక్ఫ్‌బోర్డు చట్టం సవరణకు వ్యతిరేకంగాహనిర్వహించిన శాంతియుత ర్యాలీ విజయవంతంగా చేపట్టడంలో ముస్లింల ఐక్యత బలం గొప్పదనం మరొకసారి నేటి సమాజాన్నికీ తెలిసింది.

# నూతన ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**మంత్రి దామోదర్ రాజానర్సింహ కృషి ఫలితమె మారుమూల గ్రామాలలో ఆరోగ్య కేంద్రాలు**

**కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్, టేక్మాల్ 21,( సాక్ష్యం న్యూస్ ):

టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లుపేట గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం



ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కృషి ఫలితంగా... ప్రజల చెంతకు వైద్యం తీసుకురావాలన్న దృక్పథంతో ప్రభుత్వం పట్టణ, మండల కేంద్రాల్లో కాకుండా మారుమూల గ్రామాల్లో సైతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని కలెక్టర్ అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రంలో కలియతిరిగి వైద్య సేవలు ,అక్కడున్న వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వైద్య.. విద్య పరంగా మెదక్ జిల్లాను తెలంగాణ లోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సలహాలు, సూచనలు, మార్గదర్శికంగా పనిచేస్తున్నాయని తద్వారా వైద్య సేవలు విస్తృతపరిచి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ అన్నారు.ఆందోల్ నియోజకవర్గం లోని అల్లాదుర్గ్, రేగోడు,మండలాలు బాగా వెనుకబడిన ప్రాంతాలుగా ఉంటాయని నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలు నివసిస్తున్నారని గతం లో వైద్య సేవలు పొందడానికి సుదూర ప్రాంతాలకు వెళ్లి ప్రజలు ఇబ్బంది పడే వారిని ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిందని 20వేల జనాభా ఉన్నా ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసుకోవడం ప్రజలకు వైద్య సేవలు ఎంతో మెరుగుపడతాయి అన్నారు.

సబ్ సెంటర్ ను అప్ గ్రేడ్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు ప్రస్తుతం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనిచేస్తుందని రాబోవు రోజుల్లో 24 గంటలు పనిచేసే ఆరోగ్య కేంద్రం వస్తుందన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటైన మొదటి రోజే పూర్తిస్థాయిలో సిబ్బంది నియమించడం మౌలిక వసతులు కల్పించడం పట్ల జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీరామ్ సేవలను కలెక్టర్ ఈ సందర్భంగా కొనియాడారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రాన్ని విజయవంతంగా ముందుకు నడిపించడానికి బాధ్యత తీసుకోవాలని జిల్లా వైద్య అధికారిని, మెడికల్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. మెదక్ జిల్లాకు వైద్య ఆరోగ్యశాఖ పరంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని రాష్ట్రం మొత్తంలో మన జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, గణనీయమైన వైద్య సేవలు, వైద్య సిబ్బంది సమయపాలనలో ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మొత్తం రాష్ట్రంలోనే సంచలన సృష్టించే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రూపుదిద్దుకోవడానికి వైద్య శాఖ మాత్యులు కృషి ఎంతో ఉన్నదని కలెక్టర్ కొనియాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ, వైద్యాధికారులు సిబ్బంది బయటకు వెళ్ళినప్పుడు మూమెంట్ రిజిస్టర్ ద్వారా తెలియపరిచేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖలో సమూలమైన మార్పులు మెదక్ జిల్లా నుంచి ప్రారంభం కావడం దీనికి ప్రత్యేకంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగాన్ని మార్గదర్శికంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సూచనలు సలహాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీంద్ర నాయక్ ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు సృజన, అనిలా, హరి ప్రసాద్, వైద్యాధికారిని హర్షిత,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాక్ష్యం



## భర్తను హత్య చేసిన భార్య...

సాక్ష్యం (పాపన్నపేట ఏప్రిల్ 21)

ప్రతి రోజూ మద్యం సేవించి వస్తున్నాడని తన భర్తను భార్య హత్య చేసిన సంఘటన మండల పరిధిలోని నామాపూర్ లో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు వివరాలు...గ్రామానికి చెందిన గొల్ల జోగయ్య (51) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసగా మారాడు.ప్రతి రోజూ మద్యం తాగి ఇంటికి రావడంతో



ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి.విసుగు చెందిన భార్య నాగమ్మ ఆదివారం మధ్యాహ్నం సమయంలో ఇంట్లో చిన్న కూతురుతో కలిసి జోగయ్య మెడకు చీరతో ఉరి బిగించి హత్య చేసింది.కూతురు అతని కాళ్ళు పట్టుకోగా నాగమ్మ గొంతుకు ఉరి బిగించింది.సాయంత్రం సమయంలో పొరుగున ఉన్నవారు జోగయ్య ఇంటికి వెళ్ళారు.ఇంట్లో చలనం లేకుండా జోగయ్య పడి ఉండటాన్ని గమనించి చికిత్స కోసం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.అక్కడే మార్చరీలో శవాన్ని భద్రపరిచారు.సోమవారం బంధువులకు విషయం తెలువడంతో వారు అక్కడికి చేరుకొని పరీక్షించగా జోగయ్య మెడకు కమిలిన గాయం కనిపించింది.అనుమానం వచ్చి భార్య నాగమ్మను నిలదీయడంతో అసలు విషయం బయటపడింది.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.మృతుడి సోదరి లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య...

సాక్ష్యం (పాపన్నపేట ఏప్రిల్ 21)

ఆర్థిక ఇబ్బందులతో మద్యానికి బానిసగా మారి పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బాచారం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన ప్రకారం



వివరాలు...గ్రామానికి చెందిన రావుగారి ఆంజనేయులు(40) గత కొన్నేళ్లుగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.గత కొన్నేళ్ల కిందట ఇంద్రేశంలో రేకుల ఇళ్లు నిర్మించుకున్నాడు.ఇంటి నిర్మాణం కోసం కొంత అప్పు అయింది.ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడంతో మద్యానికి బానిసగా మారాడు.ఈ నెల 19న గ్రామంలో బంధువుల ఫంక్షన్ లో పాల్గొనేందుకు గ్రామానికి వచ్చాడు.అదే రోజు సాయంత్రం గ్రామ శివారులోనీ చేను వద్ద పురుగు మందు సేవించాడు.అటుగా వెళ్లిన వారు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.మృతుడికి భార్యతో పాటు కూతురు, ఇద్దరు కుమారులు, ఉన్నారు.భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు

### దామోదర్ రాజనర్సింహ చేసిన కృషి ఫలితమే

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 21 ఏప్రిల్:

మారుమూల మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడానికి కారణమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం టేక్మాల్ మండలం ఎల్లుపేట గ్రామంలోనూతనంగా ఏర్పాటైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రంలో కలియతిరిగి వైద్య సేవలు , వసతులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య పరంగా



విద్యాపరంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సలహాలు సూచనలు మార్గదర్శికంగా పనిచేస్తున్నాయని తద్వారా వైద్య సేవలు విస్తృతం పరిచి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు ఆందోల్ కాన్స్టెన్సీ అల్లాదుర్గ్ రేగోడు చాలా వెనుకబడిన ప్రాంతాలుగా ఉంటాయని నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలు నివసిస్తున్నారని ఇంతకుముందు వైద్య సేవలు పొందడానికి సదూర ప్రాంతాలకు వెళ్లి ప్రజలు ఇబ్బంది పడే వారిని ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిందని 20వేల జనాభా ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసుకోవడం ప్రజలకు వైద్య సేవలు ఎంతో మెరుగుపడతాయి అన్నారు. సబ్ సెంటర్ ను అప్ గ్రేడ్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు ప్రస్తుతం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనిచేస్తుందని రాబోవు రోజుల్లో 24 గంటలు పనిచేసే ఆరోగ్య కేంద్రం వస్తుందన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటైన మొదటి రోజే పూర్తిస్థాయిలో సిబ్బంది నియమించడం మౌలిక వసతులు కల్పించడం పట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ సేవలను కలెక్టర్ కొనియాడారు. ఆరోగ్య కేంద్రాన్ని సక్సెస్ గా రన్ చేయడానికి బాధ్యతగా తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, మెడికల్ సిబ్బందిని ఆదేశించారు. మన జిల్లాకు వైద్య ఆరోగ్యశాఖ పరంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని రాష్ట్రం మొత్తంలో మన జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, గణనీయమైన వైద్య సేవలు, వైద్య సిబ్బంది సమయపాలనలో ఆదర్శంగా నిలుస్తారన్నారు. మొత్తం రాష్ట్రంలోనే సంచలన సృష్టించే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రూపుదిద్దుకోవడానికి వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు కృషి ఎంతో ఉన్నదని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ, వైద్యాధికారులు సిబ్బంది బయటకు వెళ్ళినప్పుడు మూమెంట్ రిజిస్టర్ ద్వారా తెలియపరిచేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖలో సమూలమైన మార్పులు మన జిల్లా నుంచి ప్రారంభం కావడం దీనికి ప్రత్యేకంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగాన్ని మార్గదర్శికంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సూచనలు సలహాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని కలెక్టర్ చెప్పారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీంద్ర నాయక్ ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు సృజన, అనిలా, హరి ప్రసాద్, వైద్యాధికారిని హర్షిత,సంబంధిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రైతుల భూ సమస్యలను తీర్చే చట్టమే భూ భారతి చట్టం: కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 21 ఏప్రిల్ :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి- 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు గ్రంధాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, ఆర్డీఓ మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ సింధుజ, ఎంపీడీవో ఆనంద్, ఏ డి ఏ పద్మ సంబంధిత అధికారులు రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా భూ భారతి చట్టంపై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి సందేశం, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారి సందేశం, రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు సందేశం రైతులకు వినిపించారు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భూభారతి చట్టంపై కళా ప్రదర్శనలు రైతులను ఆకట్టుకున్నాయి భూ భారతి చట్టం అవగాహన సదస్సులో కలెక్టర్



మాట్లాడుతూ భూ భారతి ద్వారా సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందని, జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.ప్రతి మనిషికి ఆధార్ లాగే భూదార్ కార్డు ను ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వనున్నమన్నారు.గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు.సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనిని పరిష్కరించనున్నామని ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు.

క్షేత్రస్థాయిలో పరిశీలించి భూమిపై ఉన్న వారికె పట్టాలు ఇవ్వాలని, సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని ,భూభారతి పై విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని చెప్పారు మోఖ మీద ఉన్న వారి పేరును భూ భారతి ద్వారా ఎక్కించే బాధ్యత రెవెన్యూ శాఖదేనిని, భూభారతి ద్వారా తహసిల్దార్ ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.

ఈ భూభారతి చట్టంపై గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి తీసుకువచ్చిందని, దీంతోపాటు, పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వ అమలు చేస్తున్నదని ,వీటన్నిటిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కి పదవి విరమణ తప్పదు

### ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద్ గౌడ్

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 21 ఏప్రిల్

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు పదవి విరమణ తప్పవని, ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద గౌడ్ అన్నారు చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్లో జరిగిన చిన్న శంకరంపేట మండలం మడూర్ ప్రధానోపాధ్యాయులు గోపాల్ పదవి విరమణ కార్య క్రమానికి ఆయన హాజరయ్యారు, మండల కేంద్రంలోనీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు, వివిధ సంఘాల ఉపాధ్యాయులు పదవీ విరమణ పొందిన గోపాల్ దంపతులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు, స్థానికతహసిల్దార్ మన్నన్, ఎంపీడీవో దామోదర్, లు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు, పదవి విరమణ తప్పవని, అన్ని ఉద్యోగాల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని వారన్నారు, ఎంతటి గొప్ప వ్యక్తి అయినా ఒక ఉపాధ్యాయుని కింద విద్యను అభ్యసించిన వ్యక్తి ఉంటారని ఉపాధ్యాయుడు లేకపోతే ఎవరు కూడా ఉన్నత స్థాయిలో ఉండలేరని వారు తెలిపారు, ఉపాధ్యాయుడు కొవ్వొత్తిలా కరిగిపోతూ ఇతరులకు వెలుగునిస్తున్నటువంటి మహా గొప్ప వ్యక్తి అని వారు కొనియాడారు,ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పదవి విరమణ సమయాన్ని మూడు సంవత్సరాలు పొడిగించడం జరిగిందని , ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర నిధులు లేక పదవీ విరమణ తర్వాత వచ్చే పెన్షన్లు తప్ప పదవీ విరమణ పొందిన ఉద్యోగస్తులకు వచ్చే ఇతర డబ్బులు మాత్రం రావడం లేదని ఆయన అన్నారు,

ఉపాధ్యాయ ఉద్యోగుల సంఘాలు కోరి తెచ్చుకున్న ప్రభుత్వం ఉపాధ్యాయలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిల గురించి ఉద్యమ కార్యచరణకు




సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు,టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంఈఓ లు బుచ్చియా నాయక్, యాదగిరి, ప్రతాప్ రెడ్డి, పుష్ప వేణి, ఎస్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శివప్రసాద్, ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య, టిపిటీఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు సంగయ్య, ఎస్ టి యు మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ,

## పోషకరమైన ఆహారాన్ని అందిచడమే లక్ష్యం

### మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గుగులోతు రవి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 సాక్ష్యం న్యూస్:

పోషణ్ పఖ్వాడా 2025 ఏప్రిల్ 8 నుండి బా ఏప్రిల్ 22 వరకు నిర్వహించబడుతోంది.అందులో భాగంగా ఈ రోజు మరిపెడ



మున్సిపాలిటీ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మరిపెడ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గుగులోతు రవి హాజరయ్యారు. డాక్టర్ రవి మాట్లాడుతూ సాంకేతికత మరియు సంప్రదాయాల సమ్మేళనంతో పిల్లలు , మహిళల్లో ఆరోగ్యకరమైన మరియు పోషకమైన ఆహారాన్ని ప్రోత్సహించడం పోషణ్ అభియాన్ లక్ష్యం. పిల్లల అభివృద్ధికి కీలకమైన కాలం కాబట్టి, పోషన్ పఖ్వాడా 2025 పిల్లల జీవితంలోని మొదటి 1,000 రోజులపై దృష్టి పెడుతుంది. సాంకేతిక పరిజ్ఞానం వినియోగం - పోషన్ ట్రాకర్ అంగన్‌వాడీ కేంద్రాలలో పోషకాహార సేవలను నిజ-సమయ పర్యవేక్షణకు వీలు కల్పిస్తుంది. మెరుగైన యాక్సెస్ కోసం లబ్ధిదారులు ఇప్పుడు పోషన్ ట్రాకర్ వెబ్ యాప్ ద్వారా స్వీయ-నమోదు చేసుకోవచ్చు. కమ్యూనిటీ-బేస్డ్ మేనేజ్‌మెంట్ ఆఫ్ అక్యూట్ మాల్‌న్యూట్రిషన్ (సి . ఎం. ఏ. ఎం.) ప్రోటోకాల్ పోషకాహార లోపాన్ని ముందస్తుగా గుర్తించడంలో మరియు కమ్యూనిటీ-బేస్డ్ మేనేజ్‌మెంట్‌లో సహాయపడుతుంది. పోషన్ పఖ్వాడా ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలను ప్రోత్సహించడం ద్వారా బాల్య ఊబకాయంపై కూడా దృష్టి సారిస్తుందన్నారు. ప్రతి బిడ్డ ఆరోగ్యకరమైన ప్రారంభానికి అర్హులు, ప్రతి తల్లి సరైన పోషకాహారానికి అర్హులు, మరియు ప్రతి కుటుంబం పోషకాహారాన్ని పొందటానికి అర్హులు. అయినప్పటికీ, భారతదేశంలో లక్షలాది మందికి, పోషకాహార లోపం నిశ్శబ్ద సంక్షోభంగానే ఉంది - ఇది వ్యక్తులను మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తును కూడా ప్రభావితం చేస్తుంది. పరివర్తన చర్య యొక్క అవసరాన్ని గుర్తించి, ప్రభుత్వం మార్చి 8, 2018న పోషణ్ అభియాన్‌ను ప్రారంభించింది - సమగ్ర విధానం ద్వారా మహిళలు మరియు పిల్లలకు పోషకాహార ఫలితాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్న ఒక ప్రధాన కార్యక్రమం. దాని కీలక కార్యక్రమాలలో ఒకటైన పోషణ్ పఖ్వాడా , పోషకాహార లోపాన్ని పరిష్కరించడంలో అవగాహన పెంచడానికి మరియు సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ఒక శక్తివంతమైన వేదికగా ఉద్భవించింది. ప్రసూతి పూర్వ సంరక్షణ, సరైన పోషకాహారం మరియు క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలకు ప్రాధాన్యత ఇవ్వలన్నారు ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతిజ్ఞ చేయండి - ఆరోగ్యంగా తినండి, చురుకుగా ఉండండి మరియు అవగాహన పెంచుకోండి.

సమతుల్య మరియు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. రోజూ 8 గ్లాసుల నీరు త్రాగాలి. పోషన్ ట్రాకర్ యాప్‌లో రిజిస్టర్ చేసుకోండి. మొదటి 1,000 రోజులు పుట్టిన పిల్లలకు చాలా ముఖ్యమైంది తన బిడ్డకు జీవితంలో ఉత్తమ ప్రారంభాన్ని ఇవ్వడానికి కొత్తగా ఎదురుచూస్తున్న, ఆత్రుతగా ఉన్న తల్లిని ఊహించుకోండి. ఆమె తినే ఆహారం, ఆమెకు లభించే ఆరోగ్య సంరక్షణ మరియు ఈ కీలకమైన తొలి నెలల్లో ఆమెకు లభించే మార్గదర్శకత్వం ఆమె బిడ్డ శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా వారి మానసిక మరియు భావోద్వేగ ఆరోగ్యాన్ని కూడా రూపొందిస్తాయి. గర్భం దాల్చినప్పటి నుండి పిల్లల రెండవ పుట్టినరోజు



వరకు మొదటి 1,000 రోజులు శారీరక పెరుగుదల మరియు మెదడు అభివృద్ధికి అత్యంత కీలకమైనవి. ఈ సమయంలో, శిశువు శరీరం మరియు మనస్సు అద్భుతమైన వేగంతో పెరుగుతాయి, వారి భవిష్యత్ అభ్యాసం, రోగనిరోధక శక్తి మరియు మొత్తం ఆరోగ్యానికి పునాది వేస్తాయి. ఈ సమయంలో మంచి పోషకాహారం, ప్రేమ, సంరక్షణ మరియు ప్రారంభ అభ్యాస అనుభవాలు వారు ఆరోగ్యకరమైన, తెలివైన మరియు సంతోషకరమైన వ్యక్తిగా ఎదగడానికి సహాయపడతాయి. అందువల్ల, పోషణ్ అభియాన్ జీవితంలోని మొదటి 1000 రోజులపై ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుంది, ఇది వాస్తవానికి ఏ బిడ్డకైనా మాయాజాలం. ఈ సంవత్సరం ఇతివృత్తాల ద్వారా, పోషణ్ పఖ్వాడా 2025 తల్లుల పోషకాహారం యొక్క ప్రాముఖ్యత, సరైన తల్లిపాలు ఇచ్చే పద్ధతులు మరియు బాల్యంలోని ఎదుగుదల మరియు రక్తహీనతను నివారించడంలో సమతుల్య ఆహారం యొక్క పాత్ర గురించి కుటుంబాలకు అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. సాంప్రదాయ పోషక ఆహారాలను ప్రోత్సహించడం, ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో, స్థానిక ఆహారాలు మెరుగైన ఆరోగ్యానికి కీలకం. ప్రతి బిడ్డ పెరుగుదల, ప్రతి తల్లి ఆరోగ్యం , అంగన్‌వాడీ కేంద్రంలో వడ్డించే ప్రతి భోజనాన్ని రియల్ టైమ్‌లో ట్రాక్ చేయగలిగితే పోషకాహార లోపాన్ని సవరించవచ్చు.అదేవిదంగా పిల్లలకు అన్న ప్రసన్న, అక్షర అభ్యసాలు, గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్, గర్భిణీ స్త్రీ లకు శ్రీమంతాలు చేయడం జరిగింది. పోషణ స్టాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సూపెర్వైసోర్ రాజ్యలక్ష్మి, మరిపెడ సెక్టార్ అంగన్వాడీ టీచర్స్, ఏ.ఎన్.ఎం. నర్సబాయి, ఆశాలు, ప్రీ స్కూల్ పిల్లలు పేరెంట్స్ పాల్గొన్నారు

## శక్తి యాప్‌తో మహిళలకు మరింత భద్రత..

విజయవాడ,ఏప్రిల్21(సాక్ష్యం): మహిళా భద్రతను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో 'శక్తి' యాప్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని 1930 టోల్ ఫ్రీతో సైబర్‌నేరాలకు అడ్డుకట్ట వేసి నేరాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. మహిళల భద్రత కొరకు రూపొందించిన శక్తి యాప్, సైబర్ నేరాల నివారణకు అందుబాటులోకి తీసుకువచ్చిన 1930 టోల్ ఫ్రీ నెంబర్ అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మహిళల రక్షణ ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ శక్తి యాప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. శక్తి యాప్ సహాయంతో మహిళలు అత్యవసర పరిస్థితుల్లో ఒక్క క్లిక్‌తో పోలీస్‌ల సహాయం కోరవచ్చునని మహిళల జోలికొచ్చే వారికి తగిన బుద్ధి చెపేందుకు శక్తి యాప్ ఆయుధంగా ఉపయోగపడుతుందన్నారు. ఏపీ పోలీస్ డిపార్ట్‌మెంట్ దీనికి భద్రతాపరమైన ఫీచర్లను జోడించి రూపొందించిన శక్తి యాప్ మహిళలకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ యాప్ లో వన్ టచ్ బటన్ క్లిక్ చేస్తే పోలీసులు వెంటనే అప్రమత్తమై సంబంధిత ప్రదేశాన్ని గుర్తించి అక్కడికి చేరుకుంటారన్నారు. దీనిలో లైవ్ ట్రాకింగ్ అండ్ ఎవిడెన్స్ షేరింగ్ కాలర్ లొకేషన్ ద్వారా ఆడియో, వీడియో కంట్రోల్ రూమ్ కు పంపబడుతుంది. తద్వారా పోలీసు అధికారులు తక్షణమే స్పందిస్తారన్నారు. యాప్‌లో ఫిర్యాదుల నమోదు, తప్పిపోయిన పిల్లల గురించి రిపోర్ట్ చేయడం, అక్రమ కార్యకలాపాల గురించి రిపోర్టు చేయడం, పోలీసు అధికారుల వివరాలు, వారి మొబైల్ నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్, భద్రతతో కూడి ప్రయాణం, అత్యవసర కాంట్రాక్ట్ నంబర్స్ వంటి అత్యాధునిక ఫీచర్స్‌ను ఈ యాప్‌లో పొందుపరచడం జరిగిందన్నారు. శక్తి యాప్‌ను మొబైల్ ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసుకునేలా మహిళలను చైతన్యవంతులు చేయాలని సూచించారు. సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.

సైబర్ నేరగాళ్లు అనేక ఆశ చూపి డబ్బులు కోసం వల వేస్తారన్నారు. డిజిటలైజేషన్ యుగంలో ఆన్లైన్ బ్యాంకింగ్ అవసరాలతో పాటు సైబర్ మోసాల ముప్పు కూడా పెరిగింది అన్నారు. సైబర్ మోసానికి గురైనట్లు భావిస్తే 1930 నెంబర్ కు వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరు బ్యాంక్ ఖాతాలో నుంచి అయినా డిజిటల్ వాలెట్లు క్రెడిట్ డెబిట్ కార్డుల ద్వారా మోసపూరితంగా నగదు బదిలీనట్లు తెలిస్తే హెల్ప్ లైన్ కు ఫిర్యాదు చేయాలన్నారు. అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్లో మాట్లాడి, ఏదైనా స్కీం గురించి వివరాలు అడిగిన వెంటనే మోసపోకుండా సైబర్ నేరగాళ్ల పన్నాగంగా గుర్తించి తక్షణమే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేసేలా ప్రజలలో అవగాహన కల్పించాలని కలెక్టర్ డా. జి లక్ష్మీశ సూచించారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో డిఆర్‌వో యం. లక్ష్మీ నరసింహం, డిఆర్‌డిఏ పిడి ఎఎన్‌వి నాంచారరావు, సిసిఆర్‌బి సిఐ కెవి కృష్ణ కుమార్, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి జి. జ్యోతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పేదల గుడిసెలు కూల్చి రోడ్లు వేస్తారా

### ఎపి అధికారి తీరుపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ,ఏప్రిల్21(సాక్ష్యం): ఏపీ అధికారి హైకోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన పై సుప్రీంకోర్టు ఘాటైన వ్యాఖ్యలు చేసింది. 2013లో హైదరాబాదులో మురికి వాడలను కూల్చోద్దని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. 80 మంది పోలీసులను పెట్టి ఉత్తర్వులను ఉల్లంఘిస్తారా అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి ప్రశ్నించారు. హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి మురికివాడలను కూల్చారు నాటి తహసిల్దార్. దీంతో కోర్టు ధిక్కరణ కింద జైలు పాలయ్యారు ఆ అధికారి. విభజన సమయంలో ఈ ఘటన జరిగిందని, అధికారికి పిల్లలు ఉన్నారని వదిలివేయాలని అధికారి తరపు న్యాయవాది సుప్రీంకోర్టును అభ్యర్థించారు. కూలిన ఇళ్లలోని చిన్నారుల పరిస్థితి ఏమిటి అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఇల్లు కూల్చినందుకు భారీ ఎత్తున నష్టపరిహారం విధిస్తామని హెచ్చరించింది. హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడానికి ఎంత ధైర్యం ఉండాలి.. మా ఉత్తర్వులను ఉల్లంఘిస్తే అరెస్టు ఉత్తర్వులు ఇస్తాం.. ఆ అధికారి హైకోర్టు కంటే ఎక్కువనా అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ప్రస్తుతం ఆయన తాసిల్దార్ స్థానంలో లేరని ప్రోటోకాల్ డైరెక్టర్ గా ఉన్నారని పిటిషన్ తరపున న్యాయవాది వెల్లడించారు. అయితే మురికివాడలు కూల్చి విఐపిల కోసం రోడ్లు వేస్తారా అని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. ఇలాంటి వ్యవహార శైలి అంగీకరించమని స్పష్టం చేసింది. ఘాటైన వ్యాఖ్యల తర్వాత పిటీషనర్ వాదనను వినేందుకు జస్టిస్ బిఆర్ గవాయి ధర్మాసనం అంగీకరించింది.

## కూటమి చర్యలతో జగన్ కళ్లు తెరవాలి

### గతానికి ఇప్పటికీ తేడా తెలుసుకోవాలి
### బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు విమర్శలు

రాజమండ్రి,ఏప్రిల్21(సాక్ష్యం): కూటమి ప్రభుత్వంలో తీసుకుంటున్న ప్రతి చర్యతో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు జ్ఞానోదయం కలగాలని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు వ్యాఖ్యానించారు. పార్వతిపురం మన్యం జిల్లాలో అంబేద్కర్ జయంతి వారోత్సవాల్లో పాల్గొన్న ఆయన.. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. విశాఖలో మేయర్‌గా కుటమి అభ్యర్థి విజయం సాధించారు.. జగన్మోహన్ రెడ్డి దీనిపై మాట్లాడుతూ రాష్ట్రంలో గడ్డు పరిస్థితి ఏర్పడిందని విమర్శించడం దారుణం అన్నారు.. గతంలో స్థానిక ఎన్నికల్లో చాలా చోట్ల నామినేషన్ల పక్రియలోనే ఆగిపోయే విధంగా తప్పులు చూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ విధంగా స్థానిక ఎన్నికల్లో గెలిచిన వైసీపీ.. సాధారణ ఎన్నికల్లో ఘోర పరాజయం చెందిందన్నారు.. కూటమిలో ప్రతి చర్యక జగన్ కు జ్ఞానోదయం కలగాలని వ్యాఖ్యానించారు.. ఇక, విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల్లోకి తీసుకువచ్చి.. కేంద్ర ప్రభుత్వం 11,000 కోట్ల రూపాయల సహకారం అందించిందని అన్నారు. 45 సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్నటువంటి రైల్వే జోన్ ఏర్పాటును నరేంద్ర మోడీ పరిష్కరించడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు.. ఆంధ్ర రాష్ట్రానికి సహకరించమని మన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.. అనేక రకాల కార్యక్రమలతో రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు.. గ్రామాలకు వచ్చే పరిస్థితి వచ్చిందన్నారు.. మరోవైపు టీటీడీ గోశాల వివాదంపై మాట్లాడిన సోము వీర్రాజు.. గోశాలలో దాదాపుగా 3 వేల గోవులు ఉండే అవకాశం ఉంది.. ఈ సందర్భంలో గోవులు కొన్ని వయసు రీత్యా మరణించడానికి అవకాశం ఉందన్నారు.. ఇది సాధారణంగా జరిగే పక్రియ మాత్రమే.. కానీ, దీనిని వైసీపీ పరిశీలన చేయకుండా.. ఎక్కువగా దీని మీద యాగి చేస్తుందని మండిపడ్డారు.. ఇది వాస్తవానికి విరుద్ధం అని తెలుసుకోవాలని సూచించారు బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు..

## 45 ఇసుక ర్యాంపులకు అనుమతి

### మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి

రాజమండ్రి,ఏప్రిల్21(సాక్ష్యం): రాజమండ్రి జిల్లాలో 45 ఇసుక ర్యాంపులకు అనుమతి ఇస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గోదావరి వరదల నేపథ్యంలో నాలుగు నెలలు ఇసుక కొరత రాకుండా ఉండేలా ముందు జాగ్రత్త చర్యగా ఇసుక స్టాక్ పాయింట్లు- ఏర్పాటు-చేసుకోవాలన్నారు. ఇసుక స్టాక్ పాయింట్లు- ఈరోజు నుంచి ఏర్పాటు-చేస్తున్నాం.. ధాన్యం కొనుగోళ్లు జిల్లాలో భారీ ఎత్తున చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇక, ప్రతి రైతు ప్రభుత్వ నిర్ధారించిన రైస్ మిల్లులకే అమ్మాలని మంత్రి నిమ్మల తెలిపారు. అయితే, ధాన్యం కొన్న 48 గంటల్లోనే రైతుల అకౌంట్లోకి డబ్బులు జమ చేయాలని మంత్రి రామానాయుడు చెప్పుకొచ్చారు. రైతుల వద్ద ఉన్న ప్రతి ధాన్యం గింజ కొనే విధంగా చర్యలు తీసుకుంటు-న్నాం.. ధాన్యం కొనుగోలులో రైస్ మిల్లులు వెనకబడి ఉంటు-న్నారని అపవాదుపై చర్యలు తీసుకుంటాం.. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలోని ఇరిగేషన్ అస్తవ్యస్తమైంది.. మే నెలలో 10 కోట్ల 39 లక్షల రూపాయల వ్యయంతో గోదావరి ఆధునీకరణ పనులు చేపడుతామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

# శంకర్ విలాస్ బ్రిడ్జి ఆధునీకరణ

### స్థలాలు కోల్పోతున్న వారికి పరిహారం .. చెక్కులు అందచేసిన కేంద్రమంత్రి పెమ్మసాని

గుంటూరుఏప్రిల్21(సాక్ష్యం): గుంటూరు నగరంలో ట్రాఫిక్ సమస్య పెరిగిపోవడంతో శంకర్ విలాస్ బ్రిడ్జిని ఆధునీకరణ చేయబోతున్నామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. 1958లో కట్టిన శంకర్ విలాస్ బ్రిడ్జి శిథిలావస్థకు వచ్చిందని అన్నారు. నందివెలుగు బ్రిడ్జి అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం 2014లో మంజూరు చేసిందని గుర్తుచేశారు. సోమవారం శంకర్ విలాస్ పై వంతెన కోసం భవనాలు, స్థలాలు కోల్పోతున్న వారికి పరిహారం పంపిణీ చేశారు. గుంటూరు కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడారు. కేవలం 6 నెలల వ్యవధిలో శంకర్ విలాస్ బ్రిడ్జి అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచామని అన్నారు. బ్రిడ్జిపై కొంతమంది అపోహలు కలిగిస్తున్నారని చెప్పారు. ప్రజలు ఎవరూ అలాంటి అపోహలు నమ్మకుండా వాస్తవాలు ఆలోచించాలని అన్నారు. నష్టపోయిన యజమానులకు సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నష్ట పరిహారం అందిస్తుందని తెలిపారు. ముందుగా ఆర్యూబీ కట్టాలంటే మళ్లీ మొదటి నుంచి చేయాలని.. అప్పుడు ఆర్వోబి ఆగిపోతుందన్నారు. భవిష్యత్తులో ఆర్వోబీ కావాలంటే అప్పుడు ఉన్న పరిస్థితికి అనుగుణంగా నిర్మించుకోవచ్చని సూచించారు. బ్రిడ్జి పొడవు పెంచితే వ్యాపారాలు దెబ్బతింటాయని అన్నారు. కూటమి నాయకులు సొంత లాభం కోసం పని చేయడం లేదని.. ప్రజల అభివృద్ధి తమకు లక్ష్యమని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. శంకర్ విలాస్ పై వంతెన డిమాండ్ చాలా ఏళ్ల నుంచి ఉందని ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. ఎట్టకేలకు పై వంతెన నిర్మాణం సాకారం కానుందని అన్నారు. ఈ సమయంలో కొందరు అడ్డంకులు సృష్టించడం సరికాదని చెప్పారు. వ్యాపారులను రెచ్చగొట్టేందుకు కొందరు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి వారి విషయంలో ప్రజలు ఆలోచించాలని చెప్పారు. రెండేళ్ల లోపు పై వంతెన నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. ప్రజలకు ఉపయోగపడే వంతెనను అడ్డుకోవడం మంచిది కాదని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తెలిపారు. కోర్టుకు వెళ్లిన వారు కూడా వంతెన నిర్మాణం కోసం సహకరించాలని కోరారు. లక్షల మందికి ఉపయోగపడే పని జరుగుతున్నప్పుడు వ్యాపారులు సహకరించాలని అన్నారు. పెద్ద ప్రాజెక్టు వచ్చినప్పుడు చిన్న చిన్న ఇబ్బందులు తప్పవని అన్నారు. భవిష్యత్తులో జరిగే ప్రయోజనం దృష్ట్యా పై వంతెనకు సహకరించాలని కోరారు. వంతెన నిర్మాణానికి ముందే పరిహారం, టీ-డీఆర్ బాండ్లు ఇస్తున్నామని తెలిపారు. కోర్టు కేసులు ఉపసంహరించుకోవాలని వ్యాపారాలకు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు విజ్ఞప్తి చేశారు.



# గోదావరి పుష్కరాలకు పోలవరం సిద్ధం

### ఆరు నెలల ముందే పూర్తి చేసేలా ప్రణాళిక
### మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి

రాజమహేంద్రవరం,ఏప్రిల్21(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలవరం డెడ్‌లైన్ మారిపోయింది.. మరో ఆరు నెలల ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది.. గోదావరి పుష్కరాల నేపథ్యంలో 2027 జూన్ నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటు-న్నామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. అయితే, 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా ప్రకటించారని అన్నారు. రాజమండ్రిలో మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ నిన్నటికి 202 మీటర్లు పూర్తి అయ్యిందని ప్రకటించారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేస్తామని అన్నారు. 990 కోట్ల రూపాయలతో డయాఫ్రం వాల్ నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా ప్రకటించారు.. కానీ, గోదావరి పుష్కరాల నేపథ్యంలో 2027 జూన్ నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటు-న్నాం అని వెల్లడించారు నిమ్మల రామానాయుడు.. ఇక, డయాఫ్రమ్ వాల్ పై అవగాహన లేకుండా వైసీపీలో ఇరిగేషన్ మంత్రులు మాట్లాడారు.. ముఖ్యమంత్రిగా జగన్ ఏనాడు పోలవరం ప్రాజెక్టుపై ధ్యస పెట్టలేదని విమర్శించారు. 1200 కోట్లతో పోలవరం ఎడమ కాలువ పూర్తి చేస్తున్నాం.. ఈ వేసవిలో కాల్వల మరమ్మతుల కోసం 366 కోట్ల రూపాయలు కేటాయించామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు .. సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా, ఈ ఏడాది డిసెంబర్



చివరినాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామన్నారు. రాజమహేంద్రవరంలో మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడారు. జగన్ ఇరిగేషన్ శాఖలోనే రూ.18వేల కోట్ల బిల్లులను పెండింగ్‌లో పెట్టి వెళ్లారని, గత ప్రభుత్వం లష్కర్లకు ఏడాది జీతాలు బకాయిలు పెడితే.. కూటమి ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. అసలు ప్రాజెక్టులో డయాఫ్రమ్ వాల్ ఉందో లేదో కూడా వైకాపా నేతలకు తెలియదు. దానిపై వారికి అవగాహన కూడా లేదు. గతంలో చంద్రబాబు రూ.430 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తే జగన్ విధ్వంసం చేశాడు. రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టాం. రెండు కట్టర్లు, రెండు గ్రాబర్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగు తున్నాయి. ఏప్రిల్ 20 నాటికి 202 మీటర్లకుపైగా వాల్ నిర్మాణ పనులు పూర్తి చేశాం. ఏప్రిల్ 30 కల్లా మూడో కట్టర్ అందుబాటు-లోకి వస్తుంది. వర్షాకాలంలో సైతం పనులు జరిగేలా, ఎగువ కాపర్ డ్యామ్‌ను బలోపేతం చేయడానికి బట్రస్ డ్యామ్ మే నెలకల్లా పూర్తి చేస్తాం. డయాఫ్రమ్ వాల్ పూర్తయ్యే వరకు వేచి చూడకుండా.. సమాంతరంగా గ్యాప్-1 వద్ద ఈసీఆర్ఎఫ్ డ్యామ్ నిర్మాణాన్ని ఏప్రిల్‌లో మొదలుపెట్టాం. గ్యాప్-2 వద్ద ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనులు ఈ ఏడాది నవంబర్ 30లోగా మొదలుపెట్టేలా సీఎం చంద్రబాబు ప్రణాళికను అమలు చేస్తామని మంత్రి నిమ్మల తెలిపారు.

## అమెరికా ఉపాధ్యక్షుడి రాకపై వ్యతిరేకత

### రైతుసంఘం ఆధ్వర్యంలో నిరసనలు

ఏలూరు,ఏప్రిల్21(సాక్ష్యం): అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారతదేశ పర్యటన వేళ.. ఆయన పర్యటనకు వ్యతిరేకంగా రైతులు ఆందోళనలు నిర్వహించారు.. ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం వస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారతదేశ పర్యటనను వ్యతిరేకిస్తూ వాన్స్ గో బ్యాక్.. భారతదేశం అమ్మకానికి లేదు అనే నినాదంతో అఖిల భారత కిసాన్ సభ ఇచ్చిన దేశవ్యాప్త పిలుపు మేరకు.. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లిలో పాల కేంద్రం వద్ద రైతులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అమెరికా పాలు వద్దు.. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలతో వ్యవసాయ రంగాన్ని నాశనం చేయవద్దు అంటూ నినాదాలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలకు తలొగ్గి, వ్యవసాయ ఉ



త్పత్తులతో సహా అమెరికా ఉత్పత్తులకు సంబంధించిన సుంకాలు, సుంకంయేతర అడ్డంకులను తగ్గించే ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారన్నారని రైతులు మండి పడ్డారు.. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పాడి రైతులకు మరణ శాసనం కానున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సుంకాలు మరియు మార్కెట్ పరిమితులు తొలగిస్తే భారతదేశానికి అమెరికా పాడి ఉత్పత్తులు మన దేశానికి దిగుమతి అయ్యి పాడి రైతులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. అమెరికా నుండి చౌ-కై-న పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్ మొదలైన వాటిని భారతదేశంలోకి డంప్ చేయడానికి, మన మార్కెట్‌ను ముంచెత్తడానికి జరుగుతున్న వాణిజ్య చర్చలు మన వ్యవసాయరంగాన్ని దెబ్బతీయడమేనని విమర్శించారు. ఇది రైతులు కష్టపడి పండించిన పంటల ధరల పతనానికి దారి తీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాలు ట్రంప్ సుంకాలను దృఢంగా తిప్పికొట్టి తమ ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఏకతాటిపైకి వచ్చినప్పటికీ, మన కేంద్ర ప్రభుత్వం లొంగిపోయి అమెరికాకు ఊడిగం చేస్తోందన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మన దేశ పర్యటన బహుళజాతి కంపెనీలకు భారీ లాభాలు కట్టబెట్టి, మన దేశ రైతాంగ ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. మన దేశ రైతాంగానికి తీవ్రంగా నష్టం కలిగించే అమెరికాతో భారత్ ద్వైపాక్షిక స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకించాలని కోరారు రైతులు.

## మహిళల ఆరోగ్య సంరక్షనే ప్రభుత్వ లక్ష్యం..

### గర్భిణి స్త్రీలు, బాలింతలకు సంపూర్ణ పౌష్టికాహారం
### శాసనసభ్యులు గద్దె రామ్మోహన్.

విజయవాడ,ఏప్రిల్21(సాక్ష్యం):



గర్భిణి స్త్రీలు, బాలింతలకు పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిచ్చే అవకాశం ఉంటుందని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. 7వ పౌష్టికాహార పక్షోత్సవం (పోషణ్ పఖ్వాడా) సందర్భంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సామూహిక సీమంతాల కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు గర్భస్త దశ నుంచి రెండేళ్ల వరకు ఆరోగ్య విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గర్భం దాల్చిన నాటి నుండి 270 రోజులు, బిడ్డ పుట్టిన నాటి నుండి 730 రోజులు కలిపి 1000 రోజుల పాటు బిడ్డకు సంరక్షణ ఇవ్వాలన్నది పోషణ్ పఖ్వాడా పథక ఉద్దేశంమన్నారు. ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధపెట్టి లబ్ధిదారులు స్వయంగా తమంతట తామే పోషణ్ ట్రాకర్‌లో నమోదు చేసుకునేలా మహిళల్లో అవగాహన కల్పించాలన్నారు. మహిళ సంక్షేమం పై ప్రత్యేక శ్రద్ధ వహించే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1995 నుండే మహిళ శిశు సంక్షేమ శాఖ ద్వారా సమూహిక సీమంతాల కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికల ఆరోగ్యం పరి రక్షణకు అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనూరాధ మాట్లాడుతూ పౌష్టికాహారం లోపం పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంటుందన్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి అవసరమైన పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పాటు ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ పెట్టాలన్నారు. రక్త హీనత లేకుండా కూరగాయలు ఆకు కూరలు పండ్లు మాంసపుకృత్తులతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటుగా చేసుకోవాలన్నారు. పోషక విలువలు అధికంగా ఉన్న చిరుధాన్యాలను వినియోగించేలా మహిళలకు అవగాహన కల్పించాలని మహిళ శిశు సంక్షేమ అధికారులకు సూచించారు.



అనంతరం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 50 మంది గర్భిణీ స్త్రీలకు గద్దె రామ్మోహన్ దంపతులు స్వయంగా ఒక్కొక్కరికి 1000 రూపాయలు, నూతన వస్త్రాలు పసుపుకుంకుమలు అందజేసి సీమంతాలను నిర్వహించారు.

కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ శాఖ సిడిపివో జి. మంగమ్మ, పిడియాట్రిషన్ డా. రవితేజ హ్యాపి చైల్డ్ డవలెప్‌మెంట్ రిహాబిలిటేషన్ సెంటర్ పిన్సిపాల్ గాయత్రి, టాటా ట్రస్ట్ కో-ఆర్డినేటర్ యం. కిన్నెర, సూపర్‌వైజర్లు షేక్ రెహనాబేగం, సిహెచ్ శ్యామలత, ఎస్ సర్ణకుమారి, వి. మేరిహెలెన్, జె. కవిత, మహిళలు పాల్గొన్నారు.

## డ్రైవర్ సుబ్రమణ్యం కుటుంబానికి న్యాయం చేయాలి

### విశ్రాంత డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు

కాకినాడ,ఏప్రిల్21(సాక్ష్యం): వైసిపి నేత అనంతబాబు చేతిలో దారుణ హత్యకు గురైన డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులను విశ్రాంత డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు కలిశారు. 2022 మే 20న జరిగిన ఈ హత్య ఎపి వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కేసులో జరిగినంత లోపభూయిష్టమైన దర్యాప్తును తన 35 ఏళ్ల ఉద్యోగ జీవితంలో ఎప్పుడూ చూడలేదన్నారు. దళిత యువకుడు చనిపోయాడు న్యాయం చేయాలన్న ఆలోచన లేకుండా, కేసు వీగిపోయేలా నివేదికలు ఇచ్చారు. ఎఫ్ఐఆర్‌కి, ఛార్జ్‌షీట్‌కి సంబంధం లేదు. మధ్యవర్తులు చెప్పేదానికి, ఎస్పీ వాదనకు పొంతన లేదు. ఛార్జిషీటు దానంతట అదే వీగిపోయేలా, కేసు కొట్టేసేలా ఈ కేసును నీరుగార్చారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ చరిత్రలోనే ఒక మచ్చగా మిగిలిపోయే దర్యాప్తు ఇది. న్యాయస్థానం అనుమతితో ఓ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు- చేసి.. మళ్లీ మొదటి నుంచి విచారణ చేపట్టాల్సిన అవసరముంది. ఈ విషయమై కాకినాడ కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేయడానికి వచ్చాను. కాకినాడలో ఓ అపార్ట్‌మెంట్‌లో పని చేసుకునే కుటు-ంబం.. బెదిరింపులకు భయపడి ఒక మారుమూల పల్లెలో నాలుగు ఇళ్లల్లో పాచిపనులు చేసుకునే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం ఈ కుటుంబానికి న్యాయం చేయాలని ఏబీవీ అన్నారు.



# తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తపై అనుచిత వ్యాఖ్యలు వెనుకకు తీసుకోవాలి.!

## లేనియెడల తీవ్ర పరిణామాలు :పి ఎం జి యువసేన శివంపేట!!

సాక్ష్యం న్యూస్, శివంపేట:
శివంపేట మండల ఆపద్బాంధవుడు ప్రముఖ సంఘసేవకులు తాజామాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా పై మాజీ సర్పంచ్ స్రవంతి భర్త నవీన్ గుప్తా చేసిన అనుచిత వాక్యాలు వెనుకకు తీసుకొని ఏడల తీవ్ర పరిమాణాలు ఉంటాయని పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు హెచ్చరించారు.కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అని చెప్పుకొనే ఈ మధ్యనే కాంగ్రెస్ లోకి చేరిన ఒక వ్యక్తి పులిమామిడి నవీన్ గుప్తా ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జెడ్పిటిసిపబ్బ మహేష్ గుప్తా పై ప్రెస్ మీట్ పెట్టి అనుచిత వాక్యాలు చేయడం జరిగింది. దినికి పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులం మరియు బి ఆర్ఎస్ పార్టీకార్యకర్తలుగా తీవ్రంగా కండిస్తున్నాము. ఒక్క సారి తాజా మాజీ జెడ్పిటిసి ప్రముఖ సంఘ సేవకులు పబ్బ మహేష్ గుప్తా చేసిన సేవలు చేసిన అబివృద్ధి ప్రశ్నించినవు కదా ఒక్కసారి చెప్తాము వినండి అని పబ్బామహేష్ గుప్తా యువసేన సభ్యులు అభివృద్ధి పనులు తెలిపారు అందులో 1:తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన తరువాత కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతులు నిధులు లేక గిరిజన తండావాసులు విధి దీపాలు లేక చీకట్లోఉంటె మండలంలో కొత్తగా ఏర్పడిన తండాలతో పాటు ప్రతి గ్రామానికి తన స్వంత నిధులనుండి లక్షల రూపాయలు పెట్టి ఎల్ ఈ డి లైట్స్ బిగించడం జరిగింది. 2: మండలంలోని ప్రతి గ్రామంలో మంచి నీటి సౌకర్యం నిమిత్తం తన స్వంత నిధులనుండి లక్షల రూపాయలు ఖర్చు చేసి బోరుబావులు త్రవించి ప్రజలకు నీటికష్టాలు తొలగించిన పబ్బ మహేష్ గుప్తా ఆపర భగీరథుడు కాదా! నీకండ్లు ముసుకపోవచ్చు, ని చెవులు వినిపించకపోవచ్చు ఒకసారి మండలంలోని ప్రతి గ్రామంలో పబ్బ మహేష్ గుప్తా వేసిన బోరుబావులు తెరాస కార్యకర్తలను కాకుండా ని కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలను అడుగు చెప్తారు. 3: తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ నర్సాపూర్ పర్యటించినపుడు తన తండ్రి ఐన పబ్బ రమేష్ గుప్తా చొరవతోని మన మండలంకు గ్రామా గ్రామాన కోట్ల రూపాయలు ప్రత్యేక నిధులు తెచ్చి సిసిరోడ్లు వేయడం జరిగింది 4: ప్రస్తుత దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు గతంలో పార్లమెంట్ మెంబర్ ఉన్నపుడు వారి నిధులతో మరియు పబ్బ మహేష్ గుప్తా స్వంత నిధులతో అంధకారంలో ఉన్న శివంపేట్ రోడ్ పైన ప్రత్యేక విధి దీపాలు వేసిన విషయం అందరికి కనిపిస్తున్నదే కదా! 5: మండల కేంద్రం ఐన శివంపేటలో అప్పటి జిల్లా ఇంచార్జ్ మంత్రి హరీష్ రావు గారి అండతో, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే సునీత రెడ్డి మరియు స్థానిక పాలకమండలి సహకారంతో శివంపేట ఆడపడుచుల కోరిక మేరకు ప్రత్యేక నిధులతోని రాష్ట్రములో ఎక్కడలేని మార్కెట్ యార్డ్ నిర్మించిన విషయం అందరికి తెలిసిందే. ప్రతి బుధవారం అంగడి జరగడం వల్ల శివంపేట గ్రామం చుట్టూ ఉన్న గ్రామా ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లకుండా మేలు కలుగుతుంది. మరియు ఎంతో చిరు వ్యాపారాలు, రైతులకు జీవనోపాధి కల్గితుంది 6: కరోనా సమయంలో ప్రజలు పని లేక అల్లాడుతుంటే మండలంలోనే అన్ని గ్రామాలతో పాటు శివంపేటలో ప్రతి ఇంటికి నిత్యావసరాలు అందించడం జరిగింది. తన స్వంత డబ్బులతో 7: రోడ్ మార్గంలో ఎంతో మంది యువకులు దురదృష్టవశు మృతి



చెందినవారికి, గాయపడిన వారికి తన స్వంత నిధుల నుండి పార్టీలకు అతీతంగా సహాయ సహకారాలు చేసిన విషయం అందరికి తేసిందే 8: క్రీడలో నైపుణ్యం కనబరచిన ఎంతోమంది యువకులకు క్రిడా సామాగ్రితోపాటు, నగతు రూపంలో తన స్వంత నిధులు చెలించలేదా! 9: శివంపేట మండలంలో ప్రతి గ్రామంలో పెండ్లిలు చేసుకున్న పెద ప్రజలకు పుస్తె మట్టెలతోపాటు, నగతు రూపంలో ఆర్థిక సహాయం అందించిన విషయం అందరికి తెలిసిందే. 10: శివంపేట రోడ్ పైన మాడల్ బస్టాండ్, స్వంత నిధులతో ఐ లవ్ యు శివంపేట్ పార్క్, కనిపిస్తలేదా ని కండ్లకు. 11: గ్రామంలో గాంధీ విగ్రహం వద్ద స్వంత నిధులతో చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేయడం 12: మతాలకు అతీతంగా గ్రామంలో బీద ప్రజలకు ముఖ్యమైన పండుగలకు యువకులకు, వారి కుటుంబసభ్యులకు స్వంత ఖర్చులతో బట్టలు పంపిణి చేసిన విషయం గ్రామప్రజలు తెలియదా! అంతెందుకు ని చుట్టూ ఉన్న ని కార్యకర్తల్లో ఒకరిద్దరు తపితే అందరు మహేష్ గుప్తా సహకారం పొందినవారే పొందలేరంటే చేపు వారి జాబితా పంపుతా, ఈగ మండలంలో కాకుండ మన గ్రామంలో బగలముఖి శక్తి పీఠం కు విలువైన స్థలము ఇవ్వడం, కట్టమైసమ్మగుడి కట్టించడం, దుర్గమ్మ గుడికి సుమారు ఒక లక్ష పెట్టి రేకులు వేయడం మా ముదిరాజ్ సోదరులకు అడుగు.రెండు రోజుల క్రితం మండల ప్రజల సౌకర్యం నిమిత్తం ముక్యంగా గిరిజనులకు, రైతులకు శివంపేట చెరువు కట్ట మీద గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబంది కల్గుతుందని పబ్బ మహేష్ గుప్తాగారు రెండు లక్షలు తన స్వంత నిధులు ఖర్చు చేస్తే పార్టీలకు అతీతంగా అందరు అభినందిస్తే రాజకీయ లబ్ధికోసం నువ్వు పబ్బ మహేష్ గుప్తా పై అనుచిత వాక్యాలు చేయడం ని విజ్ఞతకు తెలుసు. కాంగ్రెస్ నాయకుడివి అని చెప్పుకునే నీకు ఒక విషయం చెప్తం విను,24 గంటలు పబ్బ మహేష్ అన్న వెంబడి ఉ ండే మాకే అయన పార్టీలకు అతీతంగా స్వంత డబ్బులతో చేసిన సేవలు మాకే గుర్తు ఉండవినీకెట్లా కనిపిస్తాయి లే.అసలు నీకు తెలుసా నర్సాపూర్ నియోజకవర్గంలో, శివంపేట మండలంలో, మరియు శివంపేట గ్రామంలో మహేష్ అన్న చేసిన సేవలు ని ఆస్తులు అమ్మిన అందులో ఒక పర్సెంట్ కూడా చేయలేవు నువ్వు.అసలు నిగురుంచి నిగతం గురుంచి చెప్తం విను కాంగ్రెస్ సీనియర్ నాయకుడివి అని చెప్పుకొని తిరిగే నువ్వు గతంలో నర్సాపూర్ లో చిరు వ్యాపారం చేసుకొని బతికే నువ్వు మహేష్ అన్న దగరికి వచ్చి అన్న దయతో తెలుగుదేశం మండల యువత అధ్యక్ష పదవీ పొంది, కొంత గుర్తి%శీ%పు పొంది కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్లి ఇప్పటి ఎమ్మెల్యే సునీత రెడ్డి దయతో నిభార్యను సర్పంచుగా గెల్పించుకొని, ఆమె పదవిని అడ్డం పెట్టుకొని వికలాంగులకు రావాల్సిన ఒక ఏజెన్సీని దొంగ పత్రలు సృష్టించి చెవిటి మెషిన్ ధరించి గ్యాస్ ఏజెన్సీని పొందిన విషయం మండప్రజలకు అందరికి తేలిందే తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం అనంతరం ని ఏజెన్సీని కాపాడుకోవడానికి తిరిగి అధికారంలోకి వచ్చిన తెరాస పార్టీలోకి వచ్చి ఎమ్మెల్యే మదన్ రెడ్డి చుట్టూ తిరుగుతూ స్థానిక సర్పంచ్, పాలకవర్గం చేస్తున్న అభివృద్ధి పనులు అడ్డుకున్నావు ని ఏజన్సీని కాపాడుకోవడానికి, మరియు కబ్జా చేసిన భూములు కాపాడుకోవడానికి తిరిగి ఎమ్మెల్యే టికెట్ మదన్ రెడ్డి కి రావడానికి తెరాస కండువా కప్పుకొని బొంత పల్లి కి పాదయాత్ర చేసినావు తెరాస నుండి సునీత రెడ్డి కి టికెట్ కన్ఫామ్ ఐనంక సునీతారెడ్డి గెలుపు ఖాయమైనదని ని ఆటలు సాగవని తిరిగి కాంగ్రెస్ పార్టీ లోకి వచినావు పబ్బ మహేష్ అన్న యువసేన సభ్యులుగా, తెరాస కార్యకర్తలుగా ఇప్పటివరకు ఒక పద్దతితో, నిబద్ధతతో క్రమశిక్షణ కల్గిన కార్యకర్తలుగా పని చేస్తూ వచినాము, ఇప్పటి వరకు మండలంలో అన్ని గ్రామా ప్రజలకు, అని పార్టీల ప్రజలకు ముక్యంగా కొన్ని సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారికి కూడా అన్న చేసిన సేవలు తెలుసు. పూటకో పార్టీ మారె నీకు తెలియకపోవచ్చు. ఇప్పటి వరకు పబ్బ మహేష్ అన్న చేసిన సేవలు కొన్ని మాత్రమే గుర్తు చేస్తున్నాము ఇంకో రెండు రోజులో నువ్వు నువ్వు చేసిన భూకబ్జాలతో పూర్తి ఆధారాలతో చెప్తాము.ఫైనల్ గా ఒకటి చెప్పదల్చుకున్నాము నువ్వు అధికారంలో (మీ సతీమణి స్రవంతి ) సర్పంచ్ ఉన్న కాలంలో ఎన్ని నిధులు వచ్చినై ఏమి అభివృద్ధి పనులు చేసినవో మరి తాజా మాజీ పాలక వర్గంలో ఎన్ని నిధులు వచ్చినై జడ్పీటీసీ పబ్బ మహేష్ చొరవతో ఎంత అభివృద్ధి ఐన విషయంలో ప్రజా వేదిక ఏర్పాటు చేదాం. సమయం వేదిక నువ్వే చెప్పు మేము సిద్ధం లేదంటే పబ్బమహేష్ గుప్తా పై చేసిన అనుచిత వాక్యాలు వెనుకకు తీసుకోవాలి అని పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు డిమాండ్ చేశారు.

# జలమండలి పర్సనల్ డైరెక్టర్‌గా మహ్మద్ అబ్దుల్ ఖాదర్ బాధ్యతల స్వీకరణ


హైదరాబాద్, ఏప్రిల్ 21, సాక్ష్యం :
జలమండలి పర్సనల్ డైరెక్టర్‌గా మహ్మద్ అబ్దుల్ ఖాదర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. సీజీఎం ( పి అండ్ ఏ ) గా పని చేస్తున్న ఆయన డైరెక్టర్ ( పర్సనల్ ) గా పదోన్నతి పొందారు. ఈ నేపథ్యంలోనే సోమవారం ఆయన ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్‌రెడ్డిని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎండీ ఆయనకు



శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీజీఓ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా తరపున అధ్యక్షుడు ఎంబి.కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో అబ్దుల్ ఖాదర్‌కు సన్మానం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయాదవ్ మాట్లాడుతూ.. కొత్త పదవిలో రాణించాలని, జలమండలికి సేవ చేయుటలో కృతకృత్యుడవ్వాలని, చేబట్టే ప్రతి పని విజయవంతమవ్వాలని శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సహాయ అధ్యక్షుడు ఆశన్న, కోశాధికారి ఎంవి.రమణ, జాయింట్ సెక్రటరీ శ్రీరామ్, డాక్టర్ రమేష్, డాక్టర్ కోటాజీ, జాయింట్ సెక్రటరీ డాక్టర్ జె.రవికుమార్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ క్రోత విద్యా సాగర్, డాక్టర్ సునీతా జోషి తదితరులు పాల్గొన్నారు.

# ఏడు వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పంచాయతీరాజ్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ శర్మ

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ : : 7వేల రూపాయల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా సోమవారం పంచాయతీరాజ్ శాఖ సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగి శ్రీనివాస్ శర్మ( నగేష్ శర్మ) పట్టబడ్డారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ శర్మ నందిపేట్ మండలం డొంకేశ్వర్ గ్రామంలోని సిసి రోడ్డు పనుల బిల్లులు మంజూరు విషయంలో ఒక కాంట్రాక్టర్ వద్ద 7వేల రూపాయల లంచం తీసుకుంటూన్న



సమయంలో ఏసీబీ అధికారులు ఆయనను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.
సిసి రోడ్డు పనుల బిల్లుల విషయంలో కాంట్రాక్టర్ కు 4 లక్షల 75 వేల రూపాయల సిసి రోడ్డు పనుల బిల్లులు మంజూరు విషయంలో పీఆర్ ఉద్యోగి ₹ 7500 వేల రూపాయల డబ్బులు డిమాండ్ చేశాడని, అందులో భాగంగా 7వేల రూపాయలు సోమవారం ఏసీబీ అధికారులను ఆశ్రయించిన బాధితుడు అధికారుల సూచనలకు డబ్బులు ఇచ్చే సమయంలో రెడ్ హ్యాండెడ్ గా సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగి శ్రీనివాస్ శర్మను పట్టుకున్నట్లు నిజామాబాద్ జిల్లా ఎసిబి డిఎస్పి శేఖర్ గౌడ్ తెలిపారు.ఒక్కసారిగా మండల పరిషత్ కార్యాలయంలో ఏసిబి అధికారుల దాడులతో ఉద్యోగులంతా భయాందోళనకు గురయ్యారు. ఎసిబిఅధికారులకు ఉన్న నిబంధనలు మేరకు సదరు కాంట్రాక్టర్ పేరునువెల్లడించబోమని గోప్యంగా ఉంచారు. విచారణ పూర్తయిన అనంతరం హైదరాబాద్ నాంపల్లి కోర్టుకు సదరు ఉద్యోగిని తీసుకువెళ్తామని డిఎస్పి తెలిపారు. ఆయనతోపాటు ఏసీబీ దాడుల్లో నిజామాబాద్ ఏసీబీ ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

# భూముల సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి

## రైతులకు భద్రత కల్పనకే ఈ చట్టం

## సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్,టేక్మాల్, 21,(సాక్ష్యం న్యూస్ ):
భూముల సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మెదక్ జిల్లా కలెక్టర్ భూ సమస్యలకు పరిష్కారం కలుగుతుందని అన్నారు. ధరణిలో సమస్యలను, దాని వల్ల నష్టపోయిన వారికి మేలు చేయాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం పయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీఓ రమాదేవి, టేక్మాల్ తహసీల్దార్ తులసిరామ్, ఎంపీడీఓ విట్టల్, వివిధ శాఖ





రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం మెదక్ జిల్లా, టేక్మాల్ మండలం లోని రైతులతో రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సుకు కలెక్టరు ముఖ్య అతిథిగా విచ్చేసారు. అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఎన్నో విధాలుగా ఆలోచించి ధరణిలోని సమస్యలను తొలగించి భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, దీని వలన ప్రతి ఒక్కరి ఎంతో కృషి చేసి ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు.టేక్మాల్ మండల రైతులు ఈ భూభారతి చట్టం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనుభవం కలిగిన రిటైర్ ఉద్యోగులు, నిపుణులు ఎంతో మందితో చర్చించి ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందిందన్నారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీగా ఈ చట్టం ఉ ల ప్రభుత్వ అధికారులు మండల రైతులతో కలిసి ఈ సమావేశం లో కలెక్టర్ పాల్గొన్నారు. భూ కబ్జాలు, అక్రమాలు, వివాదాలు తొలగించి, రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందన్నారు. సమస్యల పరిష్కారం దిశగా ఈ భూ భారతి చట్టం ఎలాంటి అవకాశాలు ఉన్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి కి ఉందన్నారు. అందుకే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.మొదటగా చట్టంలోని సెక్షన్ 4 (4)ప్రకారం ఎవరైనా రైతుల భూమికి సంబందించి రికార్డులు, సర్వే నంబర్ లు, మారిపోయిన అటువంటి సమస్య కలిగిన వారు మండలం లోని తహసీల్దార్ కు దరఖాస్తు చేసుకొని ప్రతిపక్ష వ్యక్తిపై అప్పీల్ చేసుకుంటే ఈ మేరకు వారికీ విచారించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. అలాగే ఈ చట్టం ద్వారా సేల్ డీడ్ కింద పూర్తి వివరాలను ప్రస్తావించవచ్చని, భూముల సర్వే మ్యాపు, సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించిందని, రెండంచెల అప్పీల్ పద్ధతి భూ భారతిలో ఉందని, భూ భారతి ద్వారా 30 రోజుల్లో మ్యుటేషన్ చేయకపోతే 31వ రోజు స్వయంచాలికంగా (ఆటోమేటిక్) మ్యుటేషన్ జరుగుతుందని, నిషేధిత భూములు, కోర్టు కేసుల్లో ఉన్న భూములన్నింటికి భూ భారతిలో పరిష్కారానికి అవకాశం ఉందని వెల్లడించారు. అంతకుముందు సదస్సుకు వచ్చిన రైతులు, తమ సందేహాలను ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో గ్రామ స్థాయిలో సర్వేలు ఎలా జరుగుతాయో, భూ నక్షా పునర్నిర్మాణ ప్రక్రియ ఎలా ఉంటుందో వారు వివరించారు. ఈ అవగాహన సదస్సులో సంబంధిత అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు, సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

# పాఠశాలకు రంగులు వేయడమే అభివృద్ధి కాదు: మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్

సాక్ష్యం న్యూస్, శివంపేట:
గత పదేండ్ల కెసిఆర్ హయాంలో మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే సునీతారెడ్డి సహకారంతో మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త మండలంలో, మండల కేంద్రమైన శివ్వంపేటలో చేసిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనిపించడం లేదా అని మండిపడ్డారు. సోమవారం శివ్వంపేటలో జరిగిన విలేఖరుల సమావేశంలో రమణ గౌడ్ మాట్లాడుతూ శివ్వంపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవీన్ గుప్తా తాజా మాజీ జెడ్పిటిసి పై చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నానని రమణ గౌడ్ పొద్దున లేచింది మొదలు తన స్వంతంగా ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో ముందుండేదే మహేష్ గుప్త అని అన్నారు.మాజీ జడ్పీటీసీ తన స్వంతంగా మండలంలోని గ్రామాలు, గిరిజన తండాలలో 55 మంచినీటి బోర్లు,30 పైగా గ్రామాలకు ఎల్ఈడీ లైట్లు,4 వేల మంది ఆపద, సంపదలో పేదింటి కుటుంబాలకు ఆర్థిక సహాయం, నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాలు, జాతరలు, పాఠశాలలో విద్యార్థులకు సహకారం అందించే గుణం మహేష్ గుప్తదే అన్నారు. శివ్వంపేట ప్రధాన రహదారిపై డివైడర్, బట్టర్ ఫ్లై లైట్లు, ఆధునిక అద్దాల బస్టాండ్, గ్రామంలో 8 మంచినీటి బోర్లు వేసి గ్రామ ప్రజల సమస్యలు తీర్చిన నాయకుడు మహేష్ గుప్త అని అన్నారు.చిల్డ్రన్ పార్క్,



వందలాది మందికి ఉపాధి కల్పిస్తున్న మార్కెట్ యార్డ్, గ్రామంలో 90 శాతం సీసీ రోడ్లు మాజీ జడ్పీటీసీ హయాంలో వేసినవేనని ఆయన తెలిపారు. తన తాత దివంగత పబ్బ అంజయ్య హయాంలో నుండే గుడులు, గోపురాలు కట్టినట్లుగానే మాజీ జడ్పీటీసీ హయాంలో నూతనంగా కట్ట మైసమ్మ దేవాలయం, బగలాముఖీ అమ్మవారి శక్తిపీఠం నిర్మాణం కావడంతో శివ్వంపేట గ్రామం పేరు చరిత్రపుటల్లోకి చేరిందని ఆయన గుర్తు చేశారు. కరోనా సమయంలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రతి ఇల్లిళ్లు తిరిగి మహేష్ గుప్త కరోనా టెస్టులు చేపిస్తే, కరోనాలో కాంగ్రెస్ నాయకుల ముఖాలే కనిపించలేదని ఆయన మండిపడ్డారు.కెసిఆర్ హయాంలో కట్టిన పాఠశాలకే రంగులేయించి అదేదో అందంగా చేశామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. పోలీస్ స్టేషన్ లో పైరవిలు చేసి పిప్టీ, పిప్టీ తీసుకునే అలవాటు మాజీ జడ్పీటీసీ లేదని ఆయన కీతాబునిచ్చారు. గుండా స్వామి పెద్ద భూస్వామి కాదని, కాయకష్టం చేసుకునేటోని దగ్గర డబ్బులు తీసుకునే చిల్లర గుణం పబ్బ మహేష్ గుప్తది కాదని, పది మందికి తన స్వంతంగా ఆదుకోవడమే తప్ప దోచుకోవడం ఆయనకు తెల్వదని, పెద్దోళ్లను విమర్శిస్తే పెద్దోళ్ళు కారని,అధికారం ఉంది కదని ఏది మాట్లాడితే అది నడుస్తదనుకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకుడు నవీన్ గుప్తా కార్యకర్తలు తీవ్ర పరిణామాలను ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉ ప సర్పంచ్ పద్మ వెంకటేష్ ముదిరాజ్ గ్రామకమిటీ అధ్యక్షులు లక్ష్మీనర్సయ్య, కొండల్,బాసంపల్లి రామగౌడ్,పైనం యాదగిరి, పోచగౌడ్,లక్ష్మీనారాయణ, సుదర్శన్ గౌడ్, పంబళ్ల సంతోష్,గుండ స్వామి, ముద్దగల్ల రాజు, హరీష్ అజయ్. రుస్తుంపేట నవీన్ సాయి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రజితోత్సవ సభకు వృద్ధాప్య పెన్షన్ ను అందించిన వృద్ధురాలు

### వితంతు వృద్ధురాలు నీలమ్మను అభినందించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట ఏప్రిల్ 21 (సాక్ష్యం న్యూస్ ) :

వరంగల్ ఎల్కతుర్తి లో ఈనెల 27న కెసిఆర్ తలపెట్టిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఖర్చులకోసం నర్సంపేట నియోజకవర్గం రూరల్ మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన బయ్య నీలమ్మ అనే వితంతు మహిళ తనకు నెలకు రూ.2 వేల చొప్పున కేసీఆర్ అందించిన పెన్షన్ ను తన కుమారుడు భయ్యా నవీన్ తో కలిసి నర్సంపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి అందజేసింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వితంతు వృద్ధురాలు నీలమ్మను అభినందించారు.



నిరుపేద కుటుంబానికి చెందిన వితంతు మహిళా తన ఒక నెల పెన్షన్ ను విరాళంగా ఇవ్వడం,వృద్ధులు,ప్రజలు,పేదోళ్ల గుండెల్లో మాజీ సీఎం కేసీఆర్ పాతుకుపోయారని అందుకు ఈ సంఘటన ఉదాహరణ బయ్య నీలమ్మ అని మాజీ ఎమ్మెల్యే పెద్ది అన్నారు. కెసిఆర్ అందించిన సంక్షేమ పథకాలతో ,కెసిఆర్ వల్ల పొందిన పెన్షన్లు ఇతర లబ్ధిలు డబ్బులు పోగుచేసుకొని గ్రామ గ్రామాల నుండి రజితోత్సవ సభకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. నర్సంపేట మండలం చంద్రయ్యపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన వితంతు వృద్ధ మహిళ బయ్య నీలమ్మ తను కెసిఆర్ వల్ల లబ్ధిపొందానని కృతజ్ఞతతో , ఒక నెల పెన్షన్ 2000 రూపాయలను రజితోత్సవ సభ నిర్వహణ ఖర్చు కోసం విరాళంగా అందించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా వితంతు ఫెన్షన్ లబ్ధిదారురాలు నీలమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాకముందు గత ప్రభుత్వాలు నెలకు 200 మాత్రమే పెన్షన్ ఇచ్చేవారని , కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి 2 వేల రూపాయల పెన్షన్ ఇచ్చారని తెలిపింది. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల కాలంలో ప్రతీ నెల క్రమం తప్పకుండా పెన్షన్లు అందించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఖర్చుల కోసం తన వంతుగా సహాయం అందించడం సంతోషకరంగా ఉందని నీలమ్మ అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సమన్వయ మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ , రామస్వామి నాయక్ , బీఆర్ టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్ , మాజీ కౌన్సిలర్లు, నాగిశెట్టి పద్మ ప్రసాద్ , దేవోజు తిరుమల సదానందం, ఎండి.పాషా,18వ వార్డు అధ్యక్షులు రాయరకుల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## మాజీఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి.. నీ బెదిరింపులకు భయపడే రక్తం మైనంపల్లి కుటుంబంలో లేదు

**మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పడిగే స్వరూప**

సాక్ష్యం న్యూస్ (మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 ఏప్రిల్ ):

నీ బండారం బయటపెడతా ,! గతంలో హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో కేవలం సింగిల్ బెడ్రూంలో ఉండి అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ పక్కన డిడి కాలనీలో నీ జీవితం ప్రారంభించి మెదక్ అమాయక ప్రజలను ఆసరా చేసుకుని పది సంవత్సరాలు అధికారంలో ఉండి అవినీతి అక్రమాలకు పాల్పడి నేడు నీతులు చెప్పడం నీ అవివేకానికి నిదర్శనం. గతంలో ఎంతో మందిపై నీ భర్త దేవేందర్ రెడ్డి కేసులు పెట్టలేదా గుర్తుపెట్టుకో? మొన్న ఎమ్మెల్యేగా బి ఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికల నామినేషన్ పత్రాలలో నీవు చూపించిన అక్రమ సంపాదన వెలుగులోకి తీసుకువచ్చి ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసి నిన్ను జైలుకు పంపడం ఖాయం తస్మా జాగ్రత్త ! డైరీ పేరు మీద 400 మంది వద్ద నుండి లక్ష రూపాయల చొప్పున అక్రమంగా వసూలు చేసి అమాయక నీ కార్యకర్తలను మోసం చేసి ఆ డబ్బుతో పెట్టుబడి పెట్టి దోచుకొని అవినీతికి పాల్పడ్డావు. కోనాపూర్ సొసైటీలో నీ భర్త చేసిన అవినీతి గుర్తుకు రాలేదా. మెదక్ పట్టణంలో దళితల వద్ద నుండి ప్రభుత్వ భూములు గుంజుకొని ల్యాండ్ పుల్లింగ్ పేరుపై నేటికీ వారికి ఇచ్చిన దాఖలాలు లేవు. మెదక్ లోని ప్రభుత్వ భూమి నీ సొత్తుల కుల సంఘాలకు తప్పుడు పత్రాలు ఇచ్చి మోసం చేసిన సంఘటనలు మర్చిపోయావా ! ఇకనుండి నీ అవినీతి అక్రమాలపై నిత్యం పోరాటం చేసి జైలుకు పంపుతా. ! నాపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తే భయపడే రక్తం మైనంపల్లి వంశంలో లేదు. నీ అంతం ప్రారంభం మొదలైంది. నీ నీ సొంత గ్రామమైన కోనాపూర్ లో 600 మంది రైతులను మోసం చేసిన విషయం మర్చిపోయారా ! నీ భర్త దేవేందర్ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావుకు బినామీగా అండగా ఉండి ఆస్తులు అక్రమంగా కూడబెట్టుకోలేదా వాటిని సైతం వెలుగులోకి తీసుకు వస్తా.!



## లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల చిన్నారులకు అన్నదాన కార్యక్రమం

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణంనకు చెందిన ఎస్.కె సర్దార్ – తాహెర దంపతుల కుమారుడు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ కీలక సభ్యుడు " ఎస్.కె ముస్తఫా పుట్టిన రోజు " సందర్భంగా ఎస్.కె ముస్తఫా సహకారంతో వరంగల్ ఆటో నగర్ నందు గల లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల చిన్నారులకు 396వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె రేష్మ – ముబీన్, అఫ్స, ఆఫీయ, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



## సహృదయంతో గ్రామపంచాయతీ కార్యాలయానికి విరాళంగా ఇచ్చిన మృతదేహాలను నిల్వ చేసే ఫ్రిడ్జ్

### ఔన్నత్యాన్ని చాటుకున్న సామాజిక విద్యావేత్తలు: సేను రాజేష్ మరియు నెల్లూరి యాకన్న

### ముఖ్య అతిథిగా స్థానిక ఎస్ఐ పిల్లల రాజు

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 21 దంతాలపల్లి ప్రతినిధి:

స్థానిక మండల కేంద్రములో దంతాలపల్లి గ్రామానికి చెందిన సామాజిక విద్యావేత్త సేను రాజేష్ మరియు నెల్లూరి యాకన్న ల ఆధ్వర్యంలో చేపట్టిన సహాయక సేవా కార్యక్రమాలలో భాగంగా సేను రాజేష్ భార్య కీ"శే సేను మహేశ్వరి జ్ఞాపకార్థంగా మరియు నెల్లూరి యాకన్న తండ్రి కీ"శే నెల్లూరి నారాయణ జ్ఞాపకార్థంగా సోమవారము "ఫ్రీజర్ బాక్స్"ను కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎస్సై పిల్లల రాజు చేతుల మీదుగా దంతాలపల్లి గ్రామ పంచాయతీ సిబ్బందికి అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ నేడు వారు చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో అభినందనీయమని కొన్ని సందర్భాలలో మృతుల కుటుంబసభ్యులు దూర ప్రాంతాలలో ఉండడం వలన మృతదేహాన్ని అంతిమ సంస్కారాలకు చేయడానికి ఎక్కువ రోజులు పట్టవచ్చు అలాంటి తరుణంలో మృతదేహాన్ని నిల్వ చేసే ఫ్రిడ్జ్ లో ఉంచడం నిరుపేదలకు ఖర్చుతో కూడుకున్నపని కావున పేదలను దృష్టిలో పెట్టుకొని వారు చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.




అనంతరం సేను రాజేష్,నెల్లూరి యాకన్న లు మాట్లాడుతూ...నిరుపేద కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని కార్యక్రమానికి శ్రీకారం జరిగిందని,నేటితరంలో మృతదేహాల ఫ్రీజర్ బాక్స్ సేవలు వివిధ సాంస్కృతిక ఆచారాలు కలిగి ఉన్నాయని వాటితో అంతిమ సంస్కారాలకు ఎక్కువ సమయం పడుతుందని అలాంటప్పుడు ఫ్రీజర్ బాక్స్ ఉష్ణోగ్రతను నియంత్రించి అసయ్యకరమైన వాసనలను దూరం చేస్తుందని ఈ ఫ్రీజర్ బాక్స్ సేవలు పేదవారందరికి పూర్తిగా ఉచితం అని అన్నారు.ఒక సేవ దృక్పథంతో ఈ విధంగా నిరుపేదలకు సహాయపడడం మాకెంతో సంతోషకరంగా ఉందని అన్నారు. అదే విధంగా త్వరలో కీ"శే సేను మహేశ్వరి ట్రస్ట్ ని స్థాపించి మరెన్నో కార్యక్రమాలకు నెల్లూరి యాకన్న సహకారంతో స్ఫూర్తి ధాయకమైన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని అన్నారు,కార్యక్రమానికి పార్టీలకు,కులమతాలకు,వర్గాలకు అతీతంగా వచ్చిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం దాతలకు గ్రామ ప్రజలు శాలువాతో సత్కరించి అభినందనలు తెలుపుతూ పెద్దమనసుతో అంతిమ సంస్కారాలకు "శవవాహిని" దాతలు ముందుకు రావాలని వేడుకున్నారు,ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, అధికారులు గ్రామప్రజలు పాల్గొన్నారు.





## పండుగ వాతావరణం తలపించే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లు

### నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట ఏప్రిల్ 21 (సాక్ష్యం న్యూస్ ) :

వరంగల్ జిల్లా ఎల్కతుర్తి క్రాస్ రోడ్ వద్ద జరిగే బీఆర్ఎస్ 25 ఏళ్ళ రజతోత్సవ సభ పండుగ వాతావరణం తలపించే విధంగా ఏర్పాట్లు బీఆర్ఎస్ పార్టీ చేస్తుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ ఏర్పాట్లపై సోమవారం నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పెద్ది మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ శ్రేణులు,ప్రజలు, ముఖ్యంగా రైతులు , యువకులు పెద్ద ఎత్తున తరలించడానికి అన్ని గ్రామాల్లో మండలాల్లో పట్టణంలోని అన్ని వార్డులలో కూడా సన్నాక సమావేశాలు పూర్తి దశకు వచ్చాయన్నారు. నర్సంపేట నియోజకవర్గం నుండి రజతోత్సవ సభకు వెళ్లడానికి ఆర్టీసీ బస్సులు, డీసీఎం, ద్విచక్ర వాహనాలు, ప్రైవేటు వాహనాలతో ఈనెల 27న జరిగే రజతోత్సవ సభకు సుమారుగా 26 వేలకు పైగా నియోజకవర్గ ప్రజలను తరలిస్తామన్నారు. ఎండ తీవ్రత ఉండడంతో పదిలక్షల మజ్జిగ ప్యాకెట్లు , పదిలక్షల వాటర్ బాటిల్ సభకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు కాంగ్రెస్ పాలన రేవంత్ రెడ్డి పాలన వచ్చిన తరువాత వ్యవసాయ రంగం చితికి పోయిందని విమర్శించారు. రైతులకు ఆర్థికంగా చేయూత లేదు పంటలకు నష్టం జరిగితే ఎవరు ముఖం కూడ చూపెట్టలేని పరిస్థితి వచ్చిందన్నారు. రెండవ పంటకు సరిపడా నీళ్లు ఇవ్వక పంట చేతికి రాకముందే పశువులను మేపే పరిస్థితి , కరెంట్ కూడా సరిపడా ఇవ్వడంలేదన్నారు. వ్యవసాయం అంటేనే కేసీఆర్ , రైతుకు అన్ని విధాలుగా ఆదుకున్న నాయకుడు కేసీఆర్ , వ్యవసాయాన్ని పండుగ చేసి చూపించిన ఘనత కేసీఆర్ ది బిఆర్ఎస్ పార్టీదేనని కొనియాడారు. ఏరికోరి కొని తెచ్చుకుంటే రైతులను నట్టేట్ల ముంచుతుంది కాంగ్రెస్ పార్టీ , ఇవాళ పంటలుచేతికి వచ్చి కాంటాలు పెట్టే పరిస్థితి కి వచ్చిన కూడా పెట్టుబడి దిక్కులేదు, రుణమాఫీ విషయంలో పచ్చి మోసం చేసి తప్పించుకుని తిరుగుతున్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు అని విమర్శించారు. ముఖ్యమంత్రి ఒక మాట అంటే కేబినెట్లో ఉన్నటువంటి మంత్రులు తల ఒక మాట మాట్లాడుతున్నారు.మోసపూరిత మాటలు మాట్లాడి తప్పించుకు తిరుగుతున్నారన్నారు. రైతులు అకాల వర్షలతో పంటలు నష్టపోతే రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపు లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండ్లు ప్రారంభం అన్నారు 16 నెలల నుండి



చెప్తున్నారు ఇప్పటి వరకూ ఎక్కడ కూడా పునాది తీసిన దిక్కు లేదు ఫోటోలకు పరిమితమైన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ఇండ్లను ప్రారంభించే పరిస్తితి లేదని దుయ్యబట్టారు. సెలెక్ట్ అయిన లబ్ధిదారుల లిస్టుల పట్ల కూడా స్పష్టత లేదని ఆరోపించారు.వాళ్ళ పార్టీకి చెందినటువంటి కార్యకర్తలకే అదికూడా ఆర్ధికంగా ఉన్నవాళ్ళు, ఆర్ధికంగా చేయి చాపితే చేతిని నింపినటు వంటి వాళ్ళకు మాత్రమే వస్తాయి తప్ప మరొకటి లేదని విమర్శలు గుప్పించారు. మన ప్రాంతంలో పంట నష్టం జరిగితే ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడు కానీ, ప్రజా ప్రతినిది కానీ , జిల్లా మంత్రికి గానీ, ఎవ్వరికీ కూడా సోయి లేదని విమర్శించారు.

ఒకప్పుడు ఈ ప్రాంతంలో రైతులకు నష్టం జరిగితే బిఆర్ఎస్ పాలనలో నేను శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చి చేనులలో చేలక లలో తిరిగి రైతులను ఓదార్చినటువంటి ఆనాటి స్థితికి ఇప్పటికీ చాలా వ్యత్యాసం ఉందన్నారు. మొక్కజొన్న పంట నష్టపోతే అధికారులు స్పందన లేకపోవడం దురదృష్ట కరమన్నారు.నేను సభ బాధ్యతలో ఉన్నాను ఎల్కతుర్తి సభ బాధ్యత నాకు అప్పచెపితే నిత్యం కూడా రాష్ట్ర పరిణామాలు జిల్లా నుంచి వచ్చేటువంటి మరి అంచనాను పరిస్థితులను గత వారానికి ఇప్పటికీ లక్షలాదిమంది సభకు తరలివచ్చే అవకాశం ఉంది ప్రతి గ్రామంలో ఇంటికొకరు కదిలేటువంటి రజతోత్సవ సభ పండుగ వాతావరణం తలపించేటువంటి ఏర్పాట్లు ఎల్కతుర్తి లో చేస్తుంది బిఆర్ఎస్ పార్టీ, ప్రజలకు ఎక్కడ ఇబ్బంది జరగదు నేను మాటిస్తున్న ఇవాళ నర్సంపేట నియోజకవర్గం నుండి కదిలే చోటు వంటి పార్టీ శ్రేణులకు గాని ప్రజలకు గాని చాలా స్పష్టంగా రూట్మ్యాప్ ఇస్తాం పార్కింగ్ స్థలాలు, ఇక్కడ కూడా ఇబ్బంది లేకుండా సూవిశాలమైనటువంటి పార్కింగ్ స్థలాలు చదును చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగింది ఇక్కడ కూడా ట్రాఫిక్ జామ్ కాకుండా అనేకదారులు అందుబాటులోకి తీసుకువచ్చినం ఇవన్నీ కూడా అనేక వాట్సప్ లలో ఇతర వాటిలోనూ ప్రచారానికి తీసుకొస్తాం. పార్కింగ్ మ్యాప్ తో పాటు ఏ మండలాలు ఎటు పోతే ఎటు దగ్గర ఉంటదో సులభంగా పార్కింగ్ స్థలాలు మ్యాపులు ఏర్పాటు చేశాం టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజలందరికీ కార్యకర్తలు అందరికి కూడా తగు సమాచారం కూడా అందుబాటులోకి తీసుకువస్తాం . రాష్ట్రవ్యాప్తంగా కూడా అన్ని జిల్లాల్లో అన్ని నియోజకవర్గాలకు కూడా ఈ కలెక్టివిటీ అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఇలాంటి సమాచారం కావాలన్నా ప్రత్యేక కాల్ సెంటర్ కూడా అందుబాటులోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సమన్వయ సమితి మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి , రామస్వామి నాయక్ , పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ , బీఆర్ టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్,పట్టణ ప్రధాన కార్యదర్శి వెనుముద్దల శ్రీధర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి బాలు , మాజీ కౌన్సిలర్లు నాగిశెట్టి ప్రసాద్, దేవోజు సదానందం, మండల శ్రీనివాస్ , బండి ప్రవీణ్ , శివరాత్రి స్వామి, పట్టణ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నాయిని వేణుచంద్ ,ఉపాధ్యక్షులు పైసా ప్రవీణ్ కుమార్ , బీఆర్ ఎస్ వీ పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్,బీరం అనంతరెడ్డి,నల్ల రవీందర్ తదితరుల పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం - 2025

**అప్పీల్ చేసిన ప్రతీ ఒక్కరికీ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం ప్రకారం పక్కాగా న్యాయం**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 సాక్ష్యం న్యూస్:

భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూ భారతి నూతన ఆర్వోఆర్ – 2025, చట్టంన్నారు జిల్లా కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి – చట్టం 25, అవగాహన సదస్సు



సోమవారం కొత్త గూడ, గంగారం మండలల కేంద్రం రైతువేదిక లలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, స్థానిక తహసిల్దార్లు రమాదేవి,సత్యనారాణ, ఎంపిడిఓలు రవీంద్రప్రసాద్ బి.అప్పారావు, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అని ప్రతి భూ సమస్య సులభంగా పరిష్కారం కోసం ఈ పోర్టల్ చాలా ఉపయోగ పడుతుందని, గతంలో చిన్న చిన్న భూ విషయాలు, సమస్యలు పరిష్కారం తమ పరిధిలో లేక అనేక ఇబ్బందులు ఏర్పడేవన్నారు, ఇప్పుడు సామాన్య ప్రజలకు, రైతులకు అందుబాటులో భూ సమస్యలు పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచించారు జారీ చేయడం జరిగిందని, రైతు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులకు కేటాయించిన సమయంలో రైతుల దరఖాస్తు కు సమాధానాలు పరిష్కారం చూపే విధంగా ఈ కొత్త చట్టం ఉంటుందని అన్నారు, పూర్తిగా న్యాయమైన భూ సమస్యలను ప్రభుత్వం సూచించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం పరిష్కారం చేయుటకు పూర్తి అధికారాలు గ్రామ అధికారి తహసిల్దార్ రెవిన్యూ డివిజనల్ అధికారి కలెక్టర్ స్థాయి లలో ఇప్పుడు వర్తిస్తుందని రైతులు ఎలాంటి భూ సమస్యలకైనా అప్పీల్ ద్వారా హక్కును పొంది స్వేచ్ఛ రైతులకు ప్రజలకు ఉంటుందని అన్నారు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ గత ధరణి పోర్టల్ ద్వారా సామాన్య రైతులకు రెవెన్యూ అధికారులు న్యాయం చెయ్యలేక పోయారని, ప్రతి చిన్న విషయానికి సివిల్ కోర్టులకు వెళ్ళే వారని, కొందరు రైతులు కోర్టుకు వెళ్లే అంత ఆర్థిక స్తోమత లేకపోయేసరికి భూ సమస్యలను అలానే వదిలివేసారని, గుర్తుకు చేశారు, ప్రస్తుత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గొప్ప వేదిక కల్పించిందని, (జీపిఓ) గ్రామ స్థాయిలో ఒక్క అధికారిని నియమించి వారస్వతం, ఏజెన్సీ భూ హద్దులు తదితర అంశాలపై వారికి నిర్దేశించిన సమయంలో కచ్చితంగా న్యాయం జరిగే విధంగా ఈ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టంన్నారు,



## రైతుల భూ సమస్యలు తీర్చేందుకే భూ భారతి: కలెక్టర్, పాయం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,ఏప్రిల్ 21 ,(సాక్ష్యం న్యూస్ )

రైతుల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి భూభారతి చట్టాన్ని అమలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు అన్నారు .సోమవారం మణుగూరు మండలం కిన్నెర కళ్యాణమండపం లో





నిర్వహించిన భూ భారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ భూభారతి అవగాహన సదస్సును రైతుల సమక్షంలో ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమన్నారు.ఈ సూచనలు వలన రైతులకి ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని భూ సంబంధిత సమస్యలతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, భవిష్యత్తులో సమస్యలు తలెత్తకూడదనే, ప్రభుత్వం కొత్త చట్టం తెచ్చిందన్నారు. భూ సమస్యలు మార్పులు చేర్పులు, మ్యుటేషన్, ఇతర సమస్యలకు ఈ భూభారతి చట్టం పరిష్కారం చూపుతుందన్నారు. ఈ చట్టం రైతులకు మాత్రమే కాదని, రెవెన్యూ అధికారులకు కూడా ధైర్యం ఇచ్చిందన్నారు. సమస్య ఎంత తీవ్రమైనదైనా నాలుగు అంచెల్లో పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ చట్టంపై రైతులు, ప్రజలు అవగాహన కల్పించేందుకే ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ ,ఏ డి ఓ తాతారావు , తహసిల్దార్ రాఘవ రెడ్డి ,ప్రభుత్వ అధికారులు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య , మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి ,టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య ,మండల కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, రైతులు ,తదితరులు , పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్




**కోదాడ ఏప్రిల్ 21(సాక్ష్యం)** ఆటో డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ సమీపంలో ఉన్న ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించి ఆయన మాట్లాడారు.ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ ఆటోలను నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామనీ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ హెచ్చరించారు. కోదాడ ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ట్రాఫిక్ ఎస్సై అవగాహన కల్పించారు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ఆటోలను కట్టడి చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ట్రాఫిక్ ఏఎస్ఐ ఖయ్యూం, కానిస్టేబుల్ లు భద్రాచలం, మోహన్ రావు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం





**కోదాడ ఏప్రిల్ 21 (సాక్ష్యం)** శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం సోమవారం కోదాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పట్టణ మాజీ సర్పంచ్ ఎర్నెని కుసుమ వెంకటరత్నం బాబు నివాసంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే స్వామివారికి అభిషేకాలు జరిపి తీరొక్క పూలతో విశేష అలంకరణ, సహస్రనామాలు, అర్చనలు, కైంకర్యాలు, చక్ర స్నానం, గోపూజ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు వేద పండితులు పెద్దింటి అరుణ్ కుమార్ ఆచార్యులు శిష్య బృందం చే పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తుల మధ్య కనుల పండువగ నిర్వహించారు. భక్తులు స్వామివారి కల్యాణాన్ని, శ్రీ లక్ష్మీ నరసింహ సహిత సుదర్శన హోమాన్ని కనులారా తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎర్నెని వెంకటరత్నం బాబు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఎర్నెని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు

### ఖానాపురం తహశీల్దార్ కిరణ్ కుమార్



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలోని రైతు వేదిక భవన్ లో నేడు (మంగళవారం ) భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపురం రైతు వేదిక భవన్ లో మంగళవారం మధ్యాహ్నం 12:00 గంటలకు జరుగు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిలుగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. జూన్ రెండు నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు కానున్న భూ భారతి చట్టంలో భూ యజమానులు దరఖాస్తు చేసుకోవాలని, అప్పీలు వ్యవస్థను ఉపయోగించుకోవాలని తెలిపారు. భూ భారతి చట్టం అవగాహన సదస్సుకు ఖానాపురం మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల నుండి రైతులు , మాజీ ప్రజాప్రతినిధులు , అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో






**మహబూబాబాద్ జిల్లా ప్రతి ఏప్రిల్.21 సాక్ష్యంన్యూస్** మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని షెడ్యూల్డ్ అభివృద్ధి శాఖ లో అవుట్ సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న ఉద్యోగుల కొన్ని నెలల జీతాలు పెండింగ్ లో ఉన్నాయని, అదే విధంగా ఈ.ఎస్.ఐ, ఈ.పి.ఎఫ్ ల జమలు కూడా పెండింగ్ లో ఉన్నాయని మా సమస్యను పరిష్కరించాలని కోరారు. డోర్నకల్ మండలం ఎర్రమట్టి తండాకు చెందిన గుగులోతు పద్మ తను రేకుల ఇంటిలో నివసిస్తున్నానని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామానికి చెందిన రైతులు తమ భూములను సర్వే చేపించి పట్టాలు ఇప్పించగలరని కోరారు. గార్ల మండలం మద్దివంచ గ్రామానికి చెందిన గ్రామస్తులు తమ గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ పాటశాలకు కావాల్సిన స్థలాన్ని కమిటీ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన స్థలాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించుకుంటున్నారని, రెవెన్యూ రికార్డుల పరంగా సర్వే చేసి పాటశాలకు హద్దులు ఏర్పాటు చేయగలరని కోరారు. ఈ సందర్భంగా రెవెన్యూ(33), మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్ (7),డి.ఆర్.డి.ఓ(5), ఎంప్లాయ్మెంట్(3) ఈ విధంగా వివిధ శాఖలకు సంబందించి ఈ రోజు ప్రజావాణి లో వచ్చిన ( 63) దరఖాస్తులను పరిష్కారం కొరకు అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి లో జెడ్.పి సీ.ఈ.ఓ పురుషోత్తం, తొర్రూరు ఆర్డీఓ గణేష్, డి.ఆర్.డి.ఓ మధుసూదనరాజు, సి.పి.ఓ సుబ్బారావు, డి.పి.ఓ హరిప్రసాద్, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, బి.సి, ఎస్.సి డెవలప్మెంట్ అధికారులు నరసింహ స్వామి, శ్రీనివాసరావు, డి.ఎం.సివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, జి.ఎం.ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ, మత్స్య శాఖ అధికారి వీరన్న, ఎల్.డి.ఎం సత్యనారాయణ మూర్తి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, వివిధ మండలాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా కర్నాటి కవిత

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 21 ,(సాక్ష్యం న్యూస్ ),** సీనియర్ సివిల్ జడ్జిగా కర్నాటి కవిత నియమితులయ్యారు.సోమవారం తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు కర్నాటి కవితను కొత్తగూడెం మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి (ఫస్ట్ అడిషనల్ అసిస్టెంట్ సెషన్ జడ్జి)గా నియమితులయ్యారు. ఈ మేరకు నాంపల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నుండి బదిలీపై కొత్తగూడెం కోర్టు కు వచ్చిన ఆమె బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.



## మంత్రి బండి సంజయ్‌ను కలిసిన రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట ఏప్రిల్ 21 ( సాక్ష్యం న్యూస్ ) :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ని వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కరీంనగర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికై మరింత కృషి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చూపాలని పలు సూచనలు చేశారు. రాణా వెంట బీజేవైఎం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

## పూర్తిస్థాయిలో రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

హవేలి ఘనపూర్ మండలం కుచానపల్లి, గజిరెడ్డిపల్లి బూరుగుపల్లి కొనుగోలు కేంద్రాల పరిశీలనలో అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 21, 2025** హవేలీ ఘన్పూర్ మండలంలో పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో తీసుకురావడం జరిగిందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. సోమవారం హవేలీ ఘన్పూర్ మండలంలో అదనపు కలెక్టర్ నగేష్ బూరుగుపల్లి గజిరెడ్డిపల్లి, కుచాన్పల్లి విస్తృతంగా పర్యటించి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రీజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ హవేలీ ఘన్పూర్ మండలంలో కుచాన్పల్లి, ఐకెపి కొనుగోలు కేంద్రం, బూరుగుపల్లి, గజిరెడ్డిపల్లి కొనుగోలు కేంద్రాలను పరిశీలన చేయగా సమర్థవంతంగా కొనుగోలు జరుగుతున్నట్లు, నిర్వాహకుల ద్వారా తెలుసుకొని ధాన్యం కొనుగోలు లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు.కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని జాగ్రత్తగా తడవకుండా కింద, పైన టార్పలిన్ కప్పాలని నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలనిఆదేశించారు. .కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని అదనపు కలెక్టర్ నగేష్ ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో వ్యక్తులకు జరిమానా




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 21 ,(సాక్ష్యం న్యూస్ ),**డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పరువురు వ్యక్తులకు జరిమాన విదిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు అన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్వంచ టౌన్ ఎస్ఐ, డి. రాఘవయ్య వాహనాలు తనిఖీ చేయుచుండగా ఒక్కరు అతిగా మద్యం తాగి తమ తమ వాహనం నడుపు చుండగా అతనిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతిగా మద్యం త్రాగినట్లు రికార్డు కాగా అతనిని కోర్టులో ప్రవేశపెట్టగా అట్టి కేసులో నేరం అంగీకరించి జరిమానా చెల్లించడం తో పాటు, మూడు గంటల పాటు ప్రభుత్వ ఆసుపత్రి పాల్వంచలో మెడికల్ సూపరింటె%శీ%డెంట్ ఆదేశించిన సర్వీసులను చేయాలని ఆదేశించారు . అనంతరం కొత్తగూడెం త్రీటౌన్ ఎస్ఐ పురుషోత్తం వాహన తనిఖీ చేయుచుండగా ఒక వ్యక్తి అతిగా మద్యం త్రాగి వాహన%శీ% నడుపుచుండగా బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్టుగా రుజువుగా కొత్తగూడెం కోర్టులో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించగా జరిమానా అతను చెల్లించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ కె. నరేష్ వాహన తనిఖీ చేయుచుండగా మద్యం త్రాగి 8 మంది వాహనములు నడుపుచుండగా వారిని పరీక్షించగా మద్యం తాగినట్టు రుజువు కాగా వారిని కోర్ట్ లో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించిన 8 మందికి జరిమానా విధించగా చెల్లించారు. అనంతరం కొత్తగూడెం వన్ టౌన్ ఎస్సై జి.విజయ తనిఖీ చేయుచుండగా ఒక వ్యక్తి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తుందున కోర్టులో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించగా ఒక్కరికి జరిమానా విధించడం జరిగిందన్నారు.

## ఏసీబీ వలలో మణుగూరు సిఐ

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 21,( సాక్ష్యం న్యూస్ ),** ఏసీబీ అధికారులకు మణుగూరు సిఐ సతీష్ కుమార్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుపడ్డారు. సోమవారం తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం 1:50 గంటల సమయంలో



ఏ1 సోమ సతీష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మణుగూరు పోలీస్ స్టేషన్,ఏ 2 మిట్టపల్లి గోపీ, బిగ్ టీవీ రిపోర్టర్ వ్యక్తులు ఒక వ్యక్తి నుండి రూ. 4 లక్షలు లంచం డిమాండ్ చేయడం జరిగిందన్నారు. అందులో రూ. 1 లక్ష తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టు పడడం జరిగిందన్నారు.గోపీ మధ్యవర్తిగా వ్యవహరించి, కేసులో బాధితుల పేర్లు చేర్చకుండా చూసే ప్రయత్నం చేశాడని తెలిపాటు.కేసు నంబర్ 150/2025, సెక్షన్లు 318(4), 329(3) తెలంగాణ స్టేట్ గేమింగ్ (సవరణ) చట్టం సెక్షన్ 5, ఏసీబీ అధికారులు రసాయనిక పరీక్షలు చేసి అభియోగాలకి బలమైన ఆధారాలు సేకరించారు.ఇద్దరినీ అరెస్ట్ చేసి వరంగల్ ఎస్పీఈ ,ఏసీబీ కోర్టులో హాజరుపరిచడం జరిగిందన్నారు.

## సాగు చేసుకుంటున్న భూమికి పాసుబుక్ ఇప్పించాలని కలెక్టర్‌కు వినతి



**కోదాడ ఏప్రిల్ 21 (సాక్ష్యం)** ప్రభుత్వ సీలింగ్ అసైన్డ్ పట్టా భూమికి కొత్త పాసుబుక్కుని మంజూరు చేయగలరని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు చాగంటి ఉపేంద్రమ్మ వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో భూభారతి అవగాహన సదస్సు హాజరైన కలెక్టర్ ను కలిసిన చాగంటి ఉపేంద్రమ్మ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా సీలింగ్ భూమిపై సేద్యం చేసుకుంటూ ఉన్నామని పట్టా ఉన్నప్పటికీ కొత్త పాస్బుక్ రాకపోవడం వల్ల ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా లాంటి సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదని నన్ను ఆవేదన వ్యక్తం చేశారు.కలెక్టర్ చొరవ చూపి భూభారతి లో కొత్త పాసుబుక్కుని మంజూరు చేసి తమకు న్యాయం చేయాలని వినతి పత్ర%శీ% ద్వారా కోరారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఉపేంద్రమ్మ అందజేసిన వినతి పత్రంపై సత్వారమే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారనీ తెలిపారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుని కుమారుని పుట్టినరోజు సందర్భంగా నిమ్మకాయ రసం, చెరుకు రసం పంపిణీ



**అల్వాల్, వెంకటాపురం ఏప్రిల్ 21 (సాక్ష్యం న్యూస్)** కాంగ్రెస్ పార్టీ 135 డివిజన్ వైస్ ప్రెసిడెంట్ సీనియర్ నాయకుడు కందిమల్ల సుధాకర్ రెడ్డి తనయుడు కందిమల్ల నిశ్చయ్ రెడ్డి 19 వ పుట్టినరోజు సందర్భంగా అల్వాల్ పరిధి వెంకటాపురం లాస్ట్ బస్ స్టాప్ దగ్గర ప్రజలకు మజ్జిగ, నిమ్మకాయ రసం, చెరుకు రసం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నిమ్మ అశోక్ రెడ్డి , ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు వీనస్ మేరీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్నం మల్లేష్ గౌడ్, కార్యక్రమంలో పాల్గొని చిరంజీవి నిచ్చేయ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నిమ్మరసం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వెంకటాపురం వాసులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథులకు శాలువాతో సత్కరించారు.

## కంటోన్మెంట్ ప్రాంతంలో సామాజిక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి



**సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏప్రిల్ 21 (సాక్ష్యం న్యూస్)** కంటోన్మెంట్ ప్రాంతంలో పెరుగుతున్న జనాభాకు సరిపడా కమ్యూనిటి హాల్స్ లేక పేదలు తమ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని, మరిన్ని కమ్యూనిటి సెంటర్ల నిర్మాణం అవసరం అని 7వ వార్డు కాంగ్రెస్ నేత మురళి ముదిరాజ్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ను తుకారాం గేట్ లోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ముఖ్యంగా గతంలో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న గాంధీ కమ్యూనిటి హాల్ ను ప్రస్తుతం డంపింగ్ యార్డ్ గా మార్చడంతో పేదలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. లాల్ బజార్, తిరుమలగిరి లో మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్స్ అవసరం ఉందని, జి.ఎల్.ఆర్. సర్వే నెంబర్ 277 లో 2000 గజాల ఖాళీ స్థలం దశాబ్దాలుగా నిరుపయోగం గా ఉందని అక్కడ మల్టి పర్పస్ కమ్యూనిటి సెంటర్ ఏర్పాటు చేసే ప్రతిపాదనను ఆలోచించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. దీనిపై సానకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం పనిచేస్తానని హామి ఇచ్చారు.

## ఉపాధి పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు మెరుగుపరచాలి

– కేంద్ర బడ్జెట్‌లో నిధులు పెంచాలి

– పెండింగ్‌లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్‌ల వేతనాలు వెంటనే చెల్లించాలి

– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 సాక్ష్యం న్యూస్** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు మెరుగుపరిచి ఉపాధి కూలీలను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిల్లంచర్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, సంఘ సభ్యత్వం చేర్పించి, అనంతరం రాజన్న మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకుందాం జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధికి నిధులు పెంచకుండా రెండున్నర లక్షలు ఉపాధి అవసరం ఉండగా బడ్జెట్లో 86000 కేటాయించి ఉపాధిని నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతుందని రాజయ్య అన్నారు. పని ప్రదేశాలలో కూలీలకు నీడకు టెంటు కూలీలకు నీడకు టెంటు త్రాగడానికి మంచినీరు మెడికల్ కిట్టు చిన్నపిల్లల సంరక్షణకు ఆయాను ఉంచటం వంటి సౌకర్యాలు కల్పించాలి ఇలాంటి సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వై పల్యం చెందాయని వారన్నారు ప్రభుత్వం పని చూపకపోతే చటపకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలి పనిచేసిన కూలీలకు వారం వారం డబ్బులు చెల్లించాలి మెట్ల వ్యవస్థను పునరుద్ధించాలి కేరళ వాపక్ష ప్రభుత్వం మోడలుగా పట్టణ ప్రాంత ప్రజలకు ఉపాధి పని వర్తింపజేయాలని పని దినాలు 150 రోజులకు పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచి నెలవారీగా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చిన్నబోయిన వెంకన్న, పిట్టల ధనంజి, సురేష్ అలవాల, నరేష్,చెన్నబోయిన ముత్తయ్య,లక్ష్మయ్య,పులి ఎంకన్న, భద్రయ్య, బండి మల్లయ్య,గాడిదల మాధవి, కేతమ్మ, బంధు సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు

## కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భూక్య రవి రాథోడ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 సాక్ష్యం న్యూస్** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భూక్య రవి కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హాజరు పట్టికలను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు.. అంతేకాకుండా వేసవికాలం దృష్ట్యా ప్రతి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలలో ఓఆర్ఎస్ కార్నర్ లను ఏర్పాటు చేసి వడదెబ్బకు గురికాకుండా అవగాహన కల్పించాల్సిందిగా క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా గర్భిణీ స్త్రీల నమోదును సకాలంలో చేయాలని, వ్యాధి నిరోధక టీకాలను 100% పూర్తి చేయించాలని, అసంక్రమణ వ్యాధులు స్క్రీనింగును పూర్తి చేసి క్రమం తప్పకుండా మందులను వాడించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాగర్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు రాజు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మేరీ ఎంపిహెచ్ఈఓ నరేష్ సూపర్వైజర్లు చక్రి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పశువులను తరలిస్తే ఉపేక్షించేదెలేదు

- గోవుల అక్రమ రవాణా చట్టరీత్యా నేరం
- మూగ జీవాలు తరలిస్తున్న డీసీఎం వాహనం పటివేత్త
- 27 పశువులు రాంపూర్ గోశాలకు తరలింపు
- గో అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్



**ఏటూరు నాగారం. ఏప్రిల్ 21(సాక్ష్యం న్యూస్)** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల%శీ%లోని రోహిర్ క్రాస్ వద్ద ఆదివారం తెల్లవారు జామున నమ్మదగిన సమాచారం మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా పశువులను తరలిస్తున్న డీసీఎం వాహనంలో నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి 27 పశువులను వాటి కళ్ళు చేతులు విరిసి మూగ జీవాలకు ఎలాంటి మేత. తాగునీటి సౌకర్యం ఏమీ లేకుండా హింసించి కబేళాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో పట్టుకున్నారు. పశువులను వెటర్నరీ వైద్యుల తొ వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పశువుల సంరక్షణ కోసం భూపాలపల్లి రాంపూర్ గోశాల తరలించారు. ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐ .పి .ఎస్.ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్.ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తో కలిసి రోహిరు చేక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా. చర్ల నుండి హైదరాబాద్ కు అక్రమంగా పశువులు తరలిస్తున్న. డీసీఎం వాహన%శీ% ఆపి తనిఖీ చేయగా అక్రమంగా అనుమతులు లేకుండా మూగ జీవాలు . పశువులు ఒకదానిపై ఒకటి కిక్కిరిసి కట్టివేసి మూగజీవాలకు ఆహారం (.మేత) తాగునీటి సౌకర్యం ఏమీ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా 27 పశువులను చిత్రహింసలకు గురిచేస్తూ తరలిస్తుండడంతో పట్టుకున్నారు. డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని విచారించగా. చర్ల ప్రాంతం చుట్టుపక్కల గ్రామాల వద్ద పశువులను కొనుగోలు చేసి. వాహనాలలో హైదరాబాద్ తరలించి అమ్మకాలు జరుపుతూ లాభాలు అర్జిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు .పశువులను వెటర్నరీ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి రాంపూర్ గోశాలకు తరలించడం జరిగింది. అన్నారు .ఈ సందర్భంగా సిఐ. ఎస్సై మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మూగజీవాలను తరలిస్తే ఊరుకునేది లేదని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని. అన్నారు. నిత్యం తనిఖీలు చేసి కట్టడి చేసిన గో అక్రమ రవాణా యాదేచ్ఛగా కొనసాగించడం చట్టరీత్యా నేరం ఈ అక్రమ రవాణాలో ఎంతటి వారు ఉన్న ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పోషణ పక్వాడా కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 21,( సాక్ష్యం న్యూస్),**పినపాక సెక్టార్ పరిధిలో అంగన్వాడీ టీచర్స్ ఏర్పాటు చేసిన పోషణ పక్వాడా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.సోమవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీపీఓ జయలక్ష్మి, సూపర్వైజర్ సత్యవతి, ఈఓ ఎ.హేమలత పాల్గొని మాట్లాడుతూ మహిళలకు, పిల్లలకు సమతుల్య ఆహారం చాలా అవసరమన్నారు. మహిళలు గర్భం దాల్చినప్పటి నుండి పిల్లలకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు పోషకాహారం చాలా ముఖ్యమని సూచించారు. కూరగాయలు, ఆకుకూరలు ,పండ్లు విరివిగా ఉపయోగించడం వలన అధిక పోషకాలు లభిస్తాయని వివరించారు.ఈ సందర్భంగా చిరుధాన్యాల ప్రాముఖ్యతను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు , అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, తల్లులు , అంగన్వాడి టీచర్లు ,తదితరులు ,పాల్గొన్నారు.

## అక్రమంగా గ్యాస్ సిలిండర్లు వినియోగించరాదు



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 21(సాక్ష్యం న్యూస్)** ములుగు జిల్లా గోవిందరావుపేట్ మండలం లో ఉన్న లో ఉన్న వివిధ హోటల్లు మరియు గ్యాస్ రిఫిల్లింగ్ చేసే షాపుల పైన చికెన్ సెంటర్స్ , టీ స్టాల్స్ కిరాణా షాప్ షాపులలో అక్రమంగా నిలువ చేసి వాడుతున్న వారిపై సివిల్ సప్లై జిల్లా అధికారి పైసల్ హుస్సేన్ డిప్యూటీ తాసిల్దార్ పౌర సరఫరా ములుగు . ఏటూరు నాగారం సంయుక్తంగా తనిఖీ చేసి లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ రెగ్యులేషన్ ఆఫ్ సప్లై అండ్ డిస్ట్రిబ్యూషన్ కంట్రోల్ ఆర్డర్ఆర్డర్ 2000 ప్రకారం అట్టు షాప్ యజమానులపై కేసు నమోదు చేసినారు. తదుపరి డొమెస్టిక్ సిలిండర్ వాడుతున్న హోటల్, చికెన్ సెంటర్ యజమానులకి డొమెస్టిక్ సిలండర్ వాడవద్దని కమర్షియల్ సిలిండర్ మాత్రమే వాడాలని సూచించారు.

## పేదింటి పెళ్లికి 50వేల రూపాయిలు ఆర్థిక సహాయం

### – అన్ని తనై అప్పగింతల దాక చూసుకున్నారు లక్మన్ బాబు



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 21 (సాక్ష్యం న్యూస్)** పేదింటి పెళ్లికి 50వేల రూపాయిలు ఆర్థిక సహాయం లక్ష్మణ్ బాబు అందించారూ. అన్ని తనై అప్పగింతల దాక దగ్గరుండి పెండ్లి ఏర్పాట్లు చూసుకున్న బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్టం వచ్చినా నష్టం వచ్చిన పార్టీ అధికారంలో ఉన్నా లేకున్న పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు పార్టీని వీడక అహర్నిశలు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషిచేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుడని చాటి చెప్పారు ప్రియతమ నాయకులు బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ములుగు జిల్లా జంగాలపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు పార్టీ వెన్నంటి ఉంటున్న సీనియర్ కార్యకర్త ఎల్ల బోయిన రవీందర్ కుమార్తె వివాహ వేడుకకు హాజరైన లక్ష్మణ్ బాబు ఆ పేదింటి కుటుంబంలో జరుగుతున్న శుభకార్యానికి హాజరై తనవంతుగా 50వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించి నూతన వధూవరులను ఆశీర్వదించాడు. అదే విధంగా ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుడిని తన కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చిన అండగా నిలుస్తానని తెలిపాడు. పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరు నా యొక్క పిలుపుతో ఎల్ల బోయిన రవీందర్ కుమార్తె వివాహానికి ఎవరికి తోచిన విధంగా తమ వంతు సహాయ సహకారాలు అందించడంలో ఎల్లవేళలా ముందుంటు కుటుంబ భావనను కొనసాగిస్తున్నారని ప్రతి ఒక్క నాయకులను కార్యకర్తలను వారు అభినందించారు. సహకరించిన వారు ముడతన పెల్లి మోహన్ 10,000 రూపాయలు, లాయర్ వినయ్ కుమార్ 10,000 రూపాయలు, వెంకటాపురం మాజీ జడ్పిటిసి గైని రుద్రమదేవి 5,000 రూపాయలు, తస్లీమా 5,000, రూపాయలు, చప్పట్ల గణపతి 2,000 రూపాయలు, బాంబే రమేష్ 2,000 రూపాయలు, ఆదిరెడ్డి 1,000 రూపాయలు, వేల్పు సత్యం 1,000 ఇంకా తదితరులు సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొరిక గోవింద నాయక్, కాకులమర్రి ప్రదీప్ రావు గారు, ముడతన పెల్లి మోహన్, కంకణాల రఘుపతి, గణపతి, దొంతెల బిక్షపతి, మేకల రవీందర్, మేకల మహేందర్, సామల రమేష్, వెల్ శెట్టి రాజు, గంగయ్య, మేకల కిషోర్, రవీందర్, ఎండి ఖాజా పాషా, తాడూరి రఘు, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, కాళ్ల రామకృష్ణ, దేపాక శ్రీరామ్, వావిలాల రామ్ నర్సయ్య, వావిలాల కిషోర్, బాస శరత్, కటుకూరి రాఖి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

### – అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 21(సాక్ష్యం న్యూస్)** ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 39 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా రెవిన్యూ భూమి సమస్యల పై 16 దరఖాస్తులు, ఉపాధి కల్పన కోసం 4, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోరుతూ 3 ఇతర శాఖల కార్యాలయాలకు సంబంధించినవి 16 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## రజతోత్సవ ఉత్సవాలను జయప్రదం చేయాలి

ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికిన రేగా





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 21 ,(సాక్ష్యం న్యూస్ ),** ఏప్రిల్ 27వ తేదీన జరగబోయే రజతోత్సవ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు.సోమవారం మణుగూరు విచ్చేసిన ఆమెకు భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మణుగూరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు పార్టీకి మధ్య అనుబంధం తప్పకుండా ఉండాలని, ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరిలో ఉత్తేజం నింపడానికి వాళ్లందర్నీ కలిసి వాళ్లలో ఉద్యమ ఉత్సాహాన్ని ఎల్లప్పుడూ ఉండేలా కృషి చేస్తామని తెలియజేశారు. తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ ఏప్రిల్ 27 వ తేదీన నిర్వహించబోయే రజతోత్సవ ఉత్సవాలను జయప్రదం చేయాలని వాడవాడల నుంచి జనం,జన సముద్రంలా కదలి రావాలని రజతోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పవన్ నాయక్ ప్రతాప్ , ఎక్సలెంట్ విద్యా.సంస్థ ల చైర్మన్ యూసఫ్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు ,అభిమానులు , తదితరులు, పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత : కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 21 ,(సాక్ష్యం న్యూస్ ),**భూగర్భ జలాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో భూగర్భ జలాల పరిరక్షణ పై భూగర్భ జలాల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గృహాలు, పరిశ్రమలు వ్యవసాయ క్షేత్రాల్లో ఇంకుడు గుంతలు, ఫామ్ పౌండ్ లు విస్తృతంగా నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డ్రిప్ ఇరిగేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీ వస్తుందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో,పట్టణాలలో నీరు ఎక్కడ నిలబడుతుందో, ఇంకుడు గుంతలు ఎక్కడ నిర్మించాలి అనేది గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని ఇంకుడు గుంతల నిర్మాణాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు. గ్రామాలలో లోని ప్రతి గృహంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఇంకుడు గుంతలు ఉచితంగా ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తామని కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీలు పరిధిలో ఇంకుడు గుంతలు త్రవ్వినవారికి ఉచితంగా సిమెంట్ రింగ్ లు, కవర్ షీట్ ను అందిస్తామని ఆయన తెలిపారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో చేపట్టిన వారికి అధికారులు సన్మానం చేయాలని సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణం సరైన రీతిలో చేపట్టాలని నీరు ఇంకుడు గుంతలోకి వెళ్ళు విధంగా నిర్మాణాలు ఉండాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వసతి గృహాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు ఈ వేసవిలో చెరువుల్లో నీటి నిల్వలు తక్కువగా ఉంటాయని వాటిలో పూడిక తీయు విధంగా చర్యలు చేపట్టాలన్నారు. చెరువుల్లోని పూడిక తీసిన మట్టిని రైతుల వ్యవసాయ పొలం కి ఉపయోగపడు చర్యలు చేపట్టాలని, ఆ వివరాలను రిజిస్టర్లు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని దమ్మపేట, జూలూరుపాడు, చంద్రుగొండ, సుజాతనగర్, చుంచుపల్లి మండలాల్లో 16 గ్రామాలలో భూగర్భ జలాలు తక్కువగా ఉన్నాయని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెద్ద ఎత్తున ఇంకుడు గుంతలు ఫామ్ పాండ్ నిర్మాణాలు చేపట్టే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వారంలో ఒకరోజు ఇంకుడు గుంతల తవ్వకానికి కేటాయించాలని అధికారులను ఆదేశించారు.పరిశ్రమల నుండి వచ్చే వ్యర్ధాలు ద్వారా నీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్ ప్రదేశాలలో ఇంకుడు గుంతల నిర్మాణానికి తగిన ప్రదేశాలు గుర్తించాలన్నారు. నీటి వృధా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఒకటే మార్గమని ఇంకుడు గుంతలు త్రవ్వటం విస్తృతంగా చెట్లు నాటడం ద్వారానే భూగర్భ జలాలను పెంపొందించవచ్చునని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, ప్రజలు అందరూ భూగర్భ జలాలను పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణాలను జల్ సంచెయ్ జన్ భాగి దారి లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో భూగర్భ జల శాఖ ఏడి రమేష్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పబ్లిక్ హెల్త్ శాఖ ఈఈ రంజిత్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, అడిషనల్ డిఆర్డిఏ రవి, సంబంధిత అధికారులు, తదితరులు ,పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు



**తాడ్వాయి ఏప్రిల్ 21 (సాక్ష్యం న్యూస్)** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తాడ్వా ఎస్సై శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అడవిలో జలగలాంచ గుత్తికొాయ గుంపు దాటాక మెయిన్ రోడ్డు వద్ద ఇటీవలి గాలి వానలకు రోడ్ కి సమీపంగా ప్రమాదకరంగా పడి ఉన్నటువంటి చెట్లను 3 ప్రదేశాలలో జెసిబి తో నెట్టించి తాడువాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో తొలగించడము జరిగింది.ఇలా ఎక్కడయినా రోడ్డు ల మీద పడి ఉండి ప్రమాదకరంగా ఉంటే పోలీస్ వారికి తెలియజేయండి.అన్నారువీటిని ఎవరయినా ఢీ కొట్టి ప్రమాధాల బారిన పడకుండా తగు చర్యలు తీసుకుంటాము.రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించండి అన్నారు బడి ఈడు పిల్లలను బడికి పంపండి చదువుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని బడి ఈడు పిల్లలను బడికి పంపాలని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సూచించారు. మండలంతోగు గుంపులో వారితో సమావేశం నిర్వహించారు స్కూల్ కి పిల్లల్ని పంపాలని సూచించారు. అనుమానితులకు ఆశయం ఇవ్వకూడదు అని అలాగే సంఘ విద్రోహ శక్తులకు ఎలాంటి సహకారం ఇవ్వకూడదని తెలపడం జరిగింది చిన్నపిల్లలను స్కూల్ కి పంపకుండా పనికి తీసుకెళ్లడం నేరమని తప్పకుండా స్కూల్ కి పంపాలని వారికి సూచించడం జరిగింది అలాగే అడవిని నరకడం అడవి జంతువులను వేటాడడం లాంటివి చేయకూడదని వారికి హెచ్చరించడం జరిగింది.



## భూ భారతి చట్టం ద్వారా ఎక్కువ మొత్తంలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయి

### – భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి – జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్




**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 21(సాక్ష్యం న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యలను పరిష్కరించడానికి అమలు చేయనున్న భూ భారతి చట్టం ద్వారా ఎక్కువ మొత్తంలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలనిజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం మల్లంపల్లి మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని పొరపాట్లని సవరించేందుకు కలెక్టర్ కి మినహా ఏ అధికారికీ అవకాశం లేదని చెప్పారు. దీనివల్ల తాహసిల్దార్ స్థాయిలో పరిష్కారమయ్యే చిన్న సమస్యలు కూడా వేల సంఖ్యలో పేరుకుపోయేవని అన్నారు. చిన్న చిన్న సమస్యలు కూడా తహసిల్దార్లు, ఆర్డీవో పరిష్కరించలేని పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా పొరపాట్ల సవరణకు అవకాశం ఉందని, మ్యూటేషన్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. రెండింతల అప్పీలు వ్యవస్థతో రైతులు, ప్రజలు భూ సమస్యలపై కోర్టు వరకు వెళ్లవలసిన అవసరం దాదాపు ఉండదని తెలిపారు.2014 సంవత్సరంలో సాదా బైనమా కోసం కానీ 2020 సంవత్సరంలో అప్పటి ధరణి పోర్టల్ లో పేరు నమోదు చేసుకొని పట్టాలు పొందడానికి ప్రయత్నించినప్పటికీ సమస్యలు పరిష్కారం కానివి నేటి ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గతంలో ఉన్న చట్టానికి అనుగుణంగా మరో 14 నూతన అంశాలను ప్రభుత్వం పొందుపరిచిందని, 2010 సంవత్సరంలో ప్రతి వ్యక్తి తన గుర్తింపు కోసం ఆధార్ కార్డు ఎలా పొందారో అదే తరహాలో భూ భారతి చట్టం ద్వారా భూమి హక్కు పట్టాలను పొందగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమములో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతోన్న గుజరాత్ జోరు

## కేకేఆర్ ఘోర పరాజయం

ఈ సీజన్ లో టేబుల్ టాపర్ గుజరాత్ టైటాన్స్ సత్తా చాటుతోంది. వరుసగా రెండో విజయంతో ఓవరాల్ గా ఆరో విక్టరీని తన ఖాతాలో వేసుకుంది. సోమవారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్ లో ఆతిథ్య కేకేఆర్ పై 39 పరుగులతో జీటీ విజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ శుభమాన్ గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్ (55 బంతుల్లో 90, 10 ఫోర్లు, 3 సిక్సర్లు)తో సత్తా చాటాడు. చివర్లో వేగంగా ఆడే క్రమంలో త్రుటిలో సెంచరీని కోల్పోయాడు. అనంతరం ఛేదనలో ఓవర్లన్నీ ఆడిన కేకేఆర్ 8 వికెట్లకు 159 పరుగులు మాత్రమే చేసింది. అజింక్య రహానే కెప్టెన్ ఇన్నింగ్స్ (36 బంతుల్లో 50, 5 ఫోర్లు, 1 సిక్సర్) తో పోరాటం చేశాడు. బౌలర్లలో రషీద్, ప్రసిధ్ క్రిష్ణకు రెండేసి వికెట్లు దక్కాయి.ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ కు మరో ఓపెనర్ సాయి సుదర్శన్ (36 బంతుల్లో 52, 6 ఫోర్లు, 1 సిక్సర్) తో కలిసి గిల్ చక్కని భాగస్వామ్యం అందించాడు. వీరిద్దరూ ఆరంభం నుంచే దూకుడుగా ఆడటంతో స్కోరు బోర్డు పరుగులెత్తింది. బౌండరీలతోనే ఎక్కువ డీల్ చేశారు. దీంతో ఫస్ట్ గిల్ 34 బంతుల్లో ఫిఫ్టీ చేయగా, తర్వాత సుదర్శన్ 33 బంతుల్లో ఫిఫ్టీ చేశాడు. ఈక్రమంలో



టోర్నీలో హయ్యెస్ట్ స్కోరర్ గా నిలిచి ఆరెంజ్ క్యాప్ ను సుదర్శన్ దక్కించుకున్నాడు. ఆ తర్వాత కాసేపటికే తను ఔటవడంతో 114 పరుగుల పార్ట్నర్ షిప్ కు తెర పడింది. వన్ డౌన్ లో జోస్ బట్లర్ (23 బంతుల్లో 41, 8 ఫోర్లు) బ్యాట్ కు పని చెప్పడంతో తుఫాన్ వేగంతో పరుగులు వచ్చాయి. మరో ఎండ్ లో గిల్ కూడా వేగంగానే పరుగులు సాధించాడు. అయితే నాలుగు బంతుల తేడాతో వీరిద్దరూ ఔట్ కావడంతో పాటు మిడిలార్డర్ విఫలం కావడంతో 200 పరుగుల మార్కును గుజరాత్ దాటలేక పోయింది. మిగతా బౌలర్లలో వైభవ్ అరోరా, హర్షిత్ రాణా, ఆండ్రీ రసెల్ కు తలో వికెట్ దక్కింది. ఓవర్ కు దాదాపు పది పరుగుల టార్గెట్ తో బ్యాటింగ్ ప్రారంభించిన కేకేఆర్ కు శుభారంభం దక్కలేదు. నయా ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ (1) విఫలమయ్యాడు. సునీల్ నరైన్ (17) వేగంగా ఆడే ప్రయత్నం చేయగా, వెంకటేశ్ అయ్యర్ (14) స్లో బ్యాటింగ్ తో విసిగించి, ఔటయ్యాడు. మరో ఎండ్ లో రహానే మాత్రం వేగంగా ఆడుతూ బౌండరీలు సాధించాడు. ఈ క్రమంలో 36 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. అంతకుముందు లీగ్ లో 500 బౌండరీల మార్కును దాటాడు. ఆ తర్వాత బారీ షాట్ ఆడే క్రమంలో రహానే స్టంపౌట్ అయ్యాడు. ఆ తర్వాత ఆండ్రీ రసెల్ (21) మూడు ఫోర్లు, ఒక సిక్సర్ తో గెలుపుపై ఆశలు రేపినా, తను ఔట్ కావడంతో కేకేఆర్ విజయంపై ఆశలు సన్నగిల్లాయి. ఓ ఎండ్ లో రింకూ సింగ్ (17) ఉన్నా, రమణ్ దీప్ సింగ్ (1), మొయిన్ అలీ డకౌట్ గా వెనుదిరగడంతో కేకేఆర్ ఛేజింగ్ లో చాలా వెనుకబడింది. ఆఖర్లో అంగ్ క్రిష్ రఘువంశీ ( 27 నాటౌట్) తో కలిసి రింకూ జట్టును గెలిపించేందుకు విఫలయత్నం చేశాడు. దీంతో జట్టు 39 పరుగుల దూరంలో నిలిచి పోయింది. ఇక ఈ ఫలితంతో సీజన్ లో ఐదో పరాజయాన్ని కేకేఆర్ మూటగట్టుకుంది.

# పిచ్ కాస్త నెమ్మదిగా ఉంది

## కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ అజింక్యా రహానె

ఐపీఎల్ 2025లో భాగంగా తాజాగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచులో గుజరాత్ టైటన్స్ పై కోల్‌కతా నైట్ రైడర్స్ దారుణంగా ఓడిపోయింది. 39 పరుగుల తేడాతో పరాజయం చూసింది. కేకేఆర్ జట్టులో బౌలర్లు మంచి ప్రదర్శనే చేసినా.. బ్యాటర్లంతా చేతులెత్తేశారు. దీంతో ఛేజింగ్ లో కేకేఆర్ కు ఓటమి తప్పలేదు.199 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కేకేఆర్ జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 159 పరుగులు మాత్రమే చేసింది. కెప్టెన్ అజింక్యా రహానే (36 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 50) అర్ధ శతకం బాదాడు. అతడే జట్టులో టాప్ స్కోరర్. యాండ్రూ రసెల్ (15 బంతుల్లో 3 ఫోర్లు 1 సిక్స్ సాయంతో 21 పరుగులు) కాసేపు దూకుడు ప్రదర్శించి త్వరగా పెవిలియన్ చేరాడు. ఇతడు ఇంకాసేపు రాణించి ఉంటే.. కేకేఆర్ మూమెంట్ దొరికేది. చివర్లో రింకూ సింగ్ (14 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్ 17 పరుగులు), రఘువంశీ (13 బంతుల్లో 27 నాటౌట్ ) పరుగులు చేశారు. ప్రసిద్ధ్ కృష్ణ, రషీద్ ఖాన్ తలో రెండు వికెట్లు పడగొట్టగా, సిరాజ్, ఇషాంత్ శర్మ, వాష్టింగ్టన్ సుందర్, సాయి కిశోర్ తలో వికెట్ దక్కించుకున్నారు.మ్యాచ్ అనంతరం ఓటమిపై నిరాశ వ్యక్తం చేశాడు కెప్టెన్ అజింక్యా రహానె. అతడు మాట్లాడుతూ... "199 పరుగుల లక్ష్యం ఛేదించదగినదే. బౌలింగ్‌తో మేము మ్యాచ్‌లోకి తిరిగి అద్భుతంగా పుంజుకున్నాం. పెద్ద లక్ష్యం ఛేదంచేటప్పుడు, ఓపెనింగ్ లోనే మంచి ఆరంభం అవసరం. అందుకే ఈ టోర్నమెంట్ లో మేం ఇబ్బంది పడుతున్నాం. ఈ పిచ్‌పై 199 ఛేధించడం సాధ్యమేనని అనిపించింది. బౌలింగ్ అద్భుతంగా చేశాం కానీ, మా బ్యాటింగ్ విఫలమైంది. త్వరగా తప్పులను సరిచేసుకుని, ముందుకు సాగాలి. పిచ్ కాస్త నెమ్మదిగా ఉంది, కానీ 200 కన్నా తక్కువ పరుగులకు వారిని కట్టడి చేస్తే, మాకు అవకాశం కలిసొస్తుందని భావించాం. ఈ పరిస్థితుల గురించి మాకు బాగా తెలుసు. మిడిల్ ఓవర్లలో మేము బాగా ఆడాలి, అదే మా లోపం.""మా బౌలర్లలో ఎలాంటి లోపం లేదు. వారు బాగా ఆడారు. మైదానంలో 10-15 పరుగులు కాపాడుకోగలిగితే, గేమ్‌లో తేడా తీసుకురాగలం. ఈ విషయంలో మేము మరింత ఏకాగ్రతతో ఉండాలి. తప్పుల సరిచేసుకుని, మా బ్యాటింగ్ యూనిట్ ధైర్యంగా ఆడాలి. పాజిటివ్ మైండ్‌సెట్ అవసరం. మిడిల్ ఆర్డర్‌లో మాకు నాణ్యమైన బ్యాటర్లు ఉన్నారు. వారికి పూర్తి మద్దతు ఇస్తాం. ఆఖర్లో రఘువంశీ బాగా ప్రదర్శన చేశాడు." అని రహానె చెప్పుకొచ్చాడు.



# శుభ్‌మన్ గిల్ పెళ్లి అప్డేట్ ఇచ్చేశాడు!

శుభ్‌మన్ గిల్ ఆన్ ఫీల్డ్ సీక్రెట్స్, అతడు ఎలా ఆడటాడో క్రికెట్ అభిమానులందరికీ తెలిసిందే. అయితే ఈ యంగ్ స్టర్ టీమిండియాలోకి అరంగేట్రం చేసి స్టార్‌గా ఎదిగినప్పటి నుంచి, ఇతడి పర్సనల్ లైఫ్‌పై క్రికెట్ ఫ్యాన్స్‌కు ఫోకస్ ఎక్కువైపోయింది. అతడు ఎవరితో డేటింగ్ చేస్తున్నాడు, ఎవరిని పెళ్లి చేసుకోబోతున్నాడు వంటి విషయాలపై ఎక్కువ ఆసక్తి చూపడం మొదలుపెట్టారు. అందుకు తగ్గట్టే అతడి డేటింగ్ లైఫ్ పై కూడా ఎక్కువగా రూమర్స్ రావడం కూడా సహజమైపోయింది. ఈ నేపథ్యంలో తాజాగా గిల్ తన పెళ్లి గురించి కన్ఫామ్ చేశాడు. తాజాగా కేకేఆర్ వర్సెస్ జీటీ (KKR VS GT) మ్యాచ్ టాస్ సమయంలో తన పెళ్లికి సంబంధించిన విషయమై సమాధానమిచ్చాడు.గత కొద్ది కాలం నుంచి టీమిండియా యంగ్ క్రికెటర్ శుభ్‌మన్ గిల్‌పై డేటింగ్ రూమర్స్ ఎక్కువగానే వస్తున్నాయి. అతడు బాలీవుడ్ భామలతో రిలేషన్ షిప్‌లో ఉన్నట్లు నిత్యం వార్తల్లో నిలుస్తున్నాడు. ఇప్పటికే పలువురు భామల పేర్లు కూడా వినిపించాయి. మొదట అతడు.. దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కూతురు సారా టెండూల్కర్ తో ప్రేమలో ఉన్నట్లు మొదలైన ప్రచారం.. ఆ తర్వాత పలువురు ముద్దుగుమ్మల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. సారా అలీఖాన్, రిద్ధిమా పండిట్, అవనీత్ కౌర్ ఇలా వరుసగా పేర్లు వినిపిస్తూనే ఉన్నాయి. అతడు త్వరలోనే పెళ్లి కూడా చేసుకోబోతున్నట్లు వార్తలు ఎక్కువైపోయాయి. క్రికెట్ వర్గాల్లో అంతటా ఇతడి పెళ్లి గురించే చర్చ ఎక్కువైపోయింది. ఈ క్రమంలోనే ఇప్పుడు గిల్.. కేకేఆర్ వర్సెస్ జీటీ మ్యాచులో తన పెళ్లిపై స్పందించాడు. కామెంటేటర్ మోరిసన్ మాట్లాడుతూ.. 'చూడటానికి బాగున్నావ్. ఉత్సాహంగా ఉన్నావ్. పెళ్లి బాజాలు మోగుతున్నాయా? త్వరలోనే పెళ్లి చేసుకుంటున్నావా ఏంటి?' అని అడిగాడు. దీనికి గిల్.. 'అయ్యో అలాంటిదీ ఏమీ లేదు' అంటూ నవ్వుతూ తిరిగి సమాధానమిచ్చాడు. అలా ప్రస్తుతం తన పెళ్లి గురించి వస్తోన్న రూమర్స్ పై ఓ క్లారిటీ ఇచ్చాడు. ఇప్పట్లో పెళ్లి చేసుకునేది లేదని స్పష్టం చేశాడు.



# మనీష్ ఓజా ట్రైనింగ్‌లో వైభవ్ సూర్యవంశీ రాటుదేలాడు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఎప్పటికప్పుడు యంగ్ టాలెంట్‌ను లైమ్‌లైట్‌లోకి తీసుకొస్తుంది. ఐపీఎల్ 2025లో అలా అందరి దృష్టిలో పడ్డాడు 14 ఏళ్ల బీహార్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ. అతిచిన్న వయసులో లీగ్ ఎంట్రీ ఇచ్చిన ఈ ఎనిమిదో తరగతి స్కూల్ స్టూడెంట్, వయసుకు మించిన టాలెంట్‌తో క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపర్చాడు. ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ వైభవ్‌ను రూ.1.10 కోట్లకు సొంతం చేసుకుంది. అప్పుడే అతడు అందరి దృష్టిలో పడ్డాడు. మొన్న RR తరపున లీగ్ ఎంట్రీ ఇచ్చి, ఫస్ట్ మ్యాచ్‌లోనే సత్తా చాటాడు. అయితే ఈ యువకుడి సక్సెస్ అంత సింపుల్‌గా వచ్చింది కాదు.
వైభవ్ సూర్యవంశి ఈ స్టేజ్‌కు రావడానికి కారణం అతడి హార్డ్ వర్క్, తండ్రి ప్రోత్సాహం. తండ్రి సంజీవ్ వ్యవసాయ భూమిని అమ్మి మరీ, 8 సంవత్సరాల వయసు నుంచే వైభవ్‌కు క్రికెట్ ట్రైనింగ్ ఇప్పించాడు. మనీష్ ఓజా ట్రైనింగ్‌లో ఈ యంగ్‌స్టర్ రాటుదేలాడు. ఇప్పుడు అతడి జర్నీ ఐపీఎల్ వరకు రావడంలో వీరిద్దరి పాత్ర కీలకమని చెప్పుకోవచ్చు. వైభవ్‌ను అతడి తండ్రి సంజీవ్, మాజీ ఫస్ట్ క్లాస్ క్రికెటర్ మనీష్ ఓజా దగ్గరకు తీసుకెళ్లాడు. ఓజా అతడికి టఫ్ ట్రైనింగ్ ఇచ్చాడు. ప్రతిరోజూ 600 డెలివరీలు ఫేస్ చేయాలనే రూల్ పెట్టాడు. అలా ఫాస్ట్ బౌలింగ్‌ను ఎలా ఎదుర్కోవాలో నేర్చుకున్నాడు. ఈ కఠినమైన శిక్షణ, అతడిలోని టాలెంట్‌ను బయటకు తీసింది. దీంతో 13 సంవత్సరాల వయసులోనే వైభవ్ రంజీ ట్రోఫీకి సెలక్ట్ అయ్యాడు. బీహార్ క్రికెట్ అసోసియేషన్ కూడా అతని టాలెంట్‌ను గుర్తించి ప్రోత్సహించింది. అలా అండర్-19 టీమ్‌కి కూడా ఎంపికయ్యాడు.



ఐపీఎల్‌లో యంగ్ టాలెంట్‌ను గుర్తించడంలో రాజస్థాన్ రాయల్స్ ఎప్పుడూ ముందుంటుంది. అందుకే వేలంలో వైభవ్ సూర్యవంశీని దక్కించుకొంది. అంతకు ముందే అతడు RR స్టాఫ్ రాహుల్ ద్రవిడ్, జుబిన్ భరుచా దృష్టిలో పడ్డాడు. ఈ కుర్రాడు ఏకంగా 150 కి.మీ పైగా వేగంతో వచ్చే త్రోడౌన్స్ బ్రేక్ చేయడం చూసి వారు ఆశ్చర్యపోయారు. అందుకే మొన్న LSGతో జరిగిన మ్యాచ్‌లో అతన్ని ఆడించారు. ఫస్ట్ మ్యాచ్‌లోనే ఈ యంగ్‌స్టర్ 20 బంతుల్లో 34 పరుగులు చేశాడు. ఎదుర్కొన్న ఫస్ట్ బంతినే సిక్స్ కొట్టి, టీమ్ ఇండియా బౌలర్ శార్దూల్ ఠాకూర్‌కు షాక్ ఇచ్చాడు. ఐపీఎల్ ఎంట్రీ ఇచ్చిన అతిపిన్న వయస్కుడిగా కూడా రికార్డ్ క్రియేట్ చేశాడు. దీంతో ఇప్పుడు క్రికెట్ ఫ్యాన్స్ అందరూ అతడి గురించే మాట్లాడుకుంటున్నారు. వైభవ్ సక్సెస్‌కి కారణం అతడి తండ్రి సంజీవ్‌దే. దీని గురించి మనీష్ ఓజా మాట్లాడాడు.
"సంజీవ్ ఎనిమిది సంవత్సరాల వయసులో వైభవ్‌ను నా దగ్గరకు తీసుకువచ్చారు. అతడిలో వయసుకు మించిన క్రికెట్ టాలెంట్ ఉన్నట్లు అర్థమైంది. వైభవ్ స్టాన్స్, బ్యాక్ లిఫ్ట్, ఎగ్జిక్యూషన్, ఇంటెంట్ సింకింగ్ నన్ను ఆశ్చర్యపర్చాయి. ఇవే అతన్ని బెస్ట్ క్రికెటర్‌గా మార్చాయి." అని మనీష్ PTIకి చెప్పారు.

'మీరు అతని ఫస్ట్ షాట్‌లో పవర్ చూశారు, నేను బాడీ పొజిషన్, బ్యాట్ స్వింగ్, పర్ఫెక్ట్ టైమింగ్‌ను చూశాను. సిక్స్‌లు కొట్టడానికి పవర్ ఒక్కటి చాలు అనుకుంటే, రెజ్లర్లు కూడా క్రికెట్ ఆడేవారు. ఇది ఐదు సంవత్సరాల ట్రైనింగ్ ఫలితం. వైభవ్ ప్రతిరోజూ 600 బంతులు ఆడతాడు. అకాడమీలలోని ఇతర ట్రైనీ క్రికెటర్లు రోజుకు 50 బంతులు మాత్రమే ఆడతారు.
నేను వైభవ్ ట్రైనింగ్ సెషన్స్‌కు సంబంధించిన 40 వీడియోలను యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశాను. అతడి బ్యాట్ స్వింగ్ యువరాజ్ సింగ్ లాగా ఉంటుంది' అని వైభవ్ కోచ్ ఓజా గర్వంగా చెప్పారు.
రాజస్థాన్ రాయల్స్‌కు సెలక్ట్ అయిన తర్వాత, ఫ్రాంచైజీ నిర్వహించిన నాలుగు ట్రైనింగ్ క్యాంప్స్‌కు వైభవ్ వెళ్లాడు. హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, భరుచ అతన్ని ప్రోత్సహించారు. బ్యాటింగ్ స్టైల్‌లో కొన్ని మార్పులు చేయించి, ఫాస్ట్ బౌలర్లను ఎదుర్కొనేలా వైభవ్‌ను వీరు తీర్చిదిద్దారని, అదే ఇప్పుడు బెస్ట్ రిజల్ట్స్ ఇస్తోందని ఫ్రాంచైజీ వర్గాలు చెబుతున్నాయి.



# సెంట్రల్ కాంట్రాక్ట్ ప్లేయర్ల లిస్ట్‌ను ప్రకటించిన బీసీసీఐ

శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్‌కు బీసీసీఐ గుడ్‌న్యూస్ చెప్పింది. 2024-25 సీజన్ కోసం వార్షిక సెంట్రల్ కాంట్రాక్టులను ప్రకటించగా.. శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్‌కు మళ్లీ చోటు కల్పించింది. 2023-24 సీజన్‌కు వీరిద్దరిని దూరం పెట్టిన విషయం తెలిసిందే. రజత్ పాటిదార్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా తదితర ప్లేయర్లు తొలిసారి బీసీసీఐ కాంట్రాక్ట్ పరిధిలోకి వచ్చారు. సెంట్రల్ కాంట్రాక్టులను 4 కేటగిరీలుగా విభజించారు. ఆటగాళ్ల ప్రదర్శన, మూడు ఫార్మాట్లలో ఆడే విధానాన్ని బట్టి A+, A, B, C కేటగిరీలుగా డివైడ్ చేశారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టీ20లకు వీడ్కోలు పలికినా.. వారికి గౌరవం కల్పిస్తూ A+ కేటగిరీలో చేర్చింది. జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా కూడా A+ కేటగిరీలో చోటు దక్కించుకున్నారు. వీరికి రూ.7 కోట్ల వార్షిక జీతం బీసీసీఐ అందిస్తుంది.

క్రమశిక్షణ చర్యలు ఉల్లంఘించారనే కారణంగా ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్ BCCI కాంట్రాక్టు నుంచి తొలగించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై గతేడాది బీసీసీఐ పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తొలగించినా.. శ్రేయాస్ అయ్యర్ తన అద్భుతమైన ఫామ్‌తో బీసీసీఐకి గట్టి హెచ్చరికలే పంపించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో దుమ్ములేపి.. భారత్‌ను విజేతగా నిలపడంతో కీలక పాత్ర పోషించాడు. టీమిండియా తరుపున అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. దీంతో బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కల్పిస్తూ.. బి గ్రేడ్ కేటగిరీలో చేర్చింది. ఇషాన్ కిషన్ కూడా దేశవాళీ టోర్నీల్లో రాణించడంతో పాటు ఐపీఎల్‌లో సెంచరీతో మెరిశాడు. ఈ యంగ్ వికెట్ కీపర్‌ను సి గ్రేడ్ కేటగిరీలో చేర్చింది. శార్దుల్ ఠాకూర్, రవిచంద్రన్ అశ్విన్, అవేశ్ ఖాన్, జితేశ్ శర్మ, కేఎస్ భరత్ వంటి ప్లేయర్లు ఈసారి బీసీసీఐ కాంట్రాక్ట్ నుంచి తొలగించింది.

# మిస్టర్ కూల్ కి కోపమొచ్చింది

మిస్టర్ కూల్ , చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎంఎస్ ధోనీ కి కోపమొచ్చింది. ఎప్పుడూ స్థితప్రజ్ఞతతో ఉండే ధోనీ.. ఆదివారం చిరకాల ప్రత్యర్థి ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో ఇచ్చుకునేటప్పుడు అంపైర్ల వద్దకు వచ్చిన ధోనీ, ఒక అంపైర్ తో సీరియస్ గా చర్చించడం కనిపించింది. అయితే ఏం మాట్లాడాడో తెలియక పోయినప్పటికీ, తనలోని అసంతృప్తిని తేల్చాడు. మిగతా ఆరు మ్యాచ్ ల్లో అన్నింటిని గెలిస్తేనే చెన్నై సూపర్ కింగ్స్ నాకౌట్ కు చేరుతుంది. ఒక్క మ్యాచ్ ఓడినా, చెన్నై ఇంటిముఖం పడుతుంది. గతేడాది కూడా చెన్నై ప్లే ఆఫ్స్ చేరని ఇన్నింగ్స్ లో డ్యూ వస్తుందని తెలిసి, బౌలర్లుకు కావల్సినంత స్కోరును సాధించలేక పోయామని వ్యాఖ్యానించాడు. వాంఖెడే స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో



మాత్రం కాస్త అసహనంగా కనిపించాడు. టోర్నీలో ఆరో ఓటమితో ప్లే ఆఫ్ అవకాశాలను క్లిష్టం చేసుకున్న చెన్నై.. చెత్త ఆటతీరుతో అభిమానులతోపాటు సగటు క్రికెట్ ప్రేమికుల నుంచి కూడా విమర్శలు ఎదుర్కొంటోంది. ఇప్పటికీ ఎనిమిది మ్యాచ్ లు పూర్తి చేసుకున్నప్పటికీ, సరైన ప్లేయింగ్ లెవన్ ను ఎంచుకోలేకపోవడమే CSK ఓటములకు కారణంగా తెలుస్తోంది.

ఇక ముంబైతో మ్యాచ్ ముగిశాక, ఇరు జట్ల ఆటగాళ్లు పరస్పరం షేక్ హ్యాండ్స్ మాత్రం అంపైర్ తో పంచుకున్నట్లు పలువురు భావిస్తున్నారు. తాజాగా ఈ వీడియో వైరలైంది. క్రికెట్ లవర్స్ ఈ వీడియోను వైరల్ చేస్తూ, తమకు తోచిన కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లు చేస్తున్నారు. ఇక మ్యాచ్ ముగిశాక ధోనీ మాట్లాడుతూ.. ఈ సీజన్ లో సరైన కూర్పు లేకపోవడంతోనే తమ జట్టు అంచనాలకు అనుగుణంగా రాణించలేకపోతోందని వ్యాఖ్యానించాడు. ముఖ్యంగా సరైన్ ప్లేయింగ్ లెవన్ లేకపోవడం, జట్టులో ఆటగాళ్లను చాలా సార్లు మార్చడంతోనే ఓటములకు కారణమని సంగతి తెలిసిందే. ఒకవేళ ఈ సీజన్ లోనూ ప్లే ఆఫ్స్ కు చేరలేకపోతే, వచ్చే ఏడాది కోసం జట్టును సిద్ధం చేస్తామని ధోనీ పేర్కొన్నాడు.
ఈసారి పటిష్టమైన ప్లేయింగ్ లెవన్ తో బరిలోకి దిగుతామని పేర్కొన్నాడు. ఇక ముంబైతో మ్యాచ్ లో భారీగా పరగులు సాధించకపోవడంతోనే ఓటమి పాలయ్యామని చెప్పుకొచ్చాడు. డెత్ ఓవర్లలో వీలైనన్ని పరుగులు సాధించలేదని, ఈ పిచ్ పై తాము సాధించిన స్కోరు సరిపోలేదని వాపోయాడు. ముఖ్యంగా రెండో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సీఎస్కే నిర్ణీత20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. ఛేజింగ్ ను ముంబై ఇండియన్స్ కేవలం 15.4 ఓవర్లలోనే వికెట్ కోల్పోయి 177 పరుగులు చేసి పూర్తి చేసింది. ఈ ఫలితంతో పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి ముంబై ఎగబాకగా, చెన్నై మాత్రం పదో స్థానానికి పరిమితమైంది. తర్వాతి మ్యాచ్ ను సన్ రైజర్స్ హైదరాబాద్ తో హైదరాబాద్ వేదిక గా ముంబై ఆడుతుంది.

# జంధ్యాల, ఈవీవీ స్టైల్ లో ఇంద్రగంటి మార్క్ తో రూపొందిన 'సారంగపాణి జాతకం' చాలా కాలం గుర్తుండిపోతుంది : నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవీ మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మాణంలో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించిన చిత్రం 'సారంగపాణి జాతకం'. ప్రియదర్శి, రూపా కొడువయూర్ హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమా ఏప్రిల్ 25న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన విశేషాలివే..

★ 'సారంగపాణి జాతకం'లో అన్ని రకాల అంశాలు ఉంటాయి. యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లర్, కామెడీ, లవ్ ఇలా అన్ని రకాల అంశాలుంటాయి. ఇంద్రగంటి గారు కథను చెప్పినప్పుడు చాలా ఎగ్జైట్ అయ్యాను. థియేటర్లో అందరూ హాయిగా నవ్వుకునేలా ఈ చిత్రం ఉంటుంది. ఓ ఫుల్ లెంగ్త్ కామెడీ మూవీ చేయాలనే లోటు ఈ చిత్రంతో తీరిపోయింది. జంధ్యాల గారితో ఇలాంటి ఓ పూర్తి వినోదాత్మక సినిమా చేయలేదే? అనే లోటు ఇప్పుడు తీరిపోయింది. కొన్ని చిత్రాలు ఆడియెన్స్‌కి ఎప్పుడూ గుర్తుండిపోతాయి. అలా ఈ 'సారంగపాణి జాతకం' చాలా కాలం పాటు గుర్తుండే చిత్రం అవుతుంది.

★ ' జెంటిల్ మాన్, సమ్మోహనం' తరువాత మా కాంబోలో హ్యాట్రిక్ హిట్ రాబోతోంది. మోహనకృష్ణ రాసిన కథ, కథనం ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ఫ్యామిలీతో పాటుగా యూత్ ఆడియెన్స్ అందరినీ మెప్పిస్తుంది. సినిమా చాలా బాగా వచ్చింది. ఎంతో కష్టపడి ఈ చిత్రాన్ని తీశాం. సరైన థియేటర్లు దొరకాలనే ఉద్దేశంతో కాస్త లేటుగా వస్తున్నాం. మంచి సీజన్ దొరకాలనే ఇప్పటి వరకు ఆగాం. సమ్మర్ హాలీడేస్ స్టార్ట్ అయ్యాయి. ఇదే మంచి సీజన్ అనుకుని మేం ఏప్రిల్ 25న వస్తున్నాం. సమ్మర్‌లో వినోదాన్ని పంచేందుకు మా చిత్రం రాబోతోంది.

★ సారంగపాణి జాతకం చిత్రం ఇప్పటికే చాలా మందికి చూపించాం. అందరూ అద్భుతంగా ఉందని అన్నారు. ఫస్ట్ హాఫ్ పూర్తిగా వినోదాత్మకంగా సాగుతుంది. ఇక ద్వితీయార్ధం నెక్ట్స్ లెవెల్లో ఉంటుంది. జాతకం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. చాలా ఇంట్రెస్టింగ్‌గా, సస్పెన్స్‌గా ఉంటుంది. అలా అని మరీ అంత అన్ ప్రిడిక్టబుల్‌గా ఏమీ ఉండదు. అందరినీ హాయిగా ఎంటర్టైన్ చేసేలా మాత్రం ఉంటుంది.

★ కథలో భాగంగానే కారెక్టర్లు వస్తాయి. ఏదో కావాలని ఇరికించినట్టుగా ఎక్కడా అనిపించదు. ప్రతీ పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. వెన్నెల కిషోర్, వైవా హర్ష, నరేష్ గారు, అవసరాల శ్రీనివాస్ గారు ఇలా అన్ని కారెక్టర్లు అద్భుతంగా నవ్విస్తాయి.

★ ఈ కథ విన్నాక దర్శి అయితే బాగుంటుందని మేం అనుకున్నాం. ఇప్పుడు ' కోర్ట్ ' మూవీ వచ్చి ప్రియదర్శికి మరింత ఇమేజ్ పెరిగింది. కోర్ట్‌లో ఆయన సీరియస్‌గా కనిపించారు. కానీ ఈ చిత్రంలో అందరినీ గొప్పగా నవ్విస్తారు. ప్రియదర్శి ఈ చిత్రానికి వంద శాతం న్యాయం చేశారు.



★ సమ్మోహనం లాంటి లవ్ స్టోరీ అయినా, జెంటిల్‌మెన్ లాంటి చిత్రమైనా, కామెడీని పండించడం అయినా ఇంద్రగంటి మార్క్ ఎలా ఉంటుందో ఆడియెన్స్ అందరికీ తెలుసు. ఇంద్రగంటి గారి కామెడీ టైమింగ్ ఈ చిత్రంలో నెక్ట్స్ లెవెల్లో ఉంటుంది. ఈ చిత్రం పైసా వసూల్‌గా ఉంటుంది.

★ ఒకప్పుడు మూడు నెలల్లో సినిమా పూర్తయ్యేది. అప్పట్లో మేం ఒక హీరోతో చేసిన తరువాత ఇంకో హీరోతో సినిమాను ప్లాన్ చేసేవాళ్లం. కానీ ఇప్పుడు ఒక్కొక్కరు నాలుగైదు ప్రాజెక్టులని లైన్‌లో పెడుతున్నారు. అంతా కాంబినేషన్స్ చుట్టూ తిరుగుతున్నారు. కానీ కథల గురించి పట్టించుకోవడం లేదు. నాకు సినిమాల పట్ల ఎక్కువ ప్యాషన్ ఉంటుంది. అందుకే నేను తీసిన ఆదిత్య 369 అయినా, జెంటిల్‌మెన్ అయినా, సమ్మోహనం అయినా, యశోద అయినా నా మార్క్ కనిపించాలని కోరుకుంటున్నాను. సారంగపాణి జాతకం చిత్రంలోని ప్రొడక్షన్ వ్యాల్యూస్ గురించి అందరూ గొప్పగా మాట్లాడుకుంటారు.

★ ప్రస్తుతం ఉన్న ట్రెండ్‌కు తగ్గట్టుగా ఈ చిత్రాన్ని మల్చాలని అనుకున్నాం. జంధ్యాల గారి కామెడీ, ఈవీవీ గారి స్టైల్, ఇంద్రగంటి మార్క్ ఇలా అన్నీ ఉండేలా.. అందరినీ మెప్పించేలా, అందరికీ రీచ్ అయ్యేలా సినిమాను ప్లాన్ చేశాం. ఏప్రిల్ 18న సరైన థియేటర్లు దొరకడం లేదనే ఏప్రిల్ 25కి వచ్చాం. ఈ మూవీని ఏప్రిల్ 25న చాలా పెద్ద ఎత్తున రిలీజ్ చేస్తున్నాం. ఓవర్సీస్‌లోనూ 220 థియేటర్లకు పైగానే గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాం.

★ ప్రస్తుతం కొన్ని కథల మీద చర్చిస్తున్నాం. నాకు సీక్వెల్స్ అంటే చాలా భయం. అందుకే నేను వాటికి దూరంగా ఉంటాను. కానీ బాలకృష్ణ గారు మాత్రం 'ఆదిత్య 369' సీక్వెల్ పనులు స్టార్ట్ చేస్తే దానిలో భాగం అవుతాను. 'యశోద' డైరెక్టర్లు చెప్పిన రెండు కథలు నాకు చాలా నచ్చాయి. పవన్ సాధినేని చెప్పిన ఓ కథ కూడా చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. మళ్లీ మోహనకృష్ణ ఇంద్రగంటి గారితో ఇంకో సినిమా చేయబోతున్నాను. అన్నీ ఫైనల్ అయ్యాక అన్ని ప్రాజెక్టుల గురించి అధికారికంగా ప్రకటిస్తాను.



## ప్రత్యేక అతిథుల సమక్షంలో అమర్‌దీప్ చౌదరి నటిస్తున్న విజన్ మూవీ మేకర్స్ వారి 'సుమతీ శతకం' అమరావతిలో ఘనంగా ప్రారంభం

సన్నీ లియోన్ నటించిన 'మందిర'తో విజయాన్ని అందుకున్న విజన్ మూవీ మేకర్స్ 'సుమతీ శతకం' అంటూ కొత్త ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో ఎం.ఎం. నాయుడు దర్శకుడిగా పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో బిగ్ బాస్ ఫేమ్ అమర్‌దీప్ చౌదరి, సైలీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ యూత్‌ఫుల్, ఎంగేజింగ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ అమరావతిలోని వైకుంటపురం విలేజ్ టెంపుల్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రత్యేక అతిథులతో పాటు చిత్ర తారాగణం, సిబ్బంది పాల్గొన్నారు. ముహూర్తం షాట్‌కు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ క్లాప్ కొట్టగా, వెన్నా సాంబశివారెడ్డి కెమెరా స్విచాన్ చేశారు.
సుమతీ శతకానికి కథను బండారు నాయుడు అందించగా, సుభాష్ ఆనంద్ సంగీతం సమకూర్చుతున్నారు. ఈ చిత్రానికి సినిమా టోగ్రాఫర్‌గా హాల్‌స్వామి, ఎడిటర్‌గా సురేష్ విన్నకోట పని చేస్తున్నారు



## మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి మోస్ట్ అవైటెడ్ ACE మూవీ మే 23న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్

'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలో నటించిన మోస్ట్ ఎవైటెడ్ మూవీ ACE మే 23, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఈరోజు అఫీషియల్ అనౌన్స్ మెంట్ తో పాటు స్పెషల్ పోస్టర్ కూడా విడదల చేశారు. సినిమా ఇప్పటికే సంచలనం సృష్టించడం ప్రారంభించింది. అరుముగకుమార్ దర్శకత్వం వహించిన ACEలో విజయ్ సేతుపతి, రుక్మిణి వసంత్, యోగి బాబు, బి.ఎస్. అవినాష్, దివ్య పిళ్లై, బబ్లూ, రాజ్‌కుమార్ వంటి స్టార్ తారాగణం ఉన్నారు. ఈ చిత్రాన్ని 7Cs ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అరుముగకుమార్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇది కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని కరణ్ బహదూర్ రావత్ నిర్వహిస్తున్నారు, జస్టిన్ ప్రభాకరన్ పాటలు కంపోజ్ చేస్తున్నారు. సామ్ సి.ఎస్. నేపథ్య సంగీతం అందిస్తున్నారు. ఎడిటింగ్‌ను ఫెన్నీ ఆలివర్ నిర్వహిస్తున్నా. ఆర్ట్ డైరెక్షన్‌ను ఎ.కె. ముత్తు పర్యవేక్షిస్తున్నారు. పూర్తిగా మలేషియాలో చిత్రీకరించబడిన ACE చిత్రం టైటిల్ టీజర్, గ్లింప్స్, పాటల ద్వారా ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది, హై-ఆక్టేన్ యాక్షన్, గ్రిప్పింగ్ నెరేటివ్ బ్లెండ్ తో వస్తున్న ఈ చిత్ర కోసం విజయ్ సేతుపతి అభిమానులు, సినిమా ప్రేమికులు, ట్రేడ్ వర్గాల్లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు



## నవీన్ చంద్ర, లోకేశ్ అజ్ల్స్, అజ్మల్ ఖాన్, రేయా హరి, ఎఆర్ ఎంటర్టైన్మెంట్స్ సీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ లెవెన్ థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్న రుచిర ఎంటర్టైన్మెంట్స్ ఎన్ సుధాకర్ రెడ్డి-మే 16వ రిలీజ్

రుచిర ఎంటర్టైన్మెంట్స్ ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ ఎన్ సుధాకర్ రెడ్డి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బైలింగ్వల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఎలెవెన్ సినిమా థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నారు. నవీన్ చంద్ర హీరోగా నటించిన ఈ చిత్రం ఈ వేసవిలో అద్భుతమైన సినిమా ఎక్స్ పీరియన్స్ ని అందించడానికి సిద్ధంగా ఉంది. సుందర్ సి వద్ద కలకలప్పు 2, వంద రాజవతాన్ వరువేన్, యాక్షన్ వంటి చిత్రాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వం వహించారు. AR ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించిన లెవెన్, విమర్శకుల ప్రశంసలు పొందిన సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్, సెంబి చిత్రాల విజయం తర్వాత వారి మూడవ వెంచర్. సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్‌లో నటించిన రేయా హరి, ఎలెవెన్‌లో కథానాయికగా నటించింది. ఈ చిత్రంలో అభిరామి, రవివర్మ, కిరీటి దామరాజు వంటి ప్రతిభావంతులైన తారాగణం కీలక పాత్రల్లో నటించించారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు డి. ఇమ్మాన్ సంగీతం అందించగా, కార్తీక్ అశోకన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకాంత్ ఎన్.బి. ఎడిటర్‌గా వ్యవహరించడం, ఈ చిత్రం సాంకేతిక నైపుణ్యాన్ని మరింత పెంచుతుంది.
ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ వేసవిలో మే 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ చిత్రం వచ్చే నెలలో విడుదల కానున్నందున, నిర్మాతలు ప్రమోషన్స్ దూకుడు పెంచబోతున్నారు.

## రావణ పాత్ర కోసంయశ్ కసరత్తు

కేజీయఫ్ సినిమాతో పాన్ ఇండియా హీరోగా మారిపోయిన యష్, కాస్త గ్యాప్ తీసుకొని ప్రస్తుతం టాక్సిక్ సినిమాలో నటిస్తున్నాడు. గీతు మోహన్‌దాస్ డైరెక్షన్‌లో ఈ సినిమా తెరకెక్కుతోంది. యశ్ 19వ సినిమాగా వస్తున్న దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇదే సమయంలో యష్ రెండు భాగాలుగా తెరకెక్కబోతున్న హిందీ చిత్రం రామాయణ్‌లో రావణ పాత్ర వేయబోతున్నారు. కేజీఎఫ్' సిరీస్ సినిమాలతో రాఖీ భాయ్‌గా దేశ వ్యాప్తంగా తిరుగులేని అభిమానులను సంపాదించుకున్నాడు క్రేజీ స్టార్ యష్. ఈ సినిమాలతో కన్నడ ఇండస్ట్రీ వైపు యావత్ భారతం ఆశ్చర్యంతో చూసింది. దీంతో తన తదుపరి ప్రాజెక్ట్ మీద ఎన్నో హోప్స్ పెట్టుకున్నారు ఫ్యాన్స్. అదుకని ఆలోచించి ఫైనల్‌గా లేడీ డైరెక్టర్‌తో 'టాక్సిక్' మూవీకి శ్రీకారం చుట్టిన యష్ అదే జోష్‌తో మరో మహత్తర సినిమాకు పూనుకున్నారు అదే 'రామాయణ'. నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ రెండు భాగాలుగా రానుంది. ఈ భారీ మూవీని తన స్నేహితుడితో కలిసి యష్ కూడా నిర్మిస్తున్నారు. ఇక రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి సీతారాములుగా నటిస్తుండగా రావణ బ్రహ్మ పాత్రలో యష్ నటిస్తున్నారు. బాబిడియోల్ హనుమంతుడిగా కనిపించనున్న ఈ మూవీ ఫస్ట్ పార్ట్ షూటింగ్ దాదాపుగా చివరి దశకు చేరుకుంది. అయితే తాజాగా 'రామాయణ' కోసం అన్నగారు ఎన్టీఆర్ సెంటిమెంట్ ఫాలోఅవుతున్నారట యష్. ఇంతకీ ఏంటా సెంటిమెంట్ అంటే.. చాలా వరకు పౌరాణిక సినిమాల్లో నటించే సమయంలో, రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా మన నటులు నియమ నిబంధనలు పాటించేవారట. ఈ విషయంలో అన్నగారు ఎన్టీఆర్ చాలా మందికి ఆదర్శంగా నిలిచారు. ఆయన నటించిన పౌరాణిక సినిమాల సమయంలో పాత్రని బట్టి ఆయన చాలా నిష్టగా ఉండేవారని ప్రచారం. ఆయన సెంటిమెంట్‌ని కొంత మంది ఇప్పటికి పాటిస్తున్నారు. దీంతో తొలి సారి రావణుడి పాత్ర కోసం యష్ కూడా ఆనాటి సెంటిమెంట్‌ని పాటిస్తుండటం విశేషం. నిష్టగా ఉంటూ పాత్రకు న్యాయం చేసేందుకు పాటుపడుతున్నారు.



# పిల్లల కోసమే నటనకు దూరంగా ఉన్నా

అలనాటి హీరోయిన నటి రంభ సినిమాలకు దూరమై 15 ఏళ్లు గడిచాయి. ప్రస్తుతం ఓ టీవీ రియాలిటీ షోకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. పిల్లల కోసం ఇంతకాలం పరిశ్రమకు దూరంగా ఉండాల్సి వచ్చిందని అన్నారు. వివాహం అనంతరం కెనడాలో స్థిరపడినట్లు వెల్లడించారు. ఇప్పుడు మళ్లీ తెరపై కనిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు- తెలిపారు. నా పిల్లలకు ఒక వయసు వచ్చేవరకూ తల్లిగా పూర్తి బాధ్యత తీసుకున్నాను. వారిని దగ్గరుండి చూసుకున్నాను. ఇప్పుడు మా బాబుకు 6 ఏళ్లు. కుమార్తెలకు 14, 10 ఏళ్లు. వాళ్లు ఇప్పుడు ఎవరిపైనా ఆధారపడకుండా పనులు చేసుకుంటున్నారు. వాళ్లను చూసుకోవడం కోసమే నేను ఇన్నేళ్లు సినిమాలకు దూరమయ్యాను. కానీ, నాకు సినిమాలపై ఉన్న ఆసక్తి నా భర్తకు తెలుసు. ఆయన ప్రోత్సాహంతోనే ఈ షోకు న్యాయనిర్ణేతగా వ్యవహరించేందుకు అంగీకరించానని వివరించారు. మొదటిసారి ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఎలా భయపడ్డానో ఇటీ-వల ఈ కార్యక్రమం కోసం డ్యాన్స్ వేసినప్పుడు అంతే భయపడ్డాను. వ్యాన్‌లో నుంచి కిందకు రావడానికి కూడా సంకోచించాను. కానీ, ఒక్కసారి స్టేజ్ మీద డ్యాన్స్ వేశాక అందరి చప్పట్లు- నాలో భయాన్ని పోగొట్టాయి. 30 ఏళ్ల క్రితం మేజిక్ మరోసారి రిపీట్ అయిందన్నారు. ఇటీ-వల ఒక ప్రారంభోత్సవానికి వచ్చాను. అక్కడి జనాలు నాపై ఎంతో ఆదరణ చూపారు. వారు నన్ను ఆదరించిన తీరు చూసిన తర్వాత నాకు సినిమాలపై మరోసారి ఆసక్తి కలిగింది. 15 ఏళ్లు దూరమైనప్పటికీ నటన నా రక్తంలోనే ఉంది. నాతో పాటు ఇండస్ట్రీకి వచ్చిన ఎంతోమంది నేటికీ నటిస్తూనే ఉన్నారు. అందుకే నేను కూడా మరోసారి వెండితెరపై కనిపించాలని నిర్ణయించుకున్నానని నటిరంభ వివరించారు.






## నవ్వులు పూయించే సారంగపాణి జాతకం మూవీ

దేవీ మూవీస్ బ్యానర్‌పై నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించిన 'సారంగపాణి జాతకం' చిత్రాన్ని దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించారు. ప్రియదర్శి, రూపా కొడువయూర్ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం ఏప్రిల్ 25న విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మీడియాతో మాట్లాడారు. వైవిధ్యమైన వినోదం 'సారంగపాణి జాతకం'లో యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లర్, కామెడీ, లవ్ వంటి అన్ని అంశాలు ఉన్నాయి. ఇంద్రగంటి చెప్పిన కథ విన్నప్పుడు చాలా ఉత్సాహం కలిగింది. ఈ చిత్రం థియేటర్‌లో ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తుతుంది. జంధ్యాల గారి స్టైల్‌లో పూర్తి వినోదాత్మక చిత్రం చేయాలన్న కోరిక ఈ సినిమాతో నెరవేరింది. ఈ చిత్రం చాలా కాలం ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోతుందన్నారు. 'జెంటిల్‌మాన్', 'సమ్మోహనం' తర్వాత మా కాంబినేషన్‌లో హ్యాట్రిక్ హిట్ రాబోతోంది. మోహనకృష్ణ రాసిన కథ, కథనం అందరినీ ఆకట్టుకుంటుంది. ఫ్యామిలీ, యూత్ ఆడియెన్స్‌ను సమానంగా అలరిస్తుంది. సమ్మర్ హాలిడేస్‌ను దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ 25న విడుదల చేస్తున్నాం. మంచి థియేటర్ల కోసం కాస్త ఆలస్యమైనప్పటికీ, ఈ సీజన్ వినోదానికి ఉత్తమమని భావించాం. చిత్రాన్ని ఇప్పటికే చాలా మందికి చూపించగా, అందరూ అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఫస్ట్ హాఫ్ పూర్తిగా వినోదాత్మకంగా, సెకండ్ హాఫ్ నెక్స్ట్ లెవెల్‌లో ఉంటు-ంది. జాతకం చుట్టూ తిరిగే కథ ఆసక్తికరంగా, సస్పెన్స్‌తో కూడి ఉంటుంది. అయితే, అతి సంక్లిష్టంగా కాకుండా అందరినీ ఆనందపరిచేలా ఉంటుందన్నారు. కథలోని ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంది. వెన్నెల కిషోర్, వైవా హర్ష, నరేష్, అవసరాల శ్రీనివాస్ వంటి నటులు నవ్వులు పంచుతారు. పాత్రలు సహజంగా కథలో భాగమై ఉంటాయి, బలవంతంగా జోడించినట్లు అనిపించవన్నారు. ఏప్రిల్ 18న థియేటర్లు సరిగ్గా దొరక్కపోవడంతో ఏప్రిల్ 25కి మార్చాం. ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా భారీ ఎత్తున, ఓవర్సీస్‌లో 220కి పైగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నామనిపేర్కొన్నారు.

## రాణి ముఖర్జీ 'మర్దానీ 3' ఫస్ట్ లుక్.. ఫిబ్రవరి 27, 2026న గ్రాండ్‌గా రిలీజ్

యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాతణంలో వచ్చిన మర్దానీ ఫ్రాంచైజీ ఎంతగా విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ఈ పదేళ్లలో వచ్చిన రెండు సీజన్లకు ఆడియెన్స్‌ను మంచి ఆదరణ లభించింది. భారతదేశంలో అతిపెద్ద, ఏకైక మహిళా కాప్ ఫ్రాంచైజీగా మర్దానీ రికార్డులు క్రియేట్ చేసింది. ప్రస్తుతం మర్దానీ మూడో సీజన్‌కు సంబంధించిన అప్డేట్ వచ్చింది. మర్దానీ 3లోనూ రాణి ముఖర్జీ న్యాయం కోసం నిస్వార్థంగా పోరాడే డేర్‌డెవిల్ కాప్ శివానీ శివాజీ రాయ్ పాత్రను తిరిగి పోషించనున్నారు. సోమవారం (ఏప్రిల్ 21) నాడు మర్దానీ 3 విడుదల తేదీని ప్రకటించారు. మర్దానీ 3 వచ్చే ఏడాది ఫిబ్రవరి 27న రిలీజ్ కానుంది. పవిత్రమైన హోలీ పండుగ సందర్భంగా మర్దానీ 3ని రిలీజ్ చేయబోతూన్నారు. మార్చి 4న వచ్చే హోలీ సందర్భంగా చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా మర్దానీ 3ని విడుదల చేయబోతూతోన్నారు. ఈ మేరకు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756